www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 37 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఆషాఢ బహుళ పాడ్యమి

22-28 జూలై 2024

వెల : ₹20/-




# కార్గిల్ యుద్ధం @ 25

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



# 14 మంది దేవుళ్ల ఆరాధన- ఖార్చీ పూజ

ఈశాన్య భారతంలోని త్రిపుర ప్రజలు ఏటా జూలై, ఆగస్ట్ మాసాలలో (ఆషాఢ శుక్ల అష్టమి) ఎనిమిదో రోజున, అంటే పౌర్ణమి రోజున జరిపే కార్యక్రమమే ఖార్చీపూజ. దీనినే 14 మంది దేవుళ్ల పూజ అని కూడా వారు పిలుచుకుంటారు. జూలై 14న ఆరంభమైంది. వారంరోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో త్రిపుర



వాసులు చాతుర్దశి దేవతను కూడా అర్చిస్తారు. ఆమె త్రిపురవాసుల కులదేవత. అగర్తలలోని ఉజ్జయంత రాచభవనం నుంచి రాజ కుటుంబ పురోహితులు 14 దేవతా విగ్రహాలను తీసుకు వచ్చి, సయిద్రా నదిలో పవిత్ర స్నానాలు చేయించి, పూజలు నిర్వహిస్తారు. తరువాత పసుపు రాసి, నగలు, పుష్పాలతో, సంప్రదాయక దుస్తులతోను అలంకరించి తిరిగి రాజభవనానికి తీసుకువెళతారు. చివరన భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెడతారు. పూజ అంతా మంత్రాలు చదువుతారు. ఈ దేవతలను ఉంచే గుడి కూడా అచ్చం రాజభవనం నమూనాలోనే ఉంటుంది. కులదేవత చాతుర్దశితో పాటు శివుడు, విష్ణువు, బ్రహ్మ, దుర్గ, లక్ష్మి, సరస్వతి, కార్తికేయ, గణేశ, భూమి, గంగ, అగ్ని, కామ, హిమవన్, వరుణలను పూజిస్తారు. ఖార్చి అనే పదం ఖ్యా అనే పదం నుంచి వచ్చింది. అంటే త్రిపురి భాషలో భూమి. భూమాతకు కూడా రుతువు ఉంటుంది, (అమ పెచి) దానికి శుద్ధి కార్యక్రమంగా ఈ పూజ జరుగుతుంది. ఖార్చి పూజ చేసిన రెండు వారాలకు కెర్ పూజ జరుగుతుంది. ఈ పూజాకాలంలో ఎవరూ భూమి దున్నరు. అగర్తలకు రెండున్నర రోజులు ప్రవేశం నిషేధిస్తారు. చెప్పులు ధరించరు. ఆటపాటలు కూడా ఉండవు.



# జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

## జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
## సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి
చెల్లించడానికి ఇక్కడ ఉన్న
క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో
ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

5 సం.రాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం. చందా రూ.850/-
http://payit.cc/S18970

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- + మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

వెల : రూ.1474/-
https://payit.cc/S32796

**Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,Hyderabad,
IFSC : UTIB0002157,PAN : AAATJ3829L

విడి ప్రతి
రూ.20/-

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-27561453 / 9959997013

jagritiweekly.com   facebook.com Jagriti Telugu Weekly   youtube.com/@Jagrititv   3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 — సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**జ**మ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం లోయ నుంచి జమ్ము ప్రాంతానికి పాకడం దేశాన్ని కొత్త కలవరపాటుకు గురి చేస్తున్నది. జమ్ములోని రాయాసీ, దొడా, కథువా, రాజౌరీ జిల్లాలలో ఉగ్రవాదం తన పంజా విసిరింది. దీనితో ఆ ప్రాంతంలోని పది జిల్లాలలో అదనంగా 37 క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్‌టీ)ను మోహరించారు. లోయలో వలే ఏదో ఘాతుకానికి పాల్పడి తప్పించుకు పారిపోవడం ఇక సాధ్యం కాదన్న వాస్తవాన్ని ఉగ్రమూకలకు తెలియచేయడమే ఆ మోహరింపు ఉద్దేశం. హిందువులు అధికంగా ఉండే జమ్ము ప్రాంతానికి ఉగ్రవాదం పాకడం తీవ్రంగా పరిగణించాలి. ఆర్టికల్ 370 రద్దు తరువాత కుపితులైన పాకిస్తాన్, జమ్ముకశ్మీర్‌లోని పాకిస్తాన్ అనుకూల శక్తులు ఇందుకు దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జమ్ముకశ్మీర్ పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆర్ఎస్ స్వెయిన్ అన్న మాటలు కొన్ని పాత అనుభవాలను సమీక్షించుకోవడానికీ, కొత్త వాస్తవాలను గ్రహించడానికీ అక్కరకు వస్తాయి.

పాకిస్తాన్ ఉగ్రమూకలను కశ్మీర్ పౌర సమాజంలోకి చొప్పిస్తున్నదంటే అందుకు కారణం ప్రాంతీయ పార్టీలేనని జమ్ముకశ్మీర్ డీజీపీ స్వెయిన్ వెల్లడించారు. జూలై 15న జమ్ము ఐఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆ వాదన చిరకాలంగా ఉన్నప్పటికీ పెద్దగా చర్చకు నోచుకోలేదు. ఇప్పుడు ఆ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి నిష్కర్షగా బయటపెట్టడం వల్ల ఈ వాస్తవం కాస్తయినా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు, ఈ ప్రాంతీయ పార్టీలు ఎన్నికల ప్రయోజనాల కోసం ఉగ్ర కార్యకలాపాలూ, వాటి నాయకులూ బలపడడానికి దోహదం చేస్తున్నాయని కూడా స్వెయిన్ నిర్మొహమాటంగా చెప్పారు. ఇందుకు ప్రాంతీయ పార్టీలతో పాటు, లోయలో ప్రధాన స్రవంతి రాజకీయాలుగా చెలామణి అవుతున్న కార్యకలాపాలు కూడా కారణమేనని ఆ పోలీస్ అధికారి చెప్పారు. ఒక పక్క ఉగ్రవాదులను సమర్ధిస్తూనే, మరొక పక్క సాధారణ ప్రజల పట్ల సానుభూతి ప్రదర్శిస్తూ సమాజంలోని అన్ని వర్గాలను కూడా ఈ పార్టీలు మోసగిస్తున్నాయని ఆయన అన్నారు. కశ్మీర్ లోయలో నెత్తురు పారిస్తున్న ఉగ్రవాదులు మరణిస్తే వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సదరు నాయకులు పరామర్శించి రావడం సర్వసాధారణంగా

**శాలివాహన 1946 శ్రీ క్రోధి ఆషాఢ బహుళ పాడ్యమి**

## లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**కార్గిల్ యుద్ధం @ 25**
6లో



ధారావాహిక నవల
**జన్మ**
– సంబరాజు లీల (లట్టుపల్లి)
20లో



చర్చ
**మతాలకు అతీతమైన తీర్పు**
26లో

# జాగృతి

## సంపాదకీయం

# జమ్ము చేరిన ఉగ్రవాదం

మారిపోయింది. జమ్ముకశ్మీర్ ప్రాంతం ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలను కూడా ఉగ్రవాద అనుకూల, ప్రభుత్వ వ్యతిరేక పరిణామాలుగా చిత్రించే పని కూడా సాగుతోంది. 2014లో ఇద్దరు బాలికలు ప్రమాదవశాత్తు మునిగిపోతే దానిని ఉగ్రవాద సమర్థకులు కుట్రగా చిత్రించి లోయలో విధ్వంసం సృష్టించారని, దహనాలకు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని గుర్తు చేశారాయన. దీని వెనుక ఎన్నికల ప్రయోజనాలను ఆశిస్తున్న స్థానిక రాజకీయాల పాత్ర ఉందని చెప్పారు.

ఇటీవల పెరిగిన ఉగ్రదాడుల గురించి ప్రస్తావిస్తూ, నిజం చెప్పాలంటే లోయలో గణనీయమైన సంఖ్యలో ఉగ్రవాదులు లేనేలేరని, పరిమితంగానే ఉన్నారని, కానీ అనేక రకాలుగా వాళ్లు తమ ఉనికిని చాటుకుంటూ, తమ చర్యలతో పెద్ద ప్రభావం కనిపించేలా చేస్తున్నారని ఆ పోలీస్ అధికారి చెప్పారు. కొద్దికాలం పాటు సద్దుమణిగినట్టు కనిపించిన కశ్మీర్ ఉగ్రవాదం హఠాత్తుగా జూలు విదిల్చింది. అదీ నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం స్వీకరిస్తున్న సమయంలోనే. పైగా హిందూ ఆధిక్యం ఉన్న జమ్ములో. కాబట్టి కొత్త నెత్తుటి కెరటం ఎవరి పనో అర్థం చేసుకోవడం కష్టం కాదు. 2019లో బీజేపీ ప్రభుత్వం కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడం, కేంద్రం చర్యను 2023లో సుప్రీంకోర్టు కూడా సమర్థించడం లోయలో విధ్వంసక శక్తులకు, దింపుడు కళ్లం ఆశతో ఉన్న పాకిస్తాన్‌కు మింగుడుపడని అంశాలే. అయితే ఆ రెండు పరిణామాలు రెండు తిరుగులేని వాస్తవాలను జాతి ముందు ఉంచాయి. యాభయ్ ఏళ్ల పాటు వేర్పాటువాదానికి ఊతం ఇచ్చిన 'విస్తృత స్వయం ప్రతిపత్తి', 'స్వయం పాలన', 'స్వేచ్ఛ' వంటి నినాదాలకు కాలం చెల్లింది. అవి వాస్తవరూపం దాల్చడానికి కాస్త కూడా మార్గం లేకుండా కేంద్రం చేసేసింది. కాబట్టి కొందరు నాయకులు ఇప్పటికీ మాట్లాడుతున్నట్టు 2019 నాటి ముందు పరిస్థితిని తీసుకురావడం కల్ల. నిజానికి 2019 నాటి ముందు పరిస్థితి అంటే కొంచెం తేడాలో 1953 నాటి పరిస్థితిని తీసుకురావాలని అనుకోవడమే. కాలచక్రాన్ని వెనక్కి తిప్పాలన్న భావజాలం ఇది. ఒకే దేశంలో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు అన్న విధానానికి జనసంఘ్ కాలం నాడే గదాఘాతం తగిలింది. ఆ కాలాన్ని తిరిగి మీ ముందు ఉంచుతామని ప్రాంతీయ పార్టీలు, ప్రధాన స్రవంతి రాజకీయవేత్తలు చెప్పడం ప్రజలను దారుణంగా వంచించడమే. గతంలో వలె విధ్వంసం, ఆందోళనలు ఎన్ని చేసినా ప్రస్తుత పరిస్థితిని మార్చడం సాధ్యంకాదన్న వాస్తవాన్ని కొందరు బాగానే గుర్తించారు. ప్రస్తుత ఢిల్లీ ప్రభుత్వ దృఢ రాజకీయ సంకల్పం నేపథ్యంలో ఆటలు సాగవన్న వాస్తవికతను నేతలు కాకున్నా వీరు మాత్రం గుర్తించారు. కానీ ప్రధాన స్రవంతి రాజకీయాలు నడిపే పార్టీలు నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ మాత్రం ప్రజలను భ్రమలలో ఉంచడానికి నిన్న మొన్నటిదాకా ప్రయత్నించాయి. 370 ఆర్టికల్ రద్దు అన్యాయమని సుప్రీంకోర్టు చెబుతుందనే ఈ పార్టీలు ప్రజలను నమ్మించే పనిలో ఉండేవి. అసాధ్యమని తెలిసినా 370 పునరుద్ధరణను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాయి. ఈ రెండు కుటుంబ పార్టీలకు ఇంకొక ఆయుధం మిగలలేదు. అయితే ఇది అబద్ధమనే ఎక్కువ మంది కశ్మీరీలు భావించారని అర్థమవుతుంది. ఇటీవల జరిగిన ఎన్నికలలో వారు పెద్ద సంఖ్యలో పాల్గొనడమే ఇందుకు నిదర్శనం. 2018 నుంచి వాయిదా పడుతున్న శాసనసభ ఎన్నికలకు మరిన్ని అడ్డంకులు సృష్టిస్తూ, తమ పబ్బం గడుపుకోవడా నికి ప్రధాన స్రవంతి రాజకీయాలు, పాక్ అనుకూల శక్తులు ఇదంతా నడిపిస్తున్నాయి. ★

22 జూలై 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**స్వయంకృతం**

– సావిత్రి కోవూరి





మోదీ రష్యా పర్యటనపై ఉత్సుకత (అంతర్జాతీయం) – 12
అవినీతి వ్యవహారంపై కమిషన్ల కన్నెర్ర (తెలంగాణ) – 14
ఉచిత ఇసుకపై రవాణా భారం(ఆంధ్రప్రదేశ్) – 16
జల శ్యామల (మహిళ) – 24
తనదాకా వస్తే... – సంగీత ఘటికాచలరావు (కథ) – 28
హిందువులపై న్యాయవ్యవస్థల సవతి ప్రేమ (వివక్ష) – 32
మా హిందూరాష్ట్రం మాకు కావాలి! (రాష్ట్ర వాదం) – 39
చలో పారిస్... ఖేలో ఒలింపిక్స్! (క్రీడ) – 43
బాలజాగృతి – 46
భారంగా సాగే 'భారతీయుడు –2' (సినిమా) – 50




# కార్గిల్ యు

"1999లో జరిగిన లాహోర్ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించింది. అది మేం చేసిన పొరపాటు" అని మే 28, 2024న నవాజ్ షరీఫ్ ఈ ప్రకటన చేశారు. సరిగ్గా పాతికేళ్ల క్రితం మే 28, 1998న అటల్ బిహారీ వాజపేయి తాను సంతకాలు చేశామని, కాని పాకిస్తాన్ కార్గిల్‌లో దుస్సాహసమే చేసిందని షరీఫ్ పాకిస్తాన్ ముస్లిం లీగ్ ఎన్ సమావేశంలోనే ప్రకటించారు. శరీరం గడ్డకట్టుకుపోయే వాతావరణంలో అణ్వాయుధాలు ఉన్న రెండు దేశాల మధ్య దాదాపు 80 రోజులు జరిగిన పోరును ప్రపంచమంతా చూసింది. అంతకు ముందు భారత్‌తో పాకిస్తాన్ చేసిన మూడు యుద్ధాలలోనూ శృంగభంగమే మిగిలినా మళ్లీ కాలు దువ్వింది. మతోన్మాద సంస్థల విరగబాటు, మతపిచ్చితో రెచ్చిపోయే పాక్ సైన్యం ఇందుకు కారణం. భారత్ విజయం లాంఛనమే. శత్రువుపై సాధించిన ఆ విజయం ప్రతి భారతీయుని మదిలో విజయగర్వాన్ని, దేశభక్తిని నింపింది. సినీ నటులు, క్రికెట్ ఆటగాళ్లను ఆరాధించే యువతకు నిజమైన జవానులే అసలైన హీరోలు అని తెలిసొచ్చింది. భారత్‌కు శాంతి మంత్రమే కాదు, యుద్ధతంత్రం కూడా తెలుసునని వీరజవాన్లు, నాటి బీజేపీ ప్రభుత్వం చాటగలిగారు. ఆ విజయాన్ని ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం.

భారత్ మీద వెయ్యేళ్ల జిహాద్‌ను ప్రకటించిన దేశం పాకిస్తాన్. అధ్యక్షులు, ప్రధానులు మహమ్మదలీ జిన్నా, లియాఖత్ అలీఖాన్, యాహ్యాఖాన్, జడ్‌ఏ భుట్టో, బెనజీర్ భుట్టో, ముషార్రఫ్, నవాజ్ షరీఫ్ ఎవరైనా భారత్ మీద కాలు దువ్వినవారే. భారత్‌తో 1947, 1965, 1971 యుద్ధాలలో చిత్తుగా ఓడినా బుద్ధి మారలేదు. 1999లో కార్గిల్ ఘర్షణకు సిద్ధపడి మరొకసారి కునారిల్లిపోయింది. మొదటి మూడు యుద్ధాల సమయంలో మీడియా విస్తృతి అంతగా లేదు. సమాచార సాంకేతిక విప్లవం వికసిస్తున్న రోజుల్లో జరిగిన 1999 కార్గిల్ యుద్ధం ప్రపంచాన్ని ఆకర్షించింది. సరిహద్దులను కాపాడేందుకు వీరజవానులు చేసిన త్యాగాలు చూసి భారతజాతి చలించిపోయింది.

కార్గిల్ యుద్ధం హఠాత్తుగా జరిగింది కాదు. దానికి ఎంతో పూర్వ చరిత్ర ఉంది. పూర్వం కార్గిల్ జమ్ముకశ్మీర్ సంస్థానంలోని గిల్గిత్–బాల్టిస్తాన్ జిల్లాలో భాగం. విభిన్న భాషలు, మతాల ప్రజలు నివసించేవారు. 1947లో కశ్మీర్ సంస్థానం భవిష్యత్తును తేల్చడంలో జాప్యం జరిగింది. అప్పుడే గిరిజన మూకల ముసుగులో పాక్ సైన్యం దురాక్రమణకు దిగింది. కశ్మీర్ పాలకుడు మహారాజా హరిసింగ్ వెంటనే భారత్‌లో విలీనం చేశారు. భారత సైన్యం పాక్ మూకలను తిప్పికొట్టింది. ఈ సందర్భంగా జరిగిన పరిణామాల్లో నియంత్రణ రేఖ బాల్టిస్తాన్ జిల్లా మీదుగా వెళ్లగా కార్గిల్ ప్రాంతం భారత దేశంలోని జమ్ముకశ్మీర్‌లో భాగమైంది. ఐదేళ్ల క్రితం ఏర్పడిన లద్దాక్ పరిధిలోకి వచ్చింది.

శ్రీనగర్ మంచుమయం. అక్కడ నుంచి 205 కి.మీ.ల దూరంలో ఉంది కార్గిల్. అక్కడ శీతాకాలంలో ఉష్ణోగ్రత మైనస్ 48 సెల్సియస్ డిగ్రీలు. శ్రీనగర్ –లెహ్‌లను కలిపే జాతీయ రహదారి కార్గిల్ మీదుగా పోతుంది. వ్యూహాత్మంగా భారత్‌కు కీలకమైన ప్రాంతం.

### కదనరంగంగా మారిన సియాచిన్

భారత్, పాకిస్తాన్‌ల సరిహద్దు వివాదానికి మూలం సియాచిన్ హిమానీ నదం. ఇది నివాస యోగ్యం కాదు. సియాచిన్ 1949 కరాచీ ఒప్పందం, 1972 సిమ్లా ఒప్పందంలో ఏ దేశానికి చెందుతుందో ప్రస్తావించనే లేదు. ఆరంభంలో దీన్ని ఇరు దేశాలు తటస్థ భూమిగా భావించాయి. అయితే కశ్మీర్‌పై పట్టు సాధించే క్రమంలో సియాచిన్ ప్రాధాన్యతను గుర్తించిన పాకిస్తాన్ దాన్ని తమ అధీనంలోకి తెచ్చుకొనే ప్రయత్నం చేపట్టింది. ఇందులో భాగంగా 1970,80లలో సియాచిన్ ప్రాంతంలోకి పర్వతారోహకులు ప్రవేశించేందుకు పాకిస్తాన్ అనుమతులు ఇచ్చింది. సిమ్లా ఒప్పందం ప్రకారం భారత్, పాకిస్తాన్‌లు చలికాలంలో సైన్యాన్ని




క్రాంతి



# ద్ధం @ 25

ఉపసంహరించుకుంటాయి. కానీ భారత సైన్యం లేని సమయంలో పాకిస్తాన్ ఈ ప్రాంతాలను ఆక్రమించు కోవడం ప్రారంభించింది. ఈ పన్నాగాలను గ్రహించిన భారత సైన్యం ఏప్రిల్ 13, 1984న 'ఆపరేషన్ మేఘదూత్'ను చేపట్టింది. పాకిస్తాన్ కూడా తమ దళాలను మోహరించినా భారత్ తిప్పి కొట్టి సియాచిన్‌ను తమ అధీనంలోకి తీసుకుంది. దీనితో పాకిస్తాన్ సేనల అహం దెబ్బతింది. నాటి నుంచీ ప్రతీకారం కోసం ఎదురు చూస్తూ వచ్చింది పాకిస్తాన్.

**భారత్- పాక్ అణుపరీక్షలు**

1998లో నాటి భారత ప్రధాని వాజపేయి పోఖ్రాన్‌లో విజయవంతంగా అణు పరీక్షలు నిర్వహించారు. అమెరికా బెదిరింపులు, ఆంక్షలకు తలొగ్గకుండా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఆపరేషన్ 'శక్తి'పేరుతో మే 11, 13 తేదీల్లో జరిపిన పరీక్షలివి. భారత క్షిపణి పితామహుడు అబ్దుల్‌కలాం కీలకపాత్ర పోషించారు. దీనితో అణు సామర్థ్యం కలిగిన ఆరవ దేశంగా భారత్ నిలిచింది. ఈ పరిణామంతో పాకిస్తాన్, చైనానుంచి అరువు తెచ్చుకొన్న పరిజ్ఞానంతో మే 28, 30 తేదీల్లో అణుపరీక్షలను నిర్వహించింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ద్వైపాక్షిక ఒప్పందం చేసుకోవాలని సూచించారు.

**బస్సుయాత్ర-లాహోర్ ఒప్పందం**

సరిహద్దు వివాదాలు ఉన్నా ఇరు దేశాల ప్రజల మధ్య సామరస్య పూర్వక వాతావరణం ఉండాలని ప్రధాని వాజపేయి భావించారు. ఫలితమే న్యూ ఢిల్లీ –లాహోర్ మధ్య బస్సు. ఆరంభంలో ఆయనే లాహోర్‌ను సందర్శించారు. అక్కడ ఫిబ్రవరి 21, 1999న వాజపేయి, పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ల మధ్య శిఖరాగ్ర చర్చలు జరిగాయి. ఇద్దరు నేతలు లాహోర్ ఒప్పందంపై సంతకం చేశారు. దీని ప్రకారం రెండు దేశాలు మధ్య శాంతి, స్థిరత్వం కోసం, కశ్మీర్ కేంద్రంగా ఉన్న అన్ని సమస్యలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలి. అణ్వాయుధాలను ప్రమాదవశాత్తు లేదా అనధికారికంగా ఉపయోగించడాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

**లాహోర్ ఒప్పందానికి తూట్లు**

లాహోర్ చర్చల సమయంలోనే అది నచ్చని ఆ దేశ సైనిక ప్రధానాధికారి పర్వేజ్ ముషార్రఫ్ కుట్రకు తెర లేపారు. 'గ్యాంగ్ ఆఫ్ ఫోర్'గా పిలిచే ముషార్రఫ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అజీజ్‌ఖాన్, కోర్ కమాండర్ జనరల్ మెహమూద్, ఉత్తర ప్రాంత పదాతిదళ కమాండర్ జావెద్ హసన్ కలిసి వ్యూహం రచించారు. దీనికి 'ఆపరేషన్ బ్ర' అని రహస్య పేరు పెట్టారు. దీని లక్ష్యం కశ్మీర్, లడఖ్ ప్రాంతాలను విడదీసి, భారత సైన్యాన్ని సియాచిన్ నుండి వెనక్కి పంపడం, భారత్‌ని కశ్మీర్ సరిహద్దు పరిష్కారం పేరుతో ఇరుకున పెట్టడం. కశ్మీర్ సమస్య అంతర్జాతీయ వేదికల మీదకు చేరాలన్నది కూడా వారి ఉద్దేశం.

**కొండలపై తిష్టేసిన శత్రువు**

లద్దాక్‌లోని గార్కల్ గ్రామానికి చెందిన తాషీనామ్ గ్యాల్ అనే బౌద్ధ పశువుల కాపరికి చెందిన యాక్ (జడల బర్రె) తప్పిపోయింది. దాన్ని వెతుక్కుంటూ సరిహద్దులకు వెళ్లాడు. అంతకు ముందురోజు అంటే 1999 మే 3వ తేదీన



పాకిస్తాన్‌కు చెందిన 6 నార్తర్న్ లైట్ ఇన్ఫాంట్రీ సైనికులు దాదాపు 1700 మంది ముజాహిద్దీన్‌ల ముసుగులో సరిహద్దు దాటి 8 కిలోమీటర్ల లోనికి చొరబడ్డారు. పాక్ ఎస్ఎస్‌జి, సెవెన్ నార్త్ లైట్ ఇన్ఫాంట్రీ బెటాలియన్లు, కశ్మీర్ ఉగ్రవాద మూకల చొరబాటుదారులు, అఫ్ఘాన్ కిరాయిమూకల సహాయంతో ఈ ఎత్తైన పోస్ట్‌లను ఆక్రమించు కున్నాయి. లెహ్‌ను శ్రీనగర్ నుంచి వేరుచేయడం ద్వారా వాస్తవాధీన రేఖ రూపురేఖలను మార్చాలన్నది వారి లక్ష్యం. సాధారణంగా సరిహద్దుల వెంట పాకిస్తాన్ తరచూ కాల్పులు జరుపుతూనే ఉంటుంది. దీటుగా భారత సైన్యం కూడా ఎదురు కాల్పుల ద్వారా సమాధానం ఇస్తుంది. ఈ కాల్పుల చాటునే చొరబాటుదార్లు పెద్ద సంఖ్యలో ప్రవేశించారు. పాక్ కాల్పుల్లో భారత గస్తీ దళానికి చెందిన ఓ జవాను మరణించాడు. తాషీనామ్ గ్యాల్ సరిహద్దుకు దూరం నుంచి బైనాక్యులర్ ద్వారా చూస్తే అనుమానిత వ్యక్తులు కనిపించారు. వారు తన యాక్‌ను చంపి తిన్నారని గ్రహించాడు. వెంటనే భారత గస్తీ దళాలకు సమాచారాన్ని అందించారు.

భారత సైన్యం మొదట సమస్య తీవ్రతను గ్రహించలేకపోయింది. మే 5వ తేదీన మన సైన్యం కెప్టెన్ సౌరబ్ కాలియా నాయకత్వంలో ఐదుగురు సైనికుల గస్తీ దళాన్ని ఆ ప్రాంతానికి పంచించింది. పాక్ సైన్యం వీరిని చంపేసింది. కానీ అది తీవ్రవాదుల పని అన్నట్లుగా పాకిస్తాన్ నమ్మించే ప్రయత్నం చేసింది.

అదే సమయంలో ముషార్రఫ్, అజీజ్‌లు కార్గిల్ ప్రాంతంలోని సైనికుల గురించి మాట్లాడుకున్న ఆడియో టేపులను భారత సైన్యం ఛేదించింది. ద్రాస్, కక్సార్, ముషో సెక్టార్లలో చొరబాట్లు జరిగాయని గ్రహించింది. ఈలోగా మే 9న పాకిస్తాన్ సైన్యం చేసిన శతఘ్ని దాడిలో కార్గిల్ ఆయుధాగారం ధ్వంసమైంది. పరిస్థితి తీవ్రత అర్థమైపోయింది. కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించింది పాకిస్తాన్ సైన్యమేనని స్పష్టమైంది.

**నవాజ్‌కు వాజపేయి ఫోన్**

పాకిస్తాన్ దురాక్రమణ వార్త తెలియగానే ప్రధాని వాజపేయి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు ఫోన్ చేశారు. 'మీరు నాతో చాలా దారుణంగా వ్యవహరించారు. లాహోర్‌లో నన్ను హత్తుకుంటూనే, మీవాళ్లను కార్గిల్ ఆక్రమణ కోసం పంపిస్తున్నారు..' అన్నారు. నవాజ్ షరీఫ్ తనకు ఆ విషయం తెలీదన్నారు. పర్వేజ్ ముషార్రఫ్‌తో మాట్లాడి మళ్లీ ఫోన్ చేస్తాను అన్నారు. అప్పుడు వాజపేయి, 'నా పక్కనే ఓ పెద్దమనిషి ఉన్నారు, ఆయనతో మాట్లాడతారా?' అన్నారు.

ఆ పెద్దమనిషి బాలీవుడ్ ప్రముఖుడు దిలీప్ కుమార్. ఫోన్లో దిలీప్ కుమార్ గొంతు వినగానే నవాజ్ హతాశయులయ్యారు. 'షరీఫ్ సాబ్! మీరిలా చేస్తారని నేనసలు అనుకోలేదు. ఎందుకంటే మీరెప్పుడూ భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి గురించే మాట్లాడేవారు. భారత్-పాక్ మధ్య ఎప్పుడు ఉద్రిక్తతలు తలెత్తినా ఇక్కడి ముస్లింలు అభద్రతా భావంలో పడతారు. వారికి ఇళ్లలోంచి బయటికి వెళ్లడం కూడా కష్టమైపోతుంది" అన్నారు దిలీప్ కుమార్ (పాక్ మాజీ విదేశాంగ మంత్రి ఖుర్షీద్ మహమూద్ కసూరీ తన ఆత్మకథ 'నైదర్ ఎ హాక్ నార్ ఎ డోవ్'లో ఈ కథనం రాశారు). వెంటనే ప్రధాని, రక్షణమంత్రి జార్జ్ ఫెర్నాండెజ్, భారత సైన్యాధ్యక్షుడు వేద్‌ప్రకాష్ మాలిక్ సమావేశమై సైన్యాన్ని సిద్ధం చేశారు.

**ఆపరేషన్ విజయ్ ప్రారంభం**

పాక్ ధోరణి 1999లో రెండు దేశాల మధ్య నాలుగవసారి యుద్ధానికి దారితీసింది. పాకిస్తాన్ చొరబాట్లకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' మొదలు పెట్టింది. పెద్ద సంఖ్యల్లో సైనికుల్ని కార్గిల్‌కు తరలించింది. యుద్ధ క్షేత్రమంతా ఎత్తైన కొండలు. శత్రుమూకలను తిప్పి కొట్టడం తేలిక కాదు. పాకిస్తాన్ సైన్యం కార్గిల్‌ను అక్రమించడానికి వెనుక ఉన్న ధైర్యం ఎత్తైన కొండలే. దాదాపు 130 కిలో మీటర్ల పరిధిలో 16-18 వేల అడుగుల ఎత్తైన పర్వతాల మీద నుంచి జాతీయ రహదారి (ఎన్ హెచ్ 1డీ)పై రాకపోకలు, భారత సైన్యం కదలికలను తేలికగా గమనించవచ్చు. దీనికి తోడు గడ్డకట్టుకు పోయేంత చల్లటి ఉష్ణోగ్రతలు. గత యుద్ధాలలో ఓటముల కారణంగా భారత్‌తో ముఖాముఖి యుద్ధం చేయడం కష్టమని పాక్ గ్రహించింది. కొండలను ఎంచుకొని భారత్ సైన్యానికి ఎక్కువ నష్టం కలిగించాలనే వ్యూహం ఇందుకే.

కీలకమైన జాతీయ రహదారి-1డి పాక్ శతఘ్ని దాడికి గురయ్యే పరిధిలో ఉండటంతో సైన్యాన్ని, ఆయుధాలను తరలించడం, విమానాల ద్వారా సామాగ్రిని చేరవేయడం కూడా కష్టమైపోయింది. అందుకే జూన్ రెండో వారానికి గాని భారత్ యుద్ధభూమి మీద పట్టు సాధించలేకపోయింది. ఆ తర్వాత చొరబాటును నియంత్రించే స్థితికి వెళ్లింది. శత్రువుల దగ్గర ఆయుధాలు, గ్రనేడ్లు మాత్రమే కాక ఫిరంగులు, శతఘ్నులు, యుద్ధవిమానాలని కూల్చివేసే తుపాకులు ఉన్నాయి. మానవరహిత విమానాలు, అమెరికా సమకూర్చిన ఫైర్ ఫైండర్ రాడార్‌ల ద్వారా పాకిస్తాన్ పర్యవేక్షణ కొనసాగించింది. 8,000 మందు పాతరలు కనుగొన్నట్లు తర్వాత కాలంలో భారత్ ప్రకటించింది.

**ఆపరేషన్ సఫేద్ సాగర్**

మే 26న చొరబాటుదారులపై భారత వాయుసేన దాడులు మొదలయ్యాయి. ఇదే 'ఆపరేషన్ సఫేద్ సాగర్'. మిరాజ్ 2000 ఫైటర్ జెట్‌ల సహాయంతో వైమానికదళం శత్రుసైన్యంపై బాంబుల వర్షం కురిపించి కొన్ని స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ పోరాటంలో భారత వైమానిక దళం ఒక మిగ్-27 స్ట్రైక్ ఎయిర్ క్రాఫ్ట్‌ని ఇంజిన్ విఫలం కావడంతో కోల్పోయింది. మరో మిగ్-21 ఫైటర్‌ని పాక్ దళాలు కూల్చివేశాయి. మొదట్లో రెండింటినీ తామే కూల్చినట్లు పాకిస్తాన్ చెప్పుకుంది. కానీ కొన్ని సంవత్సరాల తర్వాత రిటైర్డ్ పాక్ ఆఫీసరు సాంకేతిక సమస్యల వల్లే కూలిందని చెప్పాడు.

మే 27, 1999న ఫ్లైట్ లెఫ్టినెంట్ నచికేత నడుపుతున్న మిగ్-27లో ఇంజన్ లోపంతో బటాలిక్ సెక్టార్‌లో ఉండగా పారాచూట్ సాయంతో బయట పడ్డారు. పాక్ సైన్యం యుద్ధఖైదీగా పట్టుకుంది. నచికేత జాడ కనిపెట్టడానికి వెళ్లిన స్క్వాడ్రన్ లీడర్ అజయ్ అహూజా విమానాన్ని మిసైల్ సహాయంతో పాక్ దళాలు కూల్చేశాయి. విమానం కూలి పోవడానికి ముందే అజయ్ అహూజా క్షేమంగా బయట పడి పాక్ దళాలకు దొరకడంతో కాల్చి చంపారు. మే 28న ఎమ్ఐ-17 హెలికాప్టరును పాకిస్తాన్ కూల్చడంతో నలుగురు సిబ్బంది మరణించారు. జూన్ 1న పాకిస్తాన్ దాడులను



కార్గిల్ అమరవీరులు

ముమ్మరం చేసింది. జాతీయ రహదారి 1ఎ పై బాంబులు వేసింది.

**టోలోలింగ్ స్వాధీనం**


ద్రాస్ సెక్టార్‌లో ఎన్‌హెచ్ 1డీ చేరువలో ఉన్న పర్వత శిఖరాలను స్వాధీన పర్చుకోవడం మొదటి ప్రాధాన్యతగా భావించింది భారత సైన్యం. అందుకే ద్రాస్‌లో ఉన్న టైగర్ హిల్, టోలోలింగ్ పర్వతాల మీద గురిపెట్టారు. ఆ తర్వాతే సియాచిన్ వైపు ప్రవేశించే బటాలిక్–టుర్ టోక్ సబ్ సెక్టార్ మీద దాడి చేశారు. జూన్ 6 న భారత సైన్యం పెద్ద ఎత్తున దాడులు మొదలుపెట్టింది. జూన్ 9 బటాలిక్ సెక్టారులో రెండు కీలక స్థావరాలను భారత సైన్యం తిరిగి వశపరచుకుంది.

సముద్ర మట్టానికి 16 వేల అడుగుల ఎత్తులో ఉన్న టోలోలింగ్ పర్వత శిఖరాన్ని స్వాధీనం చేసుకోవడానికి భారత సైన్యం 110 డిగ్రీల చలిగాలుల మధ్య పోరాటం సాగించింది. కర్నల్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో సైన్యాన్ని అర్జున్, భీమ, అభిమన్యు అని మూడు భాగాలుగా చేసి త్రిముఖ వ్యూహం పన్ని జూన్ 14, 1999న టోలోలింగ్‌ను స్వాధీనం చేసుకొని జాతీయ జెండా ఎగురవేశారు.

మేజర్ వివేక్ గుప్తా, హైదరాబాద్‌కు చెందిన మేజర్ పద్మపాణి ఆచార్య శత్రుమూకలతో పోరాడి అమరులైంది ఇక్కడే. మరికొంత మంది సైనికులను కోల్పోవలసి వచ్చింది. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లలో దాదాపు సగం మంది టోలోలింగ్ శిఖర కైవసం సందర్భంగా అమరులయ్యారంటే పోరాటం ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. టోలోలింగ్ పర్వత శిఖరాన్ని భారత సైన్యం స్వాధీనం చేసుకోవడం ద్వారా ఈ యుద్ధంలోని కీలక విజయాన్ని నమోదు చేసింది. అయితే దీన్ని నిలుపుకోవడం మరింత కీలకంగా మారింది.

**టైగర్ హిల్స్ పోరాటం**

టోలోలింగ్ గెలుపుతో సైన్యం స్థైర్యం పెరగటమే కాదు ఇక్కడి నుంచి లద్దాక్ మార్గం జాతీయ రహదారి 1డిలో దాదాపు 20 కిలోమీటర్ల పరిధి వరకు భారత్ అధీనంలోకి వచ్చింది. ఎన్ హెచ్ 1డీ రహదారి పరిసర ప్రాంతాలలోని స్థావరాలను జూన్ మధ్య నాటికి భారత సైన్యం తిరిగి స్వాధీన పర్చుకుంది. ఆ తర్వాత శత్రువులను నియంత్రణ రేఖ అవతలకి తరిమికొట్టడం మీద దృష్టి పెట్టింది. యుద్ధం ముగిసే వరకు శతఘ్నులతో దాడులు కొనసాగాయి. తర్వాత టైగర్ హిల్స్ మీద దృష్టి పెట్టింది. జూన్ 29న భారత సైన్యం టైగర్ హిల్ సమీపంలోని రెండు కీలక స్థావరాలను పాయింట్ 5060, పాయింట్ 5100 స్వాధీనపరచుకుంది. జూలై 2న మన సైన్యం యుద్ధ క్షేత్రంలో త్రిముఖ దాడిని మొదలుపెట్టింది. జూలై 4న దాదాపు11 గంటల పోరు తరువాత, భారత సైన్యం టైగర్ హిల్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంది.



నాటి ప్రధానులు నవాజ్‌షరీఫ్, వాజపేయి

జూలై 5న భారత సైన్యం ద్రాస్ సెక్టార్ పై పూర్తి నియంత్రణ సాధించింది. జూలై 7న బటాలిక్ సెక్టారులోని జుబర్‌హైట్స్‌ను భారత సైన్యం స్వాధీనం చేసుకుంది.

**బాత్రా టాప్.. యోధుని పేరు**

సముద్రమట్టానికి 17 వేల అడుగుల ఎత్తులో ఉన్న పాయింట్ 5140 ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి జరిగిన యుద్ధానికి లెఫ్టినెంట్ కర్నల్ యోగేష్ కుమార్ జోషి నాయకత్వం వహించారు. సైన్యాన్ని రెండు భాగాలుగా చేసి ఒక దానికి లెఫ్టినెంట్ సంజీవ్ సింగ్, మరొక దానికి లెఫ్టినెంట్ విక్రం బాత్ర నాయకత్వం వహించారు. ఇద్దరూ విజయం సాధించి పాయింట్ 5140ని స్వాధీన పరచుకున్నారు. విక్రం బత్రాకు కెప్టెన్‌గా ప్రమోషన్ ఇచ్చారు.

ఆ తర్వాత జూలై 8న కెప్టెన్ విక్రం బత్రా, కెప్టెన్ అనుజ్ నయ్యర్ ఆధ్వర్యంలో సైన్యం పాయింట్ 4875 స్వాధీనానికై బయలుదేరింది. మూడు రోజుల భీకర యుద్ధం అనంతరం జూలై 11న ఆ ప్రాంతం మన వశమైంది. గాయపడిన భారత సైనికుడికి సహాయం చేస్తున్న సమయంలో కెప్టెన్ విక్రం బత్రాను పాకిస్తాన్ సైనికుడు వెనక నుంచి తుపాకీతో కాల్చడంతో ఆ యుద్ధవీరుడు నేలకొరిగాడు. పాయింట్ 4875 శిఖరానికి 'బాత్రాటాప్' అని పేరు పెట్టారు. జూలై 11 బటాలిక్‌లోని కీలక శిఖరాలను భారత సైన్యం స్వాధీనపరచుకోవడంతో పాకిస్తాన్ వెనక్కి వెళ్లడం మొదలైంది.

**వాజపేయి యుద్ధనీతి**

పోరు తీవ్రంగా సాగుతున్న సమయంలో ఎయిర్ చీఫ్ మార్షల్ అనిల్ యశ్వంత్ ప్రధాని వాజపేయికి ఫోన్ చేసి 'ఆపరేషన్ సఫేద్ సాగర్' విజయవంతంగా సాగుతోందని, ఎల్‌ఓసీని దాటి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని శత్రు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరాడు. కానీ వాజపేయి స్వీయ నియంత్రణ పాటిస్తూ ఎల్‌ఓసీని దాటవద్దని చెప్పారు. ఈ నిర్ణయం భారత దౌత్య విజయానికి కీలకమైనదిగా విశ్లేషకులు భావించారు. వాజపేయి యుద్ధనీతిని ఆసియన్ దేశాలు, యూరోపియన్ యూనియన్ దేశాలే కాకుండా అమెరికా, చైనా కూడా స్వాగతించాయి. అలా సరిహద్దు దాటితే యుద్ధ తీవ్రత పెరగడమే కాక, అంతర్జాతీయంగా అనేక ప్రశ్నలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. భారత్‌కు శాంతి మంత్రమే కాదు, యుద్ధతంత్రం కూడా తెలుసు అని చాటి చెప్పారు వాజపేయి.

**దిగొచ్చిన పాక్**

జూన్ 15న అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రధాని నవాజ్‌కి ఫోన్ చేసి కార్గిల్ నుండి వెనక్కి తప్పుకోమని స్పష్టం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు నత్తనడకన సాగాయి. నవాజ్ తీరుపై క్లింటన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత షరీఫ్ అభ్యర్థనపై క్లింటన్ కలిశారు. 'బేషరతుగా సైనికులను ఉపసంహరించడం మీకు ఇష్టం లేకపోతే, ఇక్కడికి రాకండి, అని నేను మీకు ముందే చెప్పాను. మీరు అలా చేయకపోతే, 'కార్గిల్ సంక్షోభానికి దోషి పాకిస్తానే' అని చెప్పడానికి ముందే సిద్ధం చేసిన ప్రకటన నా దగ్గర సిద్ధంగా ఉంది' అని షరీఫ్‌తో క్లింటన్ చెప్పేశారు. క్లింటన్‌తో మాట్లాడుతున్నప్పుడే, టీవీలో 'టైగర్ హిల్‌పై భారత్ పట్టు' అనే వార్త ఫ్లాష్ అయింది. సమావేశం బ్రేక్ సమయంలో ముషాఱఫ్‌కు ఫోన్ చేసిన నవాజ్ షరీఫ్ వార్త నిజమేనా అని అడిగారు. ముషార్రఫ్ ఖండించలేదు. క్లింటన్‌తో సమావేశం అయిన తర్వాత నవాజ్ షరీఫ్ బయటికి వస్తున్నప్పుడు ఆయన ముఖంలో ఒత్తిడి కనిపించింది

ఒక దశలో పాకిస్తాన్ అణుదాడికి సిద్ధపడుతున్నట్లు వార్తలు వచ్చినా, పూర్తి స్థాయి పరిజ్ఞానం లేకపోవడంతో వెనక్కి తగ్గింది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధంపై ప్రపంచ దేశాలు ఆందోళ

# కొదమసింహంలా విరుచుకుపడ్డ పద్మపాణి


పద్మపాణి

"ప్రియమైన పప్పా! మీరు ప్రాణనష్టం గురించి బాధపడండి.. ఇది మా విధి నిర్వహణలో నియంత్రణ లేని అంశం. మేము ఉన్నత ఆశయం కోసం చనిపోతున్నాం. పోరాటం మాకు జీవితకాలపు గౌరవం. నేను ఏ విషయం గురించి ఆలోచించలేనని అమ్మతో చెప్పండి. భారతభూమికి సేవ చేయడానికి ఇంతకంటే మంచి మార్గం ఏముంటుంది! మీరు చారు (భార్య చారులత)కు మహాభారతం నుంచి రోజుకు ఒక కథ చెప్పండి. దీంతో మీ మనవడు లేదా మనవరాలు మంచి విలువలను అలవర్చు కుంటారు"

అమరుడు కావడానికి 10 రోజుల ముందు మేజర్ పద్మపాణి ఆచార్య తండ్రికి ఉత్తరం రాసిన ఉత్తరమిది. అందరినీ కంటతడి పెట్టించింది. మేజర్ పద్మపాణి ఆచార్య. వీరి నివాసం హైదరాబాద్ (నాగార్జునసాగర్ రోడ్డు)లోని హస్తినాపురం. పద్మపాణి జూన్ 21న తన 30వ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడాడు. అదే చివరి కాల్ అని వారికి తెలియదు. పద్మపాణి భార్య చారులత 6 నెలల గర్భిణి. ఏడురోజుల తర్వాత పద్మపాణి ఇక లేరనే వార్త ఆ కుటుంబానికి ఫోన్ ద్వారా అందింది.

పద్మపాణి జూన్ 21, 1969న జన్మించారు. 1993లో సైన్యంలో చేరారు. రాజ్‌పుతానా రైఫిల్స్ (2 రాజ్ రిఫ్)లో సెకండ్ లెఫ్టినెంట్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. తండ్రి జగన్నాథ్ ఆచార్య భారత వాయుసేనలో వింగ్ కమాండర్ గా సేవలు అందించి రిటైర్ అయ్యారు. పద్మపాణి సోదరుడు పద్మసంభవ్ కూడా సైన్యంలో పని చేస్తున్నారు.

కార్గిల్ యుద్ధంలో రాజ్‌పుతానా రైఫిల్స్‌కు ఆయన నేతృత్వం వహించారు. పద్మపాణి ఆచార్య టోలోలింగ్‌పై పాక్ సైనికుల బంకర్ వద్దకు చేరుకొని వారిపై గ్రనేడ్లు విసిరాడు. ఈ క్రమంలో పద్మపాణి శరీరంలోకి చాలా తూటాలు దిగాయి. అయినా వెనుతిరగకుండా కొదమ సింహంలా శత్రువులపైకి దూకాడు. ఒక పూర్తి రాత్రంతా కొనసాగిన ఈ కాల్పుల్లో చివరకు రాజపుతాన రైఫిల్స్ టోలోలింగ్ పర్వతాన్ని అధీనంలోకి తెచ్చుకుంది. తీవ్రంగా గాయపడ్డ ఆచార్యను చికిత్స కోసం వెనక్కి తీసుకెళ్తామని రెజిమెంట్‌లోని సైనికులు కోరినప్పటికీ ఆయన దానిని తిరస్కరించారు. ఆ గాయాలతోనే యుద్ధాన్ని కొనసాగించారు. టోలోలింగ్ స్వాధీనమైంది. కానీ మేజర్ పద్మపాణి అమరుడయ్యారు. ఆరోజు జూన్ 28.

వార్త తెలియగానే హస్తినాపురి కాలనీలో ఉంటున్న ఈ వ్యాసకర్త వారి నివాసానికి వెళ్లి ఇంటర్వ్యూ చేశారు. ఆ కుటుంబంలో ఒక్కరు కూడా కంటతడి పెట్టలేదు. తండ్రి జగన్నాథ్ ఆచార్య, తల్లి విమలా ఆచార్య తమ కుమారుడి వీర మరణానికి గర్వపడుతున్నట్లు ప్రకటించారు.

'ఒక తల్లిగా నేను కచ్చితంగా బాధపడ్డాను. వీరమాతగా కొడుకు గురించి గర్వపడుతున్నాను. నేను ఉండకపోవచ్చు. కానీ అతను అమరుడు. నా కొడుకు యుద్ధానికి బయలుదేరినప్పుడు నేను ఏడవనని వాగ్దానం చేశాను' అని విమలా ఆచార్య తెలిపారు. హైదరాబాద్‌లో అశేష జనవాహిని ఊరేగింపు మధ్య పద్మపాణి అంతిమయాత్ర సాగింది. భారత్ మాతాకీ జై, పద్మపాణి అమర్‌హై నినాదాలు, సైనిక లాంఛనాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. హస్తినాపురం ప్రధాన వీధికి మేజర్ పద్మపాణి ఆచార్య మార్గ్ అనే పేరు పెట్టారు. రహదారిపై ఆయన విగ్రహం ఏర్పాటైంది.


పద్మపాణి తల్లిదండ్రులు

వ్యక్తం చేశాయి. అంతర్జాతీయంగా పాకిస్తాన్ పై ఒత్తిడి పెరిగింది. ఆదేశానికి అత్యంత సన్నిహిత దేశమైన చైనా కూడా మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడలేదు. ప్రపంచ దేశాల ముందు దోషిగా ఒంటరైపోయిన పాకిస్తాన్ కార్గిల్ నుంచి వెనక్కి తగ్గేందుకు నిర్ణయం తీసుకోక తప్పలేదు.

ఒకదశలో భారత నౌకాదళం ఆపరేషన్ తల్వార్ పేరుతో కరాచీ నౌకాశ్రయంతో పాటు ఇతర సముద్రమార్గాలను దిగ్బంధించడానికి సిద్ధమైంది. భారత నౌకాదళానికి చెందిన పశ్చిమ-తూర్పుదళాలు ఉత్తర అరేబియా సముద్రంలోకి చేరాయి. పూర్తి స్థాయి యుద్ధం సంభవిస్తే పాక్ వద్ద కేవలం ఆరు రోజులకు సరిపడ ఇంధనమే ఉందని నవాజ్ షరీఫ్ చెప్పాడు.

### జూలై 26 విజయ్ దివస్

జూలై 14న ఆపరేషన్ విజయ్ విజయవంతమైందని భారత ప్రధాని వాజపేయి ప్రకటించారు. దీంతో పాటు పాకిస్తాన్‌తో చర్చలకు భారత్ షరతులు విధించింది. జూలై 26న యుద్ధం అధికారికంగా ముగిసింది. పాకిస్తాన్ చొరబాటుదారులను పూర్తిగా వెళ్లగొట్టామని భారత సైన్యం ప్రకటించింది. దాదాపు రెండు నెలల 20 రోజుల తర్వాత పాక్ సైన్యం పూర్తిగా వెనక్కి తగ్గింది. దాదాపు 130 స్థావరాలను భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంది.

ఈ విజయ సాధనలో 527మంది సైనికులు బలిదానం చేశారు. 1,363 మంది గాయపడ్డారు. సైన్యానికి అవసరమైన ఆయుధ, ఆహార సరఫరా అందించిన 'టండా టైగర్' దళంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు.

పాక్ సైనికులు దాదాపు 12 వందలకు పైగా మరణించి, అంతకు మూడింత మంది గాయపడినా, ఈ లెక్కలు అధికారికంగా వెల్లడికాలేదు. మృతులు తమ సైనికులే కాదని బుకాయించింది పాకిస్తాన్. పట్టుబడ్డ 8 మంది సైనికులను ఆగస్ట్ 13, 1999న తిరిగి పాక్‌కు అప్పగించారు. సరిహద్దు దాటి భారత్‌లో ప్రవేశించి సైనిక స్థావరాలను ఆక్రమించినందుకు పాకిస్తాన్ భారీ మూల్యాన్నే చెల్లించాల్సి వచ్చింది. నాటి నుంచి యుద్ధం ముగిసిన జూలై 26వ తేదీని 'ఆపరేషన్ విజయ్' దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. కార్గిల్ కదనంలో భారత సైనికులు చూపిన పరాక్రమం, ధైర్యసాహసాల గురించి ఎంత చెప్పినా తక్కువే. వారి పరాక్రమాన్ని చిత్రిస్తూ అనేక బాలీవుడ్ సినిమాలు వచ్చాయి. కార్గిల్ విజయం అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచింది.

### వ్యూహాత్మకంగా సాగిన పోరాటం

కార్గిల్ యుద్ధాన్ని మూడు భాగాలుగా విభజించవచ్చు. మొదటి దశలో పాక్ దళాలు కార్గిల్ కొండలను వ్యూహాత్మకంగా ఆక్రమించుకొని ఎన్ హెచ్

1డీని తమ శతఘ్నుల పరిధిలోకి తెచ్చుకున్నాయి. రెండో దశలో భారత దళాలు చొరబాట్లను గుర్తించి సైన్యాన్ని సమాయత్తం చేసింది. మూడో దశలో పాక్ ఆక్రమించుకున్న భూభాగాలన్నింటినీ భారత్ తిరిగి స్వాధీనం చేసుకుంది. భారత్ ఆపరేషన్ విజయ్ కోసం 20 వేల మంది సైన్యాన్ని వినియోగించింది.

కొండ ప్రాంతాల్లో తిష్టవేసిన శత్రువును తీవ్రంగా దెబ్బతీసేందుకు భారత సైన్యానికి బోఫోర్స్ శతఘ్నులు ఎంతో ఉపయోగపడ్డాయి. మిగిలిన ప్రాంతాలలో వీటిని మోహరించడానికి సరిపడ స్థలం లేక పోవడంతో ఫలితాలు రాలేదు.

కొండల్లో యుద్ధానికి ప్రత్యేక నైపుణ్యం, సంఖ్య బలం అవసరం. ఆయుధాలు, నిత్యావసర వస్తువులు చేరవేయడానికి, స్వాధీనం చేసుకున్నా పోస్టులను సురక్షితం చేసుకునేందుకు బలగాలు అవసరం. ఈ పనులన్నీ ఇంతకు ముందు 'పయనీర్ కార్ప్స్' నిర్వహించేవారు. 1971 యుద్ధం తరువాత ఈ విభాగాన్ని రద్దుచేశారు. దీనితో 600మంది చొప్పున ఉండే ఆరు 'పోర్టర్ కార్ప్స్' ఈ బాధ్యతలు నిర్వహించ వలసి వచ్చింది. కె.పి. సింగ్ అనే సామాజిక కార్యకర్త చొరవ తీసుకుని ఈ పనులు నిర్వహించడానికి ముందుకు వచ్చే స్వచ్ఛంద కార్యకర్తల పేర్లను నమోదు చేసుకున్నారు. అలా 3వేల మంది ముందుకు వచ్చారు. ఈ యువ బ్రిగేడ్‌కు 'టండా టైగర్ ఫోర్స్' అని పేరు పెట్టారు.

**ఎందరో వీరు త్యాగఫలం**

కార్గిల్‌లో ఎందరో వీర జవాన్లు అమరు లయ్యారు. పద్మపాణి ఆచార్య, మరియప్పన్ శరవణ్, రాజేష్ సింగ్ అధికారి, విక్రమ్ బాత్రా, బల్వాన్ సింగ్, యోగేంద్ర సింగ్ యాదవ్, వివేక్ గుప్తా, దిగేంద్ర కుమార్, సంజయ్ కుమార్, మనోజ్ కుమార్ పాండే, సౌరబ్ కాలియా, అంజూ అయ్యర్, విజయంత్ తపర్, హనీఫుద్దీన్, అజయ్ అహూజా, చునీలాల్, బసప్ప రవీంద్రనాథ్, నిర్మల్‌సింగ్.. ఇలా రాస్తూ పోతే స్థలంసరిపోదు. వీరంతా అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలు, భాషలు, మతాలు, కులాలకు చెందినవారు.

**యోధులకు పురస్కారాలు**

కార్గిల్ యోధులకు భారత ప్రభుత్వం అవార్డులను ప్రధానం చేసింది. నాలుగు పరమ వీరచక్ర, 11 మహావీర చక్ర అవార్డులను ఇచ్చారు. వీరిలో కొందరికి మరణానంతరం ఇచ్చారు. పరమ వీరచక్ర అందుకున్నవారు.. గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్, లెఫ్టినెంట్ మనోజ్‌కుమార్ పాండే, కెప్టెన్ విక్రమ్ బత్రా, రైఫిల్ మాన్ సంజయ్ కుమార్. మహా వీరచక్ర అందుకున్న వారు.. కెప్టెన్ అనుజ్ నయ్యర్, మేజర్ రాజేష్‌సింగ్ అధికారి, కెప్టెన్ గుర్జీందర్ సింగ్ సూరి, నాయక్ దిగేంద్ర కుమార్, లెఫ్టినెంట్ బల్వాన్ సింగ్, నాయక్ ఇమ్లియాకుమ్, కెప్టెన్ కీషింగ్ క్లిఫోర్డ్ నోంగ్రమ్, కెప్టెన్ నీకెజాకువో



కెంగురుసే, మేజర్ పద్మపాణి ఆచార్య, మేజర్ సోనమ్ వాంగ్‌చుక్, మేజర్ వివేక్ గుప్తా.

**పాకిస్తాన్ కుట్రకు సాక్ష్యాలు ఎన్నో..**

కార్గిల్‌లో పాకిస్తాన్ చొరబాట్లపై భారత మాజీ ప్రధాని వాజపేయి పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కి ఫోన్ చేస్తే, ఆ విషయమే తెలియదన్నాడు. ఆ తర్వాత చొరబాటుదార్లు తమ సైనికులు కాదని, జిహాదీలని బుకాయించాడు. అయితే జూన్ 5న భారత సైన్యం ముగ్గురు పాకిస్తాన్ సైనికుల నుండి స్వాధీనం చేసుకున్న పత్రాలతో పాకిస్తాన్ పాత్ర బయటపడింది. ఆ తర్వాత భారత సైన్యం జూన్ 11న పాకిస్తాన్ సైనిక ప్రధానాధికారి పర్వేజ్ ముషార్రఫ్, ఛీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ అజీజ్‌ఖాన్‌తో జరిపిన ఫోన్ సంభాషణను బయటపెట్టి పాకిస్తాన్ సైన్యం జోక్యాన్ని నిరూపించింది. భారత సైన్యాధిపతి వేద్ ప్రకాష్ మాలిక్ అంచనాల ప్రకారం భారత్ పై దాడికి పాకిస్తాన్ నాయకులు చాలా కాలం క్రితమే రంగం సిద్ధం చేసినా, యుద్ధ తీవ్రతకి భయపడి వెనక్కి తగ్గారు. పర్వేజ్ ముషార్రఫ్ పాక్ సైన్యాధిపతి అవ్వగానే మళ్లీ ఈ పథకానికి ప్రాణం పోశాడు. ఈ విషయాలేవీ తనకు తెలియవని, భారత ప్రధాని వాజపేయి చేసిన ఫోన్ ద్వారానే తెలిశాయని పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ చెబుతారు. కానీ లాహోర్ ఒప్పందానికి 15 రోజుల ముందే షరీఫ్‌కు తెలియ పరిచానని ముషార్రఫ్ ఒక సందర్భంలో చెప్పాడు. కార్గిల్‌లో పాక్ సైన్యం ఆక్రమించినది 130–200 కిమీ భూభాగమే అయినా, 1300 కిమీ మేరకు భారత్ భూభాగాన్ని ఆక్రమించినట్లు ముషార్రఫ్ గొప్పలు చెప్పుకున్నాడు. ఈ పరిణామాల అనంతరం పాక్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పదవీచ్యు తుడయ్యాడు. ముషార్రఫ్ సైనిక నియంతగా, పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాడు. ఈ యుద్ధం అంతర్జాతీయంగా పాకిస్తాన్ విశ్వసనీయతను దెబ్బతీసింది. పాకిస్తాన్ పై జరిగిన అన్ని యుద్ధాల్లోనూ విజయం భారత్ సైనిక పాటవం ప్రపంచానికి స్పష్టంగా తెలిసివచ్చింది.

సైనికపరంగా చూస్తే 'ఆపరేషన్ విజయ్' అన్నది రెండు, మూడు డివిజన్లు పాల్గొన్న చిన్న వ్యూహాత్మక యుద్ధమే. 25 ఏళ్ల క్రితం జరిగిన ఈ యుద్ధాన్ని ఎందుకు గుర్తుపెట్టుకోవాలి? ఎందుకంటే అప్పుడు కార్గిల్‌లో మనకు ఎదురైన పరిస్థితులే ఇప్పటికీ వాయువ్య ప్రాంతంలో కనిపిస్తున్నాయి. ఇవి దేశ భద్రతకు పెను సవాలుగా నిలిచాయి. పాక్ బుద్ధి నేటికీ మారలేదు. ఇదే కాదు, ఆధునిక ప్రపంచంలో ఇది కొన్ని ప్రత్యేకతలు కలిగిన యుద్ధం. అత్యంత ఎత్తయిన రవాణాకు క్లిష్టంగా ఉండే ప్రదేశంలో ఇటీవలి కాలంలో జరిగిన యుద్ధమిది. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన రెండు దేశాల మధ్య సంప్రదాయ ఆయుధాలతో జరిగిన యుద్ధం కూడా ఇదే. అదే సమయంలో అణ్వాయుధాలు కలిగిన దేశాలు యుద్ధానికి సిద్ధపడవన్న ప్రపంచ నమ్మకాన్ని కూడా కార్గిల్ పటాపంచలు చేసింది. భారత్–అమెరికా సంబంధాలు ఈ యుద్ధం తరువాత కొత్త మలుపు తిరిగాయి. రెండు దశాబ్దాల తరువాత భారత్‌కు అమెరికా అధ్యక్షుడు రావడానికి (క్లింటన్) కారణం కూడా ఇదే. ఇందులో పాకిస్తాన్‌దే తప్పు అనడానికి అమెరికా అధ్యక్షుడు వెనుకాడలేదు. భారత సైన్యం సామర్థ్యం ప్రపంచానికి తెలియడంతో పాటు, ఇరుగుపొరుగుకు ఒక హెచ్చరికను కూడా ఇచ్చిన ట్టయింది. మన సైన్యానికి తోడుగా వైమానిక దళం కూడా తనదైన పాత్రను నిర్వహించింది. పాకిస్తాన్ సైన్యం పూర్తి స్థాయిలో, దొంగపేర్లతో కాకుండా పాల్గొన్న యుద్ధం ఇది మాత్రమే. మీడియాలో విశేషమైన కథనాలు వచ్చాయి. కార్గిల్ అంటే అధీనరేఖ సమీపంలోని ప్రదేశం అక్కడ యుద్ధం జరుగుతూ ఉంటే దేశానికి బలమైన నాయకత్వం ఉండాలని ఇది తేల్చి చెప్పింది. వాజపేయి పాత్ర అదే నిరూపించింది.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# మోదీ రష్యా పర్యటనపై

**ప్రధాని నరేంద్రమోదీ రష్యాలో ఇటీవల జరిపిన రెండు రోజుల పర్యటన ప్రపంచదేశాలలో, ముఖ్యంగా పశ్చిమదేశాల్లో ఎంతో ఆసక్తిని రేపింది. 2019 తర్వాత మోదీ రష్యాలో పర్యటించడం ఇదే ప్రథమం. రెండు దేశాల మధ్య గత 25 సంవత్సరాలుగా ద్వైపాక్షిక సంబంధాలు, 22 సంవత్సరాలుగా పరస్పర చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇప్పటి సమావేశంపైనే ప్రపంచం దృష్టిపెట్టడం గమనార్హం. గత పదేళ్ల కాలంలో నరేంద్రమోదీ–పుతిన్‌లు 17సార్లు కలుసుకున్నారు. ఈసారి పుతిన్ ప్రధాని నరేంద్రమోదీని ఒక విద్యుత్ కారులో తన అధికార నివాసం "నోవో ఒగార్యోవో" చుట్టూ తిప్పి చూపించడం ఇద్దరు నేతల మధ్య స్నేహబంధానికి నిదర్శనం.**



రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో నెలకొన్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో జరిగిన మోదీ పర్యటన 'సంక్లిష్ట సంకేతాలకు' కారణమైందని చెప్పవచ్చు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కై, ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటనను తీవ్రంగా ఖండించడమే కాదు 'శాంతి యత్నాలకు తీవ్ర విఘాతం కలిగించే చర్య' అని పేర్కొనడంలో పెద్దగా ఆశ్చర్య పడాల్సిందేమీ లేదు. ఇక అమెరికా రాయబారి గార్సెట్టి "ఒక దేశం నియమానుగత క్రమాన్ని అనుసరించనప్పుడు, భారత్–అమెరికాలు ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టేందుకు కృషిచేయాలి" అని వ్యాఖ్యానించారు. ఇది ఒకరకంగా భారత్‌కు హెచ్చరికే అనుకోవాలి. ఈ నేపథ్యంలో ఇరుదేశాల జాతీయ భద్రతా సలహాదార్లు అజిత్ దోవల్, జాక్ సులీవాన్‌ల మధ్య ఫోన్‌లో సంప్రదింపులు జరగడం అమెరికా ఈ పర్యటనను తీవ్రంగా పరిగణిస్తున్నదన డానికి సంకేతం.

**ఒత్తిడికి గురవుతున్న సంబంధాలు**

నిజం చెప్పాలంటే ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో వేగంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో భారత్–రష్యాల మధ్య సంబంధాలు కొంత ఒత్తిడికి లోనవుతున్నా యన్నది సత్యం. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత యుఎస్–రష్యాల మధ్య తీవ్రమైన విభేదాలు, చైనా–యుఎస్‌ల మధ్య పెరుగుతున్న సంఘర్షణ వాతావరణం, మరో పక్క భారత్–చైనాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మోదీ ప్రస్తుత రష్యా పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. రష్యా పరంగా చూస్తే ఒకవైపు చైనాతో 'పరిమితిలేని స్నేహం', మరోవైపు గత ఆరు దశాబ్దాలుగా భారత్‌తో పెంచుకుంటూ వచ్చిన పలుకుబడిని రక్షించుకోవడం అనే సమస్యలు ఇర కాటంలోకి నెట్టేస్తున్నాయి. వర్తమాన ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే భవిష్యత్తులో రష్యా సైనికంగా చైనాపై మరింత అధికంగా ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొనవచ్చు. అదే జరిగితే ఇది భారత్–రష్యాల మధ్య సంబంధాలకు అవరోధంగా మారగలదు. భవిష్యత్తులో భారత్–చైనాల మధ్య సరిహద్దు సంఘర్షణలు పూర్తిస్థాయి యుద్ధంగా మారితే రష్యా మరింత ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొనక తప్పదు.


**వాణిజ్యం-ఆత్మనిర్భర్ భారత్**

రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతుల విలువ 2021లో 2.5బిలియన్ డాలర్లు కాగా 2023 నాటికి ఇవి ఏకంగా 46.5బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2025 నాటికి ఈ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరో 30 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. 2030 నాటికి దీన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని మోదీ–పుతిన్‌లు నిర్ణయించారు. కాగా, మనదేశ సైన్యం వద్ద ఉన్న ఆయుధాల్లో 60–70శాతం రష్యావే కనుక ఎప్పటికప్పుడు వాటి నిర్వహణను ఆధునికీకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియను మరే ఇతర భాగస్వామితో కలసి పూర్తి చేయడం సాధ్యంకాదు.

ముఖ్యంగా మెటలర్జీ (లోహశాస్త్రం), సూపర్ కాంపొనెంట్స్, సాగర జలాల్లో భద్రతకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం, బాలిస్టిక్ మిస్సైల్ టెక్నాలజీ రంగాలు ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మోదీ పర్యటన ద్వారా ఆత్మనిర్భర్ భారత్ కింద, ఉమ్మడిగా మన దేశంలోనే ఆయుధాల విడిభాగాల తయారీని చేపట్టే విషయంలో భారత్–రష్యాల మధ్య ఇంటర్ గవర్నమెంటల్ కమిషన్ రాబోయే సమావేశంలో చర్చించనుంది. ఇదే సమయంలో భారత్ స్వయంగా జెట్ ఇంజిన్ టెక్నాలజీని అభివృద్ధి పరచు కోవాలన్న ఉద్దేశంతో ఉంది. రష్యా ప్రస్తుతం ఎస్‌యు–57 యుద్ధ విమానాల్లో ఉపయోగిస్తున్న ఆధునిక ఇంజిన్ పరిజ్ఞానం విషయంలో పరస్పర సహకారానికి అవగాహనకు రాగలిగితే వీటిని దేశీయంగా తయారు చేయడానికి అద్భుత అవకాశంగా పరిగణించవచ్చు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపునకు సంబంధించి రెండు దేశాల మధ్య టి–90 ట్యాంకులు, ఎస్‌యు–30 ఎంకెఐ యుద్ధ విమానాలు, ఎ.కె–203 రైఫిల్స్, బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి సంబంధించి రష్యా మనకు లైసెన్స్ ఇచ్చింది. మిగ్–29, కామోవ్ హెలికాప్టర్లు, ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య విమాన వాహక యుద్ధ నౌక, ఎస్–400 క్షిపణి వ్యవస్థలను మనదేశానికి సరఫరా చేసింది. ఇక పౌర అణుసహకారం విషయానికి వస్తే రష్యా దిగ్గజ అణుశక్తి సంస్థ రోస్తమ్ ఒక ప్రకటన చేస్తూ 'భారత్‌లో మరో ఆరు అణువిద్యుత్ కేంద్రాలను నిర్మించేందుకు వీలుగా చర్చలు జరుగుతున్నాయి' అని తెలిపింది. అంతేకాకుండా రష్యా నుంచి ప్రస్తుతం మాదిరిగానే తక్కువ ధరకు చమురు సరఫరా కొనసాగించేందుకు దీర్ఘకాల ఒప్పందంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల సందర్భంగా తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను వెనక్కి పంపేందుకు రష్యా అంగీకరించింది.

**రవాణా మార్గాల అభివృద్ధి**

తూర్పు సముద్రంలో చెన్నై నుంచి వ్లాడివోస్టాక్ కారిడార్, ఇంటర్నేషనల్ నార్త్–సౌత్ కారిడార్ (ఐఎన్‌ఎస్‌టీసీ) లతో పాటు ఉత్తర సముద్రమార్గంలో ఇరుదేశాల మధ్య నౌకా రవాణాను అభివృద్ధి



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్





# ఉత్సుకత

చేయాలని మోదీ–పుతిన్‌లు కృత నిశ్చయంతో ఉన్నారు. ఉత్తర సముద్ర మార్గంలో రవాణా అవకాశాలపై ఉమ్మడిగా ఇంటర్ గవర్నమెంట్ వర్కింగ్ బాడీ ఏర్పాటుకు ఇరుదేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఇది వాస్తవరూపం దాలిస్తే రెండుదేశాల మధ్య హైడ్రోకార్బన్‌ల పరంగా సంబంధాలు మరింత విస్తృతమవుతాయి. జూన్ ఆఖరి వారంలో రష్యా నుంచి మొట్టమొదటిసారి రెండు రైళ్లలో బొగ్గును ఐఎన్ఎస్‌టీసీ మార్గం ద్వారా ఇరాన్‌కు చేర్చారు. అక్కడి నుంచి నౌకా మార్గం ద్వారా భారత్‌కు చేరుకుంటుంది. దీనివల్ల ఖర్చు, సమయం ఎంతగానో కలిసొస్తాయి. దుకు ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రస్తుతం ఇంధనరంగంలో చమురు, బొగ్గు రష్యా నుంచి పెద్ద మొత్తంలో మన దేశానికి దిగుమతులు కొనసాగుతున్నాయి. రష్యా బొగ్గు ఎగుమతులను మరింత పెంచేందుకు.. ముఖ్యంగా అంథ్రసైట్ కోల్‌ను మన దేశానికి సరఫరా చేసే విషయంలో అవకాశాలను కూడా పరిశీలించేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి. రష్యాకు చెందిన సుదూర తూర్పు ప్రాంతం, ఆర్కిటిక్ ప్రాంతాల్లో పెట్టుబడుల విషయంలో పరస్పరం సహకరించుకోవాలని కూడా నిర్ణయించాయి. ముఖ్యంగా వ్యవసాయం, ఇంధనం, మైనింగ్, శ్రామికశక్తి, వజ్రాలు, ఔషధాలు, సముద్ర రవాణా రంగాల్లో ఈ సహకారం కొనసాగుతుంది.

**దౌత్యవేదికలపై సహకారం**

ఐక్యరాజ్య సమితి, బ్రిక్స్, జి–20, తూర్పు ఆసియా సదస్సు, షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ వంటి వేదికలపై వాతావరణ మార్పులు, సైబర్ సెక్యూరిటీ, మత్తుమందుల రవాణా, వేర్పాటువాదం, ఉగ్రవాదానికి వ్యతిరేక చర్యలు, వ్యవస్థీ కృత సీమాంతర నేరాలు వంటి అంశాలపై పరస్పరం కలిసి పనిచేయాలని కూడా నిర్ణయించాయి. ఆసియన్ రీజియన్ ఫోరమ్ ఆన్ సెక్యూరిటీ (ఎఆర్ఎఫ్), ఆసియన్ డిఫెన్స్ మినిస్టర్స్ మీటింగ్ ప్లస్ (ఎడిఎంఎం ప్లస్) వంటి ప్రాంతీయ సంస్థల్లో కూడా పరస్పరం సహకరించుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. భారత్‌కు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వానికి రష్యా మరోసారి పూర్తి మద్దతు తెలిపింది. శాస్త్ర–సాంకేతిక రంగాలు, అంత రిక్షం, పౌర అణు సహకారం, నేషనల్ సెక్యూరిటీ అడ్వ యిజర్స్ స్థాయిలో భద్రతకు సంబంధించిన చర్చలు కొనసాగించాలని కూడా నిర్ణయించాయి.

**చైనాకు ఝలక్**

చైనాతో ‘పరిమితిలేని మైత్రి’ కొనసాగు తున్నప్పటికీ, మోదీని హత్తు కోవడం, రష్యాకు చెందిన అత్యున్నత పౌరపురస్కారాన్ని ఇవ్వడం ద్వారా జిన్‌పింగ్‌కు తాను పూర్తి సన్నిహితం కానన్న సత్యాన్ని పుతిన్ చెప్పకనే చెప్పారు. రష్యా విశ్లేషకుల ప్రకారం, పుతిన్ ఉత్తరకొరియా పర్యటనను చైనా పెద్దగా పట్టించు కోలేదు. కానీ ఇండియాతో తన సాన్నిహిత్యాన్ని ప్రదర్శించడం ద్వారా రష్యా పూర్తిగా చైనాకు అణకువగా ఉండబోదన్నది స్పష్టమైంది. దీనికి తోడు ఆర్కిటిక్, మధ్య ఆసియా, ఈశాన్య ఆసియా ప్రాంతాల్లో రష్యా, చైనాలకు ఎవరి ప్రయోజనాలు వారికి ఉన్నాయి. ఇక భారత్ విషయానికి వస్తే, రష్యా అధికంగా చైనాపై ఆధార పడకుండా ఉండే రీతిలో సన్నిహత సంబంధా లను కొనసాగించాలి.

తూర్పు–పశ్చిమ దేశాల మధ్య సమతుల్యత సాధనలో భారత విదేశాంగ విధానం రష్యాకు ప్రాధాన్యతనిస్తోంది. అంతేకాదు రష్యాతో ఉన్న సాన్నిహిత్యం నేపథ్యంలో, భారత్ ఇటు పశ్చిమ దేశాలు–రష్యాల మధ్య సంధానకర్తగా వ్యవహించ గలుగుతుంది. యురేసియా, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో రష్యాకు, యు.ఎస్, జపాన్‌లతో ఉన్న సమస్యల పరిష్కారానికి భారత్ ఉపయోగపడగలదు. ఇది రష్యాకు తెలియనిది కాదు. చైనాతో సాన్నిహిత్యం పశ్చిమ దేశాలతో దౌత్యపరమైన పరిష్కారాలకు పనికిరాదు. ఇరుదేశాలది కేవలం సైనికపరమైన సంబంధానికే పరిమితం. దౌత్యపరంగా, సమస్యలకు విస్తృత పరిష్కార సాధనలో భారత్ మాత్రమే రష్యాకు ఉపయో.గపడగలదు. ఇదే సమయంలో పశ్చిమ దేశాల గ్రూపులో చేరడం ద్వారా రష్యాను ఒంటరిగా వదిలేయడానికి భారత్ ఎంత మాత్రం సంసిద్ధంగా లేదు.

**ప్రధాని పర్యటన విశేషాలు**

ప్రధాని నరేంద్రమోదీ మాస్కో ఆ దేశాధ్యక్షుడు పుతిన్‌తో చాలా గంటలపాటు గడిపారు. పుతిన్ ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆ మరునాడు, రెండో ప్రపంచ యుద్ధం అమరవీరుల స్మృతి కేంద్రం వద్ద అజ్ఞాత సైనికుడి సమాధి నివాళులు అర్పించారు. అనంతరం భారత సంతతి సమావేశంలో పాల్గొంటూ, రష్యా తమకు అన్ని కాలాల మిత్రుడని ప్రశంసించడమే కాకుండా, కాజన్, ఎకాటెరిన్‌బర్గ్‌ల్లో రెండు భారత కాన్సులేట్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

మోదీ, పుతిన్‌లు మాస్కోలోని ఆల్ రష్యన్ ఎగ్జిబిషన్ సెంటర్ వీడీఎన్‌కెను సందర్శించిన అనంతరం, అక్కడి రోస్తమ్ పెవిలియన్‌కు వెళ్లి భారత్–రష్యాల మధ్య పౌర అణుసహకారానికి సంబంధించిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కుడంకుళంలోని వీవీఈఆర్–1000 అణు విద్యుత్ కేంద్రం నమూనాను ఇక్కడ ఆయన వీక్షించారు. అనంతరం ఇరువురు నేతల మధ్య క్రెమ్లిన్‌లో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతి యుత పరిష్కారంకోసం ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న కృషికి పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను దృఢతరం చేసేందుకు కృషి చేసినందుకు గుర్తుగా క్రెమ్లిన్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మోదీకి ‘ఆర్డర్ ఆఫ్ సెంట్ ఆండ్రూస్ అపోస్టెల్’ అవార్డును పుతిన్ ప్రదానం చేశారు.

ఈ అవార్డును 2019లోనే ప్రకటించినప్పటికీ, ప్రధానికి ఇప్పుడు అందజేశారు. 1698లో టెస్సార్ పీటర్ ది గ్రేట్ ఈ అవార్డును సెయింట్ ఆండ్రూ గౌరవార్థం ప్రవేశపెట్టారు. జులై 8వ తేదీ ఉదయం ఉక్రెయిన్‌కు చెందిన కీవ్ నగరంలోని చిన్నపిల్లల ఆసుపత్రిపై జరిపిన క్షిపణి దాడిలో 37మంది పిల్లలు చనిపోవడంపై మోదీ సందిస్తూ “ఈవిధంగా చిన్నపిల్లల హత్య జరిగిన సంఘటన హృదయంలో కలిగించిన బాధ భరించలేనిది” అంటూ పుతిన్‌తో అన్నారు. ఇదే సమయంలో ఇటీవల డాగెస్తాన్‌లో జరిగిన ఉగ్రదాడిని కూడా ప్రధాని ఖండించారు. మొత్తంమీద చెప్పాలంటే మాస్కోలో జరిగిన 22వ భారత్–రష్యా వార్షిక సదస్సులో కుదిరిన రక్షణ ఒప్పందాలు, మనదేశ భద్రతకు మరింత ప్రయోజనం చేకూరుస్తాయనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ★

**రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలు, ఖజానాకు నష్టం జరిగేలా జారీ అయిన ఆదేశాలపై విచారణ సంఘాలు(కమిషన్లు) కన్నెర్ర జేస్తున్నాయి. అసలేం జరిగిందన్న కోణంలో విచారణలు సాగిస్తున్నాయి. అప్పటి నిర్ణయాల్లో ఎవరి భాగస్వామ్యం ఎంత? అనే లెక్క తేల్చే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పాత్రనూ బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆయా అంశాలతో సంబంధం ఉన్నవాళ్లు, అవగాహన ఉన్నవాళ్లు, నిపుణులు, అధికారులు, అప్పటి ప్రజా ప్రతినిధులను కూడా ప్రశ్నిస్తూ వివరాలు సేకరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కేసీఆర్ వెన్నులో వణుకు పుడుతోంది. అటు.. కమిషన్లు వదల.. బొమ్మాళీ! అంటూ వెంట పడుతూంటే.. కేసీఆర్ న్యాయస్థానాలను శరణు వేడుతున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా కోర్టులు ఆయన వాదనలను తోసిపుచ్చి.. పిటిషన్లు కొట్టివేస్తే.. పై కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిణామాలు రాష్ట్రంలో ఆసక్తికర చర్చకు కారణమవుతున్నాయి.**

ప్రధానంగా కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. నిపుణుల ఆవేదనలు తెరపైకి వచ్చాయి. నిర్ణయాల వెనుక ఏం జరిగింది? ఎన్ని నిధులు దారి మళ్లాయి? అన్న చర్చ ప్రజల్లో మొదలయ్యింది. విచారణ కమిషన్లు ఏం తేలుస్తాయి? అనే ఉత్సుకత కూడా సర్వత్రా నెలకొంది. ఇవే అంశాలు విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వాన్ని నడిపించిన బీఆర్ఎస్ నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించింది. పలు ఆధారాలు కూడా బయటపెట్టింది. సంబంధిత అధికారులు, విచారణాధికారులకు ఫిర్యాదులు కూడా చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆధారాలున్న అంశాలపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు, అధిక వ్యయంతో పాటు..కరెంటు కొనుగోళ్లపై తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి విచారణకు ఆదేశించారు. రెండు అంశాలపైనా నియమించిన న్యాయ విచారణ కమిషన్లు దాదాపు రెండు నెలల నుంచి విచారణ సాగిస్తున్నాయి. తమకు అప్పగించిన అంశాలపై పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో అప్పటి నిర్ణయాధికారాల్లో భాగమైన కొందరు అధికారులతో పాటు... బీఆర్ఎస్ ముఖ్యనేతల కూసాలు కదిలిపోతున్నాయి. ఈ విచారణల తర్వాత ఏం జరుగుతుందో అన్న భయం అందరినీ వెంటాడుతోంది.

ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు, అనవసర పనులను తేల్చేందుకు నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇప్పటికే పలుమార్లు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు.. దానికి అనుసంధానమై ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వంటి బ్యారేజీలను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించింది. అధికారులతోనూ పలుమార్లు భేటీ అయి చర్చలు సాగించింది. అవసరమైన వివరాలు సేకరించారు. మరోవైపు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందానికి సంబంధించిన అంశాలపై జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ న్యాయ విచారణ సాగిస్తోంది. అయితే, ఈ రెండు కమిషన్ల విచారణతో కేసీఆర్ బెంబేలెత్తి పోతున్నారు. అప్పటినుంచీ బయటకు రావడం లేదు. రాజకీయ సభల్లో మాట్లాడటం లేదు. పార్టీ పరిస్థితిని విశ్లేషించడం లేదు. భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం లేదు.





కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇప్పటికే పలువురిని విచారించి, అనేక కోణాల్లో వివరాలు సేకరించింది. అయితే వాటన్నింటినీ మౌఖికంగా కాకుండా అఫిడవిట్ రూపంలో తీసుకుంటోంది. పలువురు సీనియర్ ఐఏఎస్‌లు, రిటైర్డ్ ఐఏఎస్‌లను కూడా వరుసగా ప్రశ్నిస్తోంది. ఇందులో భాగంగానే కీలక అధికారులను కూడా రప్పిస్తోంది. ఇప్పటి వరకు నిర్మాణ, సాంకేతిక అంశాలపై వివరాలు సేకరించిన కమిషన్.. ఇప్పుడు ఆర్థికపరమైన అంశాలపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలోనే అనుమతుల జారీ, అంచనా వ్యయాల పెంపు, నిధుల విడుదలలో పాత్ర ఉన్న ఐఏఎస్‌లను విచారించనుందని అధికారవర్గాలు


# అవినీతి వ్యవ

చెబుతున్నాయి.


కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పలువురు ఐఏఎస్‌ల నుంచి కమిషన్ వివరణ కోరింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలతోపాటు పంపుహౌసులపై విచారణ నిర్వహిస్తున్న కమిషన్ తాజాగా 10 మందికి నోటీసులు పంపింది. వీరిలో రిటైర్డ్ ఐఏఎస్‌లూ ఉన్నారు. ప్రాజెక్టు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు నీటిపారుదల, ఆర్థిక శాఖలలో కీలక విధులు నిర్వహించిన వారు కూడా హాజరు కావాలని కమిషన్ సమాచారం అందించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులుగా పదవీ విరమణ చేసిన సోమేశ్‌కుమార్, ఎస్‌కే జోషి, ఆర్థిక శాఖ మాజీ ముఖ్యకార్యదర్శి వి.నాగిరెడ్డి, ఆ శాఖ ప్రస్తుత ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, మాజీ సీఎం కేసీఆర్ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన స్మిత సభర్వాల్‌లకు సమన్లు జారీ చేసింది. రాష్ట్రం ఏర్పాటయ్యాక సుదీర్ఘకాలం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎస్‌కే జోషి పనిచేశారు. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనా నీటి పారుదల శాఖ ప్రత్యేక

**సుజాత గోపగోని**

# హారంపై కమిషన్ల కన్నెర్ర



జస్టిస్ పి.సీ.ఘోష్



జస్టిస్ ఎల్.నర్సింహా రెడ్డి

ప్రధాన కార్యదర్శిగా ఇన్‌చార్జి బాధ్యతల్లో కొనసాగారు. ఆయన హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన చాలా నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో.. కమిషన్ ఆయనను విచారణకు పిలిచింది. జోషి పదవీవిరమణ తర్వాత నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొన్ని నెలల పాటు ఇన్‌చార్జిగా వ్యవహరించిన సోమేశ్‌కుమార్ కూడా విచారణకు రావాలని ఆదేశాలు వెళ్లాయి. ఇక ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శిగా ఉన్న స్మిత సభర్వాల్ దాదాపు తొమ్మిదిన్నరేళ్లపాటు చంద్రశేఖరరావు కార్యదర్శి పనిచేస్తూ, ఆ హోదాలో కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల నిర్మాణాన్ని పర్యవేక్షించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రుణాల సమీకరణ, బడ్జెట్ కేటాయింపులు, బిల్లుల చెల్లింపులో పాత్ర నేపథ్యంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరించిన వి.నాగిరెడ్డి, ప్రస్తుత ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును కమిషన్ విచారణకు రమ్మని తాఖీదులు ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణకు సహకరిస్తామని ఐఏఎస్‌లు చెబుతున్నారు. కాగా, వారు చెప్పిన వివరాలను అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని పీసీ ఘోష్ కమిషన్ కోరుతోంది. ఇప్పటిదాకా విచారణకు హాజరైన వాళ్ల నుంచి కూడా కమిషన్ అఫిడవిట్ రూపంలోనే సమాధానాలు సేకరించింది. ఇప్పటికే ఐఏఎస్ వికాస్ రాజ్, రిటైర్డ్ ఐఏఎస్ రజత్ కుమార్‌లు కమిషన్ ఎదుట హాజరయ్యారు.

ప్రాజెక్టు నిర్మాణానికి టెండర్లు పిలిచిన విధానం? ఎన్ని టెండర్లు వచ్చాయి? ఎన్ని కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి? ఏ ప్రాతిపదికన టెండర్లు ఇచ్చారు? కాంట్రాక్టులు ఇచ్చాక మళ్లీ సబ్ కాంట్రాక్టర్లకు నిర్మాణ బాధ్యతలను అప్పగించాల్సిన అవసరమేంటి? తదితర అంశాలను ఈ ఉన్నతాధికారుల నుంచి రాబట్టాలని కమిషన్ భావిస్తోంది. ఇక ఆర్థిక శాఖ అధికారుల నుంచి ప్రాజెక్టు అంచనా వ్యయం ఎంత? ఆ తర్వాత అంచనావ్యయాలు ఎంతమేర పెరిగాయి, ఎందుకు పెంచాల్సి వచ్చింది, కాంట్రాక్ట్ సంస్థలకు ఎంత చెల్లించారు? సబ్ కాంట్రాక్ట్ సంస్థలకు చెల్లింపులు తదితర వివరాలను రాబట్టనుంది.

మరోవంక, బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ఛత్తీస్‌గఢ్ నుంచి జరిగిన విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణ వ్యవహారంపై విచారణ కోసం ఏర్పాటైన జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఇప్పటికే ఈ అంశంతో ముడిపడి ఉన్న, సంబంధం ఉన్న వాళ్లందరికీ నోటీసులు జారీచేసి, విచారించింది. అధికారులు, ఉద్యోగసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులనూ పిలిపించింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా నోటీసులు జారీ చేయగా, ఆయప కేసీఆర్ ససేమిరా అన్నారు. తానేంటి? విచారణకు హాజరు కావడమేంటి? అన్న రీతిలో స్పందించారు. కమిషన్ ఇచ్చిన గడువు ముగిసిన తర్వాత ఓ సుదీర్ఘ లేఖ రాస్తూ, విద్యుత్ కొనుగోళ్లపై వివరణ ఇస్తూనే, కమిషన్ ఉనికినే ప్రశ్నించారు. అసలు ఆ కమిషనే అవసరం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా తన సూచన మేరకు కమిషన్ విచారణ నుంచి తప్పుకోవాలని కూడా ఉచిత సలహా ఇచ్చారు. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను రద్దుచేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు కేసీఆర్ వాదనను తోసిపుచ్చింది.కమిషన్‌ను రద్దుకు ఆదేశాలు ఇవ్వబోమని కరాఖండిగా తేల్చి చెప్పింది. నిజనిర్ధారణకోసం విచారణ సాగిస్తున్న కమిషన్ ముందు హాజరైతే తప్పేంటని ప్రశ్నించింది. కానీ, కేసీఆర్ మాత్రం అంతటితో ఊరుకునేది లేదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి (పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి) ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు మెట్లెక్కారు. ఈ అంశంపై తాను జూన్ 24న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారిస్తోంది.

ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ విద్యుత్ సంస్థలు వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్ల, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపించి, ఆ నిర్ణయాల్లోని నిబద్ధతను తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 14న జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952 విద్యుత్ చట్టం 2003కి విరుద్ధమని దాన్ని రద్దుచేయాలని కేసీఆర్ ఈ పిటిషన్ దాఖలుచేశారు. విద్యుత్ కొనుగోళ్లపై వివాదం ఉంటే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు నియంత్రణ మండళ్లు తేల్చాలే తప్ప దానిపై విచారించే అధికారం కమిషన్‌కు లేదని కేసీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాము ఏ తప్పు చేయలేదని చెబుతూ.. జస్టిస్ నరసింహారెడ్డి తప్పుకోవాలని కోరుతూ 12 పేజీల లేఖ రాశారు కేసీఆర్. అయితే కేసీఆర్ తీరుపై కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. అక్రమాలు భయటపడతాయన్న భయంతోనే కేసీఆర్ ఇలా చేస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు. ఎలాంటి తప్పు చేయకపోతే విచారణ ఎదుర్కొవాలని సవాల్ విసిరారు. కానీ కేసీఆర్ ఎలాంటి పరిస్థితుల్లో కమిషన్ ముందుకు వెళ్లకూడదన్న పట్టుదలతో ఉన్నారు. విచారణకు హాజరై వివరణ ఇస్తే తన ప్రాభవం తగ్గిపోతుందన్న ఆలోచనలో ఉన్నారు.

వ్యాసకర్త : ఆర్థిక నిపుణులు



# ఉచిత ఇసుకపై రవాణా భారం

**ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తున్నా, రవాణా ఛార్జీలు పెంపు చిన్నపాటి గృహ యజమానులకు భారంగా మారింది. వర్షాకాలం కావడంతో వరదల వల్ల నదులు, వాగులు, కాలువల్లో ఇసుక తవ్వే అవకాశం లేకపోవడంతో ఇప్పటికే డంప్ చేసిన ఇసుకకు భారీగా డిమాండ్ పెరిగింది. ఇసుక పరిమితం కావడం, డిమాండ్ అధికంగా ఉండటంతో ఇసుక లభ్యత కష్టం అయిపోయింది. రీచ్‌ల వద్ద ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నా, రవాణా ఖర్చులు మాత్రం భారంగా మారాయి. లారీలు, ట్రాక్టర్లు ఉన్న కొందరు యజమానులు తమ బంధువుల ఆధార్ కార్డులు తీసుకుని లోడింగ్ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వానికి నగదు చెల్లింపులు చేసి ఇసుకను అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చిన్న చిన్న ఇళ్లు కట్టుకుందామనుకునేవారు అధిక ధరలకు కొనలేకపోతున్నారు. ఈ సమస్యకు ప్రభుత్వమే పరిష్కారం చూపాలి. గత ప్రభుత్వ హయాంలోనూ, ఇప్పుడూ ఇసుకను తోలేది ఈ లారీలు, ట్రాక్టర్లే. ఇసుకను బ్లాక్‌మార్కెట్‌లో అమ్మేందుకు ప్రోత్సహించింది వైసీపీ ప్రభుత్వమే. ప్రభుత్వం ఇసుకను అధిక ధరలకు అమ్మితే వాహనాల యజమానులు కూడా కలసి రవాణా ఛార్జీలు పెంచేశారు. ఇప్పుడు అదే జరుగుతోంది. ఉచితంగా ఇసుకను సరఫరా చేసే ప్రభుత్వం రవాణా ఛార్జీలపై కూడా నియంత్రణ విధించాలి. అలాగే ఇసుక అక్రమంగా రవాణా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఇసుక లభ్యత జరిగే సీజన్‌ను బట్టి స్టాక్ పాయింట్ల వద్ద టన్ను ఇసుక రూ.675 నుంచి రూ.800 తీసుకున్నారు. దీనికి అదనంగా స్టాక్ పాయింట్లవద్ద సిబ్బంది, అధికారులకు లంచాలు ఇవ్వాల్సివచ్చేది. వెరసి టన్నుకు రూ. వెయ్యి ఖర్చయ్యేది. నాలుగున్నర టన్నుల నుంచి 5 టన్నుల పట్టే ట్రాక్టరు ఇసుకకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చయ్యేది. దీనికి రవాణా ఖర్చులు అదనం. వర్షాకాలం డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు రూ.10 వేలకు తక్కువకు దొరికేది కాదు. 6 చక్రాలుండే లారీలో పది టన్నులు ఇసుకను కూడా ఇలాగే డిమాండ్‌ను బట్టి రూ. 15 వేల నుంచి రూ. 25 వేల వరకు అమ్మారు. 10 చక్రాలుండే లారీలో 18 నుంచి 20 టన్నులు పట్టే ఇసుకను రూ. 35 వేల నుంచి రూ.50 వేల వరకు అమ్మారు. అసలు వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చాక కొత్త ఇసుక విధానం అమలు చేస్తామని చెప్పి జూన్ నుంచి ఇసుకను అందకుండా చేసింది. నాలుగైదు నెలలకు ఇసుక విధానం ప్రకటించినా తర్వాత వర్షాకాలం వచ్చింది. 2020 ఫిబ్రవరి వరకు వరదలు కొనసాగుతూనే ఉన్నాయి. దాంతో పది నెలల పాటు ఇసుక లభ్యత కష్టమైపోయింది. దీనిని అసరాగా తీసుకుని వైసీపీ ఎమ్మెల్యేలు, నాయకులు ఇసుకను బ్లాక్ మార్కెట్‌లో రెట్టింపు ధరలకు అమ్మారు. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం మరల నాలుగుసార్లు ఇసుక విధానం మార్చింది. చివరికి జేపీ వెంచర్స్ అనే కాంట్రాక్టరుకు అప్పగించింది.

వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్లు ఇసుకకు కొరత ఏర్పడటంతో భవన నిర్మాణాలు జరగలేదు. ఈ రంగంపై అధారపడిన 20 రకాల కార్మికులు ఉపాధి కోల్పోయారు.

**కూటమి సర్కారు హామీ**

ఇసుక లభ్యత సమస్యను గుర్తించిన కూటమి ఇసుకను ఉచితంగా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఎన్నికల్లో గెలిచాక ఈ హామీని అమలు చేసేందుకు కూటమి సర్కారు మధ్యంతర ఇసుక విధానాన్ని ప్రకటిస్తూ జీవో నం.43ను జారీ చేసింది. దీంతో ఉచిత ఇసుక విధానం అమల్లోకి వచ్చింది. అయితే ఇది పూర్తిస్థాయి విధానం కాదు. త్వరలో సమగ్ర విధానం రానుంది. వర్షాకాలం రావడంతో కొత్తగా రీచ్‌లలో తవ్వకాలు జరిపే అవకాశం లేదు. వరదలు ఆగేవరకు భవన నిర్మాణాలకు ఆటకం ఏర్పడరాదని భావించిన ప్రభుత్వం రీచ్‌లలో నిల్వ ఉన్న 48 లక్షల టన్నుల ఇసుకను పంపిణీ చేయాలని నిర్ణయిం చింది. ఈ మేరకు జూలై 9 నుంచి ఇసుకను ఉచిత పంపిణీ ప్రారంభించింది. ప్రైవేటు అమ్మకాలు, అడ్డగోలు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాను చట్టబద్ధంగా అరికట్టేలా మార్గదర్శకాలు ఇచ్చారు. ఉచిత ఇసుక విధానం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో గత సర్కారు తీసుకొచ్చిన 2019, 2021 ఇసుక విధానాలను ప్రభుత్వం ఉపసంహరించింది. దీని ప్రకారం ఇసుక అమ్మకాల కాంట్రాక్టు రద్దయింది. అలాగే, 18 జిల్లాల్లో ప్రతిమ ఇన్‌ఫ్రా, ఎనిమిది జిల్లాల పరిధిలో జీసీకేసీ కంపెనీలతో గనుల శాఖ అప్పట్లో కుదుర్చుకున్న ఇసుక తవ్వకాలు, అమ్మకం కాంట్రాక్ట్ కూడా రద్దయిపోయింది. అయితే, ఆ ఒప్పందం నుంచి తామే స్వచ్ఛందంగా వైదొలగుతామని ఆ రెండు కంపెనీల ప్రతినిధులు– గనుల శాఖ డైరెక్టర్‌ను కలిసి లిఖితపూర్వక నివేదిక ఇచ్చారు. వాటి నియంత్రణలో ఉన్న ఇసుక డంప్‌లను, స్టోరేజీ యూనిట్లను రెవెన్యూ అధికారుల సమక్షంలో గనుల శాఖ స్వాధీనం చేసుకుంది.

**ఇసుక ఉచితమే కాని...**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తోంది. ఇసుకను వాహనాల్లో లోడింగ్ చేయడానికి, ఇంటి వద్దకు రవాణా చేసుకోడానికి అయ్యే ఖర్చును వినియోగదారులే భరించాలి. రీచ్‌ల వద్ద టన్ను ఇసుక లోడింగ్‌కు రాజమండ్రిలో రూ.270 వసూలు చేస్తున్నారు. ఇసుక తవ్వకం, లోడింగ్ రూ.30, రీలోడింగ్‌కు రూ.30, సీనరేజీ రూ.66, జీఎస్టీ 18 శాతం, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) రూ.19.68, మెరిట్(ఖనిజాన్వేషణ నిధి) 2 శాతం, ర్యాంపు నుంచి స్టాక్ పాయింట్‌కు రవాణా చార్జీలు కలిపి మొత్తం టన్ను ఇసుక ధర రూ.270గా నిర్ణయించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రూ.290 ఛార్జి చేస్తున్నారు. ట్రాక్టరుకు నాలుగున్నర టన్నులంటే రూ.1,300 వరకు అవుతుంది. ప్రస్తుతం కంచిక చర్లలో ట్రాక్టరు ఇసుక రూ.2 వేల నుంచి రూ.2500

## టీఎస్. భూషణ్

(యార్డు నుంచి రవాణా కలుపుకుని) పడుతోంది. అంటే రూ.700 నుంచి రూ.1,200 వరకు మాత్రమే దూరాన్ని బట్టి రవాణాకు ఖర్చవుతుంది.

**స్టాక్ పాయింట్ల వాహనాల బారులు**

రాష్ట్రంలోని అన్ని ఇసుక స్టాక్ యార్డుల వద్ద ఇసుక కూపన్ల కోసం వినియోగదారులు బారులుతీరారు. ఇసుక కోసం వచ్చిన వారికి అధికారులు ముందుగా కూపన్ల పంపిణీ చేపట్టారు. టన్ను రూ.270 నుంచి రూ.290లకే ఇసుక లోడింగ్ చేస్తుండటంతో వినియోగదారులు పోటెత్తారు. దీంతో స్టాక్ యార్డు వద్ద భారీ క్యూ దర్శనమిస్తోంది.

రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, నిడదవోలు, కడియపులంక, వేమగిరి, కాతేరు, కాకినాడ జిల్లా కరప మండలం ఉప్పలంక, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, కపిలేశ్వరపురం, తాతపూడి,ఎన్‌టిఆర్ విజయవాడ జిల్లాలో గొల్లపూడి, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ, కృష్ణా జిల్లా అప్పారావుపేట, లంకపల్లి, తోట్లవల్లూరు, నెల్లూరు జిల్లా పల్లిపాడు, నెల్లూరు జిల్లాలో కడనూతల, నరసింహపురం, వెంకటాచలం, మర్రిపాడు, నెల్లూరుపాళెం, సంగం, అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం జుంజురంపల్లి సమీపంలో వేదావతి హగరి నది వద్ద, శ్రీసత్యసాయి జిల్లాలో, పెనుకొండ, చిత్తూరు మండలం దిగువ మాసపల్లి, గంగవరం మండలం బైరెడ్డిపల్లి క్రాస్ రోడు, కర్నూలు జిల్లా కౌతాళం మండలం గుడికంబాళి, పల్నాడు జిల్లా కొండమోడు, వినుకొండ, తాళ్లాయపాలెం, వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని రీచ్‌లకు ప్రాంతాల నుంచి లారీలు, టిప్పర్లు క్యూలు కట్టాయి. జాతీయ రహదారిపై రెండు వైపులా వాహనాలు బారులు తీరాయి. అయిదురోజుల నుంచి అర్ధరాత్రి నుంచి స్టాక్ యార్డు వద్ద లారీలు, టిప్పర్లు వందల సంఖ్యలో వేచి ఉంటున్నాయి.

**వాహన యజమానుల సిండికేట్**

ఒకపక్క ఇసుక ఉచితంగా లభిస్తున్నా రవాణా ఖర్చు మాత్రం పెరిగిపోయిందని, నాలుగున్నర టన్నుల ఇసుకను ట్రాక్టరులో 30 కి.మీ.దూరానికి తీసుకువచ్చేందుకు రూ.5 వేలు వసూలు చేస్తున్నట్లు కొందరు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే యార్డు వద్ద ఇసుక కోసం క్యూలో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నందున రవాణాకు కిరాయి ఎక్కువ తీసుకుంటున్నామని వాహనాల యజమానులు చెబుతున్నారు.

ఇదిలాఉంటే, పలు స్టాకు యార్డుల్లో ఇసుక మాయమైపోయిందని ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సమయంలో యార్డుల వద్ద పెద్దగా నిఘా లేకపోవటంతో మే నెల ప్రారంభంలో అక్రమార్కుల కళ్లు స్టాక్ యార్డులపై పడ్డాయి. ఎలాంటి అనుమతులూ లేకుండానే జేసీబీలతో లారీలకు, ట్రాక్టర్లకు లోడింగ్ చేసి, ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి. పోలింగ్ ముగిసిన తర్వాత కూడా ఇసుక లూటీ జరుగుతూనే ఉందంటున్నారు. బాపట్లలో మాజీ ఎంపీ నందిగం సురేష్ సోదరుడు ప్రభుదాస్ ఇసుకను అక్రమ తరలింపును ఇంకా కొనసాగించడంతో స్థానికుల అడ్డుకున్నారు. అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. కొన్ని చోట్ల కూటమి ఎమ్మెల్యేలు కూడా ఇసుకను మాయం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

మరోవంక, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ప్రభుత్వం కొరడా ఝుళిపించబోతోంది. దీనికోసం భారీగా పెనాల్టీలను విధించేందుకు సిద్ధమైంది. వే బిల్లులు లేకుండా ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తూ వాహనాలు పట్టుబడితే అధికారులు భారీగా పెనాల్టీలు విధించనున్నారు. మొదటిసారి రూ.పది వేలు, రెండోసారి పట్టుబడితే రూ.10,001 నుంచి రూ.20 వేల వరకు, పది టైర్ల లారీకి రూ.25 వేలు, రెండోసారి పట్టుబడితే రూ.25,001 నుంచి రూ.50 వేల వరకు, పది టైర్లు పైబడిన లారీలకు, యంత్రాలకు మొదటిసారి రూ.50 వేలు, రెండోసారి పట్టుబడితే రూ. 50,001 నుంచి రూ.లక్ష వరకు పెనాల్టీ విధించనున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

**వార్తా విశేషాలు**

## అనంతపురంలో విద్యాభారతి సమావేశాలు

**అనంతపురం జిల్లా :** స్పష్టమైన యోజన, చర్చలతోనే మెరుగైన ఫలితాలు వస్తాయని విద్యాభారతి అఖిల భారతీయ ప్రచార ప్రభారీ లింగం సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. అందుకే విద్యాభారతి ఏటా యోజన చేపట్టేందుకు వర్షారంభ సమావేశాలు నిర్వహిస్తుందని వివరించారు. అనంతపురంలోని అంబేద్కర్ భవన్లో జూలై 13, 14 తేదీలలో జరిగాయి. ముఖ్య అతిథి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభారతి దేశవ్యాప్తంగా సమగ్రమైన విద్యా వికాసం కోసం కృషి చేస్తోందని, మొత్తం 28 అంశాల మీద పనిచేస్తుందని వివరించారు. కుటుంబ ప్రబోధన,





సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, నాగరిక కర్తవ్యబోధ, స్వ. భావన అనే పంచకర్తవ్యముల గురించి చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభారతికి అనుబంధంగా ఉన్న అన్ని సమితుల నుంచి ప్రధాన ఆచార్యులు, పాఠశాల కమిటీల ప్రబంధకులు, సమితి స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 350కు పైగా ప్రతినిధులు వచ్చే విద్యా సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాల పై చర్చించారు. విద్యా సామాజిక చైతన్యం అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.

ఉద్ఘాటన సమయంలో అతిథిగా విచ్చేసిన కల్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యాభారతి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు, ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు అధ్యక్షతన రెండు రోజుల సమావేశాలు జరిగాయి. పాఠ్యప్రణాళిక, విస్తరణతో పాటుగా వివిధ ఆయామ్‌లకు సంబంధించిన ప్రగతిని సమీక్షించారు. రాయలసీమ సమితి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, విద్యాభారతి ప్రాంత కార్యదర్శి ప్రతాప్ సింహ శాస్త్రి, సంఘటన మంత్రి కన్నా భాస్కర్, శైక్షణిక్ ప్రముఖ్‌లు పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ్ వేణుగోపాల్ నాయుడు ప్రతినిధులకు మార్గదర్శనం చేశారు. సమారోప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు, ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ విద్యా సంబంధిత విషయాల మీద సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్. ఎ. కురి, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ అనంత రాముడు తదితరులు పాల్గొన్నారు. ★




**భాగ్యనగర్ :** చిక్కడపల్లి, సూర్యనగర్‌బస్తీ వీరభద్ర సంఘం కమ్యూనిటీ హాల్లో జూలై10న 'ఆరోగ్యభారతి' హనుమాన్‌చాలీసా పారాయణం చేసే బాలబాలికల తల్లులకు 90మంది వరకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఆరోగ్యభారతి తెలంగాణ ప్రాంత కోశాధికారి రామ్‌చందర్, స్థాయీ సంఘ సభ్యుడు ఉదయ్ భాగవత్, సామాజిక సమరసత బర్కత్‌పురా భాగ్ సంయోజక్ హర్షవర్ధన్ గౌడ్, ఆరోగ్యభారతి బర్కత్‌పురా భాగ్ అధ్యక్షులు భరత్‌భూషణ్ పాల్గొన్నారు.




32

# వాలి వధ
# నియంతృత్వ పాలనకు కాలం చెల్లింది

**మన జేశు డొక మాని మాటున నుండి వెస నమోఘాస్త్రంబు వింట సంధించి యసమాన బలశాలి యగు వాలినేసె.**

శ్రీరాముడు అరణ్యంలో లక్ష్మణుడితో కలిసి తిరుగుతున్నాడు. గత 10, 12 సంవత్సరాలుగా రాముని కార్యరంగం వనవాసీ క్షేత్రమే. వనవాసులయిన గిరిజనులు, హరిజనులు అందరూ రామునికి ఆప్తులే, బంధువులే. పక్షులు, జంతువులు కూడా రాముని ఆత్మీయతకు పాత్రులే. జటాయువును తండ్రిలాగా గౌరవించాడు రాముడు. జటాయువు కూడా రాముని కోసం ప్రాణాలర్పించాడు. రావణునితో పోరుకు తలపడ్డాడు. సీత జాడ రామునికి చెప్పి మరీ కన్ను మూశాడు.

పక్షులతో రాముడికి ఇంతటి ఏకాత్మత, ఇటువంటి వానికి మనుషుల్లో ఉచ్చనీచభావాలు ఏం తెలుస్తాయి? వీడు స్పృశ్యుడు, వీడు అస్పృశ్యుడు అనేది రాముడికి లేదు. రామునికి గుహుడు పరమ మిత్రుడు. సోదరతుల్యుడు. భరతుడితో సమానం. గుహుని ఇంట దిగాడు. గుహుని సహపంక్తిని కూర్చుని భుజించాడు. శబరి సంగతి సరే సరి. శబరి ఆటవిక స్త్రీ. పట్టణవాసుల పోకడలు, మర్యాదలు తెలియవు. రాముడంటే ఆమెకు వల్లమాలిన భక్తి. ఆ భక్తికి అవధులు లేవు. ఆమె ఇంటిలో విందు రామునికి. ఆమె కొరికి రుచి చూసి బాగున్న పండ్లే ఏరి రాముని ముందర పెట్టింది. అతిథికి పెట్టేవి బాగుండొద్దూ? అమృతోపమానంగా ఉన్నాయి ఆ పండ్లు రామునికి.

ఒకటుంది. కబంధుడు లాంటి రాక్షసులను మాత్రం క్షమించడు రాముడు. కబంధుడొక పెద్ద సోషలిస్టు. కబంధ హస్తాలు చాలా పొడుగు. అడవిలో వాటి కడ్డం లేదు. వానిలో ఒక చేత్తో అందిన ప్రతిదీ స్వంతం చేసుకుంటాడు కబంధుడు. ఇది ఉత్పత్తి. రెండోచేత్తో స్వాహా చేస్తాడు. ఇది వినిమయం. ఉత్పత్తి వినిమయాలు రెండూ తన అధీనంలోనే ఉంటాయి అంటాడు కబంధుడు. సోషలిస్టు సిద్ధాంతం ఇదేగా. ఆ కబంధుని రెండు చేతులూ నరికి వేశారు రామలక్ష్మణులు. ఆ ప్రాంతంలో స్వేచ్ఛా వాయువులు మళ్లీ వీచాయి. రాముడిది సమాజవాద దృష్టి కాదు సామాజిక దృష్టి.

సీతా వియోగ దుఃఖ భారంతో కకావికలై పోయింది రాముని హృదయం. ఇట్టి సమయంలో కిష్కింధలో సుగ్రీవుని మైత్రి లభించింది. చెట్టుచాటున ఉండి వాలిని ఒకే బాణంతో చంపాడు రాముడు. రామబాణ హతుడైన వాలి రాముణ్ణి నిందించాడు. తప్పు బట్టాడు. "నీవు ధర్మాత్ముడవని చెప్పుకుంటావు కదా! ధర్మరక్షణ తత్పరుడవని అంటావు కదా! ఈ పనేమిటి? దొంగచాటుగా కొట్టటమేమిటి? ధైర్యం ఉంటే ఎదురుగా రావాలి. ఎందుకీ చాటుమాటు పనులు? రహస్య కార్యక్రమాలు? న్యాయవిరుద్ధమైన పనులు? పైగా నీకూ నాకూ ప్రత్యక్ష విరోధం ఏముంది? మాది అన్నదమ్ముల తగాదా. మా రాజ్యానికి సంబంధించిన విషయం. నీకీ రాజకీయాలు ఎందుకు? నీ రాజ్యమే నీకు అక్కర లేక పోయెనే? నా ఊసెందుకు? మేమూ మేమూ చూసుకుంటాముగా? రాజకీయాలు అక్కరలేని వాడివి ఈ సుగ్రీవుని చాటున ఎందుకు? పరోక్ష రాజకీయాలు ఎందుకు? ఏమయ్యా రామా! ఆ వచ్చేదే నీవు నా వద్దకే రావచ్చుగా. నీకెంతో మేలు చేసేవాణ్ణి" ఇదీ వాలి ఏడుపు.

వాలి చేసిన పని ఏమిటి? రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నాడు. తమ్ముడైన సుగ్రీవుని భార్యను చెరబట్టాడు. సుగ్రీవుడి మీద చేయిచేసుకున్నాడు. కేసులు బనాయించాడు. గృహ నిర్బంధంలో ఉంచాడు. సుగ్రీవుడు రుష్యమూక పర్వతం మీద మీసా డిటెన్యూ. వానర రాజ్యంలో వాలి చెప్పిందే వేదం. అంతకు ముందున్న శాసనాలు శాసనాలు కాదు. అన్నీ కొత్తవి. ఆర్డినెన్సులు పైన ఆర్డినెన్సులు, రాజ్యాంగ సవరణలు, ఇక ఎవరు ఎదిరించగలరు వాలిని? సుగ్రీవుడినే కాళ్లు చేతులు కట్టిపడేశాడే? మిగతావారి సంగతి ఏమిటి? అంతా అల్లకల్లోలం; ఆపత్కాలం; అత్యవసర పరిస్థితి అప్పుడు అపద్ధర్మమే శరణ్యం.

**వైశంపాయన, జాగృతి 28.11.1981**

ఆధ్యాత్మికం

మన రుషులు

# హరిహర భక్తనిధి మార్కండేయ



**శి**వభక్తులను గురించి విన్నంతనే స్ఫురించే పేరు మార్కండేయుడు. ఆయన భృగుమహర్షి ముని మనమడు (మృకండ మహర్షి కుమారుడు). హరి హరుల గురించి ఘోర తపస్సు చేసిన మృకండుడికి వారిరువురు ప్రత్యక్షమై 'దీర్ఘాయుష్కుడైన సామాన్యుడు పుత్రుడు కావాలా? లేక అల్పాయుష్కుడైన (పదహారేళ్లు) గుణవంతుడు కావాలా? అన్న ప్రశ్నకు మృకండు దంపతులు రెండవ అవకాశాన్నే ఎంచుకున్నారు. వారి వర ప్రసాది మార్కండేయుడు అతి చిన్న వయసు లోనే సకల శాస్త్రాలనూ ఔపోసన పట్టాడు. వ్యక్తిత్వంలోనూ తనకు సాటి లేదనిపించు కున్నాడు. అయితే కుమారుడి ఆయుష్షు విషయంలో మృకండుడు కలత చెందుతూనే ఉన్నాడు. అది గమనించిన మార్కండేయుడు, 'ఎంతో శ్రమకు ఓర్చి నా భౌతికదేహానికి కారకు లయ్యారు. శివుడి గురించి తపస్సుచేసి మృత్యువు జయిస్తాను' అంటూ తపస్సుకు వెళ్లాడు. మృత్యుగడువు దగ్గరవుతున్న కొద్దీ ఆయన తపస్సు తీవ్రత పెరగసాగింది. ఆయన ప్రాణాలు పట్టుకు పోవడం యమభటులకు సాధ్యం కాక పోవడంతో సాక్షాత్తు యముడే తరలి వచ్చాడు. మార్కం డేయుడు, తనను కాపాడాలని వేడుకుంటూ శివలింగాన్ని గట్టిగా ఆలింగనం చేసుకున్నాడు.

# భీమసేనుడి "సత్యాగ్రహం"?!

32




మాయాద్యూతంలో ధర్మరాజు తమ్ముల నందరినీ ఓడిపోయినాడు. తనను కూడా ఓడిపోయి నాడు. తరువాత ఇక పందెం వేయటానికి ఏముంది? "ఇక నా దగ్గర ఏమీ లేదు" అని చెప్పాడు. "ఇంకా ద్రౌపది మిగిలి ఉందయ్యా మహానుభావా! ఆమెను ఒడ్డు" అన్నాడు శకుని. ఆమెను కూడా పణంగా పెట్టి ఓడిపోయినాడు. ద్రౌపదిని తీసికొని రమ్మని దుర్యోధనుడు విదురునితో చెప్పాడు. విదురుడు వెళ్లనన్నాడు. ధర్మరాజుకు ద్రౌపదిని ఒడ్డటానికి అధికారం లేదని చెప్పాడు. ప్రాతికామిని పంపించాడు. దుర్యోధనుడు. "ధర్మరాజు తన్నోడి నన్నోడెనా నన్నోడి తన్నోడెనా?" తెలుసుకొనిరా పొమ్మని వాడితో చెప్పింది ద్రౌపది. "ముందు ఆమె ఇక్కడకు రావాలి" అని దుర్యోధనుడు ప్రాతికామితో చెప్పి మళ్లీ పంపాడు. సంగతి అర్థమయిన ధర్మరాజు కూడా ద్రౌపదికి కబురు పంపాడు. "సభకు వచ్చి ధృతరాష్ట్రుడి ఎదుట నిలవటం మంచిది" అని ద్రౌపదికి సమ్మతమైన దూతతో చెప్పి పంపాడు. ఆమె ఏకవస్త్రగా ఉన్నదని తెలిసి కూడా.

ద్రౌపదికి మహా క్రోధం వచ్చింది, ఆమెను చూసి ప్రాతికామి వణికిపోయాడు. దుర్యోధనుడు అప్పుడు దుశ్శాసనుణ్ణి పంపాడు. "ఏక వస్త్ర అయినా సరే విగత వస్త్ర అయినా సరే తీసుకొని రా" అని ఆజ్ఞ ఇచ్చాడు. దుశ్శాసనుడు ద్రౌపదిని "జుట్టుపట్టుకొని ఈడ్చి తెచ్చాడు. రాజసూయ యాగంలో మంత్ర పూతములయిన జలములచేత అభిషిక్తమయిన కేశములు ద్రౌపదివి. అయితే ఏం? అట్టి సుదీర్ఘమైన కేశాలను పట్టుకొని "దాసి, దాసి" అని సంబోధించి అవమానించాడు. ద్రౌపది వలవల ఏడుస్తూ సభలో నిల్చుంది. చీర సగము జారిపోయింది. జుట్టు చెదరిపోయింది. సిగ్గుతో ఏమి చేయటానికి తోచక పెద్దలను బ్రతిమిలాడు కుంటున్నది. "మీరయినా ధర్మం చెప్పండి" అని.

కానీ ఆమె మొర ఎవరాలకిస్తారు? పైపెచ్చు దుశ్శాసనుడు ఆమె ధరించిన చీరను కూడా లాగివేసేందుకు ప్రయత్నించాడు. దుర్యోధనుడు తమ ఎడమ తొడపై ఉన్న గుడ్డను తొలగించి ద్రౌపది చూస్తూ ఉండగా భీముని తిరస్కరిస్తున్నట్లుగా తొడ చరిచాడు. దుశ్శాసనుడు ద్రౌపదిని చూసి "గోవు" "గోవు" అని పరిహసించాడు. "పాండవులు అఫలులు, షండతిలలు. వారితో నీకేమి పని? కౌరవులలో ఎవరినైనా వరించు" అని చెప్పాడు.

భీముడికి క్రోధం ఆగలేదు. "ధనాన్ని ఓడి పోయావు. నాకు కోపం లేదు. మమ్ములను ఓడి పోయావు. అయినా కోపంలేదు. కానీ ద్రౌపదిని కూడా ఫణంగా పెట్టి ఓడిపోతావా? ఛీ ఇంత ఘోరమా? ఎంత సిగ్గుచేటు. సహదేవా! ఏదీ తీసుకురా అగ్నిని, ఈ ధర్మరాజు చేతులు కాల్చివేస్తాను" నిప్పులుగక్కాడు. అర్జునుడు మందలించగా శాంతించాడు. కాని క్రోధాగ్ని మళ్లీ ప్రజ్వరిల్లింది. ఆ జ్వాల ఇప్పుడు కౌరవులవైపు మళ్లింది. "ఓరీ దుశ్శాసనా! ఎంత పని చేయతల పెట్టావు? ఎన్ని గుండెలురా నీకు? నీ గుండెలు చీల్చి ఆ వేడి రక్తాన్ని తాగు తానురా! అప్పుడు కాని నా కోపమాగదు. అరే దుర్యోధ నాధమా! తొడను చూపించావు కదూ పాండవ పట్టమహిషికి నిండుసభలో. ఆ తొడను నా గదతో విరగగొట్టకపోతే నా పేరు భీముడు కాదు" ఇలా భీమసేనుడు నిండుసభలో ప్రతిజ్ఞలు చేస్తున్నాడు. గర్జిస్తున్నాడు. ప్రళయ తాండవం చేస్తున్నాడు.

ధర్మరాజు ఇదంతా చూశాడు. కనుసైగతోనే తమ్ముణ్ణి వారించాడు. భీముడు ఎంత క్రోధంలో ఉన్నా ధర్మరాజు ఆజ్ఞాబద్ధుడు. అన్న గీసిన గీత దాటలేదు. "మా పుణ్యాలకు, మా తపస్సులకు, మా ప్రాణాలకు ధర్మరాజే ఈశ్వరుడు" అని చెప్పాడు. దుర్యోధనుడికి ఆ క్షణంలో ఇది ఒక వీలు. లేకపోతే ఏమై పోయేవాడో? "పాండవులందరిపైన ధర్మరాజుకు అధికారం ఉందా లేదా? భీమార్జునులను అడగండి ముందు" అని దుర్యోధనుడు సభలో అన్నాడు. అంతకుముందు యుధిష్ఠిరుని బాహువులను దహించివేస్తానని నిప్పులు గక్కిన భీముడు "మా మీద ధర్మరాజుకు అధికారం లేదనే మాట మేము సహించం" అన్నాడు.

భీముడికి కోపం వచ్చిన మాట వాస్తవమే. ఒళ్లు తెలియని కోపం వచ్చింది. దుర్యోధనుణ్ణి, దుశ్శాసనుణ్ణి సమస్త కౌరవ జాతిని క్షణంలో మసి చేసేవాడు కూడా.

–వైశంపాయన,
'జాగృతి' 14-08-1982

కాలుడు విసిరిన పాశం అతనితో పాటు శివలింగానికి తగలగానే శివుడు కాలరుద్రుడై బయటకు ఉరికాడు. తన మీద, తన భక్తుని మీద పాశ ప్రయోగమా?అని ఆగ్రహించి యముడిని ఒక్కపెట్టున సంహరించాడు. ఆ సందర్భంలోనే శివునికి 'కాలాంతకుడు' అనే విశేషణం చేరింది. యుముడే లేకపోతే లోకంలో జననమరణాల జీవనచక్రం ముందుకు సాగేదెలా? అన్న దేవతల ప్రార్థన మేరకు శివుడు శాంతించి యముడిని పునరుజ్జీవితుడిని చేశాడని కథనం. అలా లోకంలో 'మార్కండే యాయుష్య' అనే దీవెన పుట్టింది. ఈ ఘట్టం తమిళనాడు లోని 'తిరుక్క డయూర్' అనే ప్రాంతంలో జరిగిందని విశ్వాసం. అందుకే కార్తికమాసంలో అక్కడి ఆలయంలో విశేష పూజలు జరుగుతాయి. నూరేళ్లు వర్షాలు పడి భూగోళం జల మయం, లోకం అంధకార బంధుర మైంది. ఆ సయయంలో వటపత్రంపై పరుండిన బాలుడిని (శ్రీ మహా విష్ణువు) దర్శించాడు మార్కం డేయుడు. శ్రీహరి గురించి పదివేల ఏళ్లు తపస్సు చేసి 'నీ దివ్య నామస్మరణతో చిర కాలం జీవించేలా అనుగ్రహించు' అని ప్రార్థించి చిరంజీవిత్వ వరం పొందాడు. ఆయన పూర్వ కల్పాన్ని చూచినవాడు కనుక, కాలజ్ఞానం అవగాహనకోసం ఆయననే సంప్రదించేవారట. అష్టాదశపురాణాలలో ఆయన రాసినది (మార్కండేయ పురాణం) ఒకటి. ఇది జ్ఞాన పక్షులు చెప్పే కథలతో ఆసక్తిరంగా ఇంపుగా ఉంటుంది. శివకేశవుల లీలలే కాకుండా దేవీమాహాత్మ్యం కూడా వర్ణితమైంది.

–రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**Desires of the body bring only momentary satisfaction and endless misery**

శాశ్వతమ్మునైన సౌఖ్యమ్ము వలెనన్న
క్షణికసుఖముపైన మనసు వద్దు
కోర్కెలన్ని నీకు కొనితెచ్చు బాధలు
వినుడి స్వామి సద్వివేకవాణి!!





బండిరాజుల శంకర్

ఓదార్పు పొందినట్లుగా కళ్లు తుడుచుకుంటూ, "ఆ బిడ్డ భూమి మీదికి రావటానికి ఇంకెన్ని నెలలు పడతాయి" అడిగింది కుంతల.

"ఇంకా చాల సమయముంది. అప్పటివరకూ లాలిపాటలు నేర్చుకో కుంతలా! ఇప్పటికైనా సరే! ఆడపిల్లయినా కంటానంటే నీకూ మరోసారి ప్రయత్నిస్తాను. అప్పుడు నీ బిడ్డను నువ్వే మోసి కనొచ్చు. ఆలోచించుకో!" వివరించింది వరద.

ఈసారి దుష్యంత్ మాట్లాడాడు.

భార్య భుజం మీద చెయ్యి వేస్తూ "నాకు పిల్లలు లేరు అన్న బాధకన్నా, కుంతల మూగగా అనుభవించే దుఃఖం చూడలేకపోతున్నాను. ఈసారి అమ్మను ఒప్పించే బాధ్యత నాది. ఇక నుంచి ప్రసవమయ్యే వరకూ, కుంతలను మీకప్పచెబుతున్నాను" ధైర్యంగా చెప్పాడు.

"హండ్రెడ్ పర్సెంట్!" నవ్వింది వరద.

"ష్యూర్!" మాట ఇచ్చాడు. వెలిగే కళ్లతో భర్త వంక చూసి, సేదదీరుతున్నట్లుగా అతని భుజంపై వాల్చుకుంది తలను.

క్షణం తరువాత అతడు సమాధానంగా చేయందించగా లేచింది.

* * *

ఉష, అనిరుద్ డాక్టర్ వరద వద్దకొచ్చారు. తమ సరోగేట్ మదర్ ఎలా ఉందో తెలుసుకోవటానికి! వరద వారిని కూర్చోమంది.

"అజ్ఞాతంలో ఉన్న, ఆ అదృశ్య మాతృమూర్తి ఎలా ఉంది డాక్టర్?" అడిగాడు అనిరుద్.

అతడి గొంతులో ఆమె పట్ల హేళన లేదు. కానీ, తాను పురుషుడినేనన్న గర్వం ధ్వనిస్తున్నది. అందుకే ఆ పరామర్శలో ఆసక్తిలేదు. నిరాసక్తిగా ఉంది.

గాలి వాటుకు పుప్పొడి రేణువులు ఎగిరిపోయో, ఏ పక్షి కాళ్లనంటో, ఎవరి తోటలోని చెట్టుకో ఫలపుష్పాలందించి, వికసించినట్లుగా, తన బిందువులన్నీ ఎక్కడికో వెళ్లి, ఎవరికో సంతానాన్నిస్తే, ఆ బిడ్డ మానసికంగా తనదవుతుందా? గుడ్డికన్నా మెల్ల మేలన్నట్లుగా, ఎవరినో దత్తత తీసుకునే బదులు, సరోగేట్ మదర్ ద్వారా సంతానాన్ని పొందటం మంచిదే!

వాడి రక్తంలో తన బీజకణాలున్నాయన్నదే ఇక్కడ తృప్తిపడే విషయం అనుకుంటాడు అనిరుద్.






"ఆరోగ్యంగానే ఉంది. కదలికలు కూడా మొదలయ్యాయి. నిన్న ఒక్కరోజు న్యూలీ బేబీ కదిలిందట. మానిటర్ చూస్తుంటే తెలుస్తోంది" చెప్పింది వరద.

"ఎంతదృష్టం ఆవిడది" అంటూ తలెత్తింది ఉష.



ఆ కళ్లు, ఏ సప్త సముద్రాల కావల నిలిచిన కల్పవృక్షాన్నో చూస్తున్నట్లు ఉన్నాయి. పెద్ద సరస్సులో కదిలే నల్లకలువల్లాంటి కళ్లు నీళ్లతో నిండి ఉన్నాయి.

"రిలాక్స్, బీ రిలాక్స్ ఉషా!" అంది ఓదార్పుగా డాక్టర్ వరద. అనిరుద్ ముఖంలో విసుగు, అసహనం తొంగి చూశాయి. "ఉషా! ఏం చెప్పాను? ఏడవొద్దు. మనలాంటి దంపతులు చాలామంది ఇప్పుడు ఎదుర్కుంటున్న సమస్యే ఇది. నేను కాసేపు బయట రిలాక్సవుతాను. డాక్టర్, మీ చెక్, రిసిప్టు రిసెప్షన్‌లో కట్టేశాను" అంటు లక్ష రూపాయల చెక్ రిసిప్టు చూపించాడు.

వరద దాన్ని తీసుకుని సరోగేట్ మదర్ సంతకం చేసిన అగ్రిమెంట్ పేపర్లిచ్చింది. అనిరుద్ బైటకు వెళ్లగానే ఉష ఒక్కసారిగా లేచి కళ్లు తుడుచుకుంటూ "ఆవిడ ఎలా ఉందని నేను అడగను డాక్టర్! ఎలా ఉన్నా అమ్మగా నేనా అనుభూతుల్ని పొందలేను కదా?

"అదే... నా గర్భంలోనే పెరిగితే, ఆ స్పర్శ సుఖం, ఈ తొమ్మిదినెల్లు భరించేదాన్ని. రోజుకోసారయినా నా చిట్టిపాపాయిని స్పర్శించి చూసుకునేదాన్ని.

"ఆ ఒడ్డు నుంచి ఈ ఒడ్డుకు చూస్తూ, తల్లి అంటే అలా ఉండాలి అనుకోవటం తప్పితే, చదువుతున్నప్పుడు, ఉద్యోగం చేస్తున్న కాలంలో, అప్పుడప్పుడె ల్యాప్‌ట్యాప్‌ల ఆవిర్భావకాలంలో ఆ నెట్‌లో చదివితే తెలిసినవే.

"ఆ రేడియేషన్ వల్ల గర్భాలు నిలవటం లేదని, చాలామంది అమ్మాయిలకు అబార్షన్లు అవుతున్నాయని, చాలామంది దంపతులకు పిల్లలు కావటం లేదని ఆనాడే అనుకున్నాం.

"అప్పుడైనా జాగ్రత్త తీసుకోలేదు, ముందు జాగ్రత్తకోసం. పోతే పోనీ... నా ఎంజాయ్‌మెంట్‌లో ఓ మందు బిళ్లమింగే పని తప్పుతుందని సంతోషించాను. గర్భపు గోడలు పట్టుకుని, అమ్మ పేగు అనుబంధంగా ఎదగాలనుకునే పసిప్రాణిని, నిర్దాక్షిణ్యంగా తోసేశాను.

"అప్పుడు తెలియలేదు. నేను ఆడదాన్నయినా అమ్మను కాలేనని, దానికింత వ్యథాభరిత జీవితాన్ని గడపాల్సి వస్తుందని..." సన్నగా ఏడ్చేసింది ఉష.

"ఉషా! రిలాక్స్. నీవు ప్రతీసారీ ఇలా, నీ అస్తిత్వం కోల్పోయానని ఏడిస్తే నేనేమీ చేయలేను. పైగా ఈ ధోరణి అనిరుద్‌కు విసుగు పుట్టిస్తున్నది. ఆ విషయం స్పష్టంగా గమనించాను నేను.

"నీవు అంగీకరిస్తే, అమ్మగా రిస్కు తీసుకుంటానంటే, నీకు ఆర్థికంగా కూడా సమస్య లేదు కాబట్టి మరోసారి ప్రయత్నించి, నీ గర్భం ద్వారానే నీ బిడ్డ జన్మించేలా చేస్తాను.

"ముందు నీ గర్భసంచిలోని టిష్యూలకేమయినా, ఇన్‌ఫెక్షనుందేమో టెస్టు చేసి, ట్రీట్‌మెంట్ ప్రారంభిస్తాను. సంతాన సాఫల్య కేంద్రం పెట్టినప్పటి

గోపాలకృష్ణ

**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**



సంబరాజు లీల (లట్టుపల్లి)

నుంచి నేనింత రిస్కు ఎప్పుడూ తీసుకోలేదు.

"నిజానికింత రిస్క్ నాకవసరంలేదు. నా సంపాదన నాకెలాగు వస్తుంది. కానీ, ఓ తల్లిగా నీ దుఃఖం చూశాక, నాకే ఆ రిస్క్ చేద్దాం అనిపించింది. అన్నీ సరిగ్గా ఉన్నవారికి ఫలితాల్ని అందించటం గొప్పకాదు. మీలాంటివారి మీద చేసే ప్రయోగాల వల్ల నా నైపుణ్యం బైటపడటమే కాదు, మీకు నిజమైన ఆనందాన్ని అందించడం నాకున్న శ్రద్ధ ఏపాటిదో కూడా బైటపడుతుంది.

"నీవంగీకరించి రిసెప్షన్‌లో బిల్ చెల్లించి వస్తే, వచ్చే నెలనుంచే నీ కోసం ప్రయోగం ప్రారంభ మౌతుంది." ధైర్యంగా చెప్పింది వరద.

"నాకు నలభై నిండుతున్నాయి. అది... సాధ్యమా?" సంశయంగా ప్రశ్నించింది. "నీకా సందేహమక్కరలేదు. అయినా... సాధ్యం కావచ్చు, కాకపోవచ్చు. ప్రయత్నించటం మన పని. ఫలితమివ్వటం దేవుని దయ. అందుకే పని ప్రారంభించినపుడు ఫలితాలకెదురు చూడొద్దు. మా నానమ్మకు నలభై ఏడేండ్లప్పుడు, రుతుక్రమమే ఆగిపోయిందనుకున్నప్పుడు గర్భం నిలిచి, మా నాన్న పుట్టాడట. మా అమ్మ తండ్రి తాతయ్యకు, అరవై మూడేండ్ల వయసులో మా అమ్మ పుట్టిందట. చెప్పలేము" వివరించింది.



"నాకు నలభై నిండుతున్నాయి. అది... సాధ్యమా?" సంశయంగా ప్రశ్నించింది.

"నీకా సందేహమక్కరలేదు. అయినా... సాధ్యం కావచ్చు, కాకపోవచ్చు. ప్రయత్నించటం మన పని. ఫలితమివ్వటం దేవుని దయ. అందుకే పని ప్రారంభించినపుడు ఫలితాలకెదురు చూడొద్దు. మా నానమ్మకు నలభై ఏడేండ్లప్పుడు,రుతుక్రమమే ఆగిపోయిందనుకున్నప్పుడు గర్భం నిలిచి, మా నాన్న పుట్టాడట. మా అమ్మ తండ్రి తాతయ్యకు, అరవై మూడేండ్ల వయసులో మా అమ్మ పుట్టిందట. చెప్పలేము" వివరించింది.

"నేను అంగీకరిస్తున్నాను డాక్టర్! అనిరుద్ నొప్పించి, ఇప్పుడే బిల్ పే చేస్తాము. ప్రస్తుతం నేను, పీరియడ్స్ రెండో రోజులో ఉన్నాను. ఎప్పటి నుంచి ట్రీట్‌మెంట్‌కు రావాలి?" అడిగింది సంతోషంగా.

"పీరియడ్ ప్రారంభమయిన పన్నెండో, పదమూడో రోజు రావాలి. దానికన్నా ముందు, ఎలాంటి ఇన్‌ఫెక్షన్స్ లేకుండా యాంటి బయోటిక్స్ వాడాలి" అంటూ చకచకా మెడిసిన్స్ రాసిచ్చింది.

అనిరుద్ రాగానే ఉష అతనికి చెప్పి, ఫీజు కట్టేయమంది. అతడు రిసెప్షన్‌లో ఫీజు కట్టి వచ్చాడు.

"నమస్తే డాక్టర్! వస్తాను" ఉష ఆశగా చేతులు జోడించింది. ఈసారి ఆమె వదనంలో నిర్వేదం లేదు. ఆశాభావముంది.

"ఓకే, బై. గుడ్‌లక్" చెప్పింది వరద.

'ఆశ మనిషిని ఎలా బ్రతికిస్తుందో, నిరాశ అలా ముందుకు వెళ్లకుండా చంపుతుంది' అనుకుంది డాక్టర్ వరద.

* * *

కొడుకు వ్యాస్‌తో సత్యవతి విషయం చెప్పింది,

"వ్యాస్! ఆ అమ్మాయి ఎవరికి సరోగేట్ తల్లిగా వెళ్తుందో తెలియదు. ఎన్నో వందల సంతాన సాఫల్యకేంద్రాలున్నాయి. ఎందులో ఏం జరుగు తుందో తెలియనంత గోప్యంగా ఉంచుతున్నారు.

"ఒకవేళ... ఆ అమ్మాయి మన గాంధారి డొనేట్ చేసిన ఎగ్‌ను మోస్తున్నామ్మాయి అయితే, ఎంత బాగుండు" అంది కొడుకుతో.

"అమ్మా! ఎంత ఆశ! ఆశ మంచిదేగాని, దురాశ మంచిది కాదు. ఒకవేళ, అది నిజమైనా అసలు విషయం మనకేమీ తెలవదు కదా? అమ్మాయి చాలా బాగుంది. చదువు అదీ నచ్చింది. నా కమిట్‌మెంట్స్ అన్నీ ఒప్పుకుందంటే, భార్యగా నాకు సహకరిస్తుందనే అనిపించింది" అన్నాడు.

"నాకూ అలాగే అనిపించిందిరా. అందుకే లేని ఇంటి నుంచి కోడల్ని తెచ్చుకోవాలన్నారు" చెప్పింది.

"అంటే... అలాంటి అమ్మాయిల 'లేమి'వల్లా, మనకు లొంగి పడుంటుందనా? ఒకవేళ, అలాంటి ఇంటి నుంచి వచ్చినా పెళ్లయి వచ్చాక అత్తగారింటి హోదా, అంతా ఆమెదే అవుతుంది కదా? పిచ్చమ్మా! ఆధునికత అంతా అలంకారాల్లో చూపించటం కాకుండా, ఆలోచించటంలో ఉండాలి. విజ్ఞానాన్ని చూసి ఆనందించి ఊరుకోకూడదూ. రెండు చేతులా ఒడిసి పట్టుకోవాలి.

"చూశావామ్మా! నేనీ మధ్యకాలంలో, నా గురించి పది నిమిషాలు ఆలోచించలేదు. ఎప్పుడైతే, పెళ్లి ప్రపోజల్ వచ్చిందో, అప్పుడే నా వృత్తికి ఆటంకం ఏర్పడుతుంది. ప్రవృత్తికి కోరికలు ఏర్పడుతున్నాయి. ఆ అమ్మాయిని తీసుకువెళ్లి ఏదవసరమున్నా కొనివ్వమ్మా!" చెప్పాడు.

"బావగారు అప్పుడే కాబోయే భార్య గురించి ఆలోచనల్లో తేలిపోతున్నారు" అంటూ హాస్యమాడింది గాంధారి.

గాంధారికెందుకో హాయిగా ఉంది.


ఒకవేళ కుటుంబంలోనివారు ఆశించినట్లుగా తను బిడ్డను కని ఉంటే, వ్యాస్‌తో ఇంత స్వేచ్ఛగా మాట్లాడేదా? పుట్టిన బిడ్డను ఎప్పుడైనా తన వారసుడే అని అతననుకుంటే... అనిపించింది.

ఎందుకో... తను ఆ ఆలోచనకు అంగీకరించ కుండా మంచి పనే చేశాననిపించింది. జీవితంలో ఎప్పుడైనా, ఎప్పటికైనా, నైతిక జీవన విలువలు ఎంత ముఖ్యమో, ఆప్యాయతలు, అనుబంధాలు, వారసత్వాలు కూడా అంతే అవసరం.

కానీ... వాటికోసం కేవలం కోరికల కోసం, జీవన విలువల్ని పక్కన పెట్టకూడదనుకుంది. తనిప్పుడు ధైర్యంగా బాబునో, పాపనో చక్కగా ఎత్తుకుని ఒళ్లో వేసుకోగలదు" అనుకుంది.

(సశేషం)




ASVINS
Specialty Hospitals
Care • Cure • Comfort
Dr. G. Suryanarayana Raju
M.S. MCh, FRCS, FUICC
Chief of Surgical Oncology
Dr. D Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
Asvins Cancer Clinics
DR. G VIKRAM KUMAR
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology
DR. BASUDEV POKHREL
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology
DR. GUNDU NARESH
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT Specialist
DR. NADEEM AHMED
MBBS, DM, (CI, Adyar), ECMO (UK)
Consultant Medical Oncologist & BMT Specialist
DR. G V NAGARJUNA REDDY
MBBS, MS(ENT-PGIMER), FHNS (RCS-LONDON)
Consultant Head and Neck Surgical Oncology
DR. D. LEELA
MD, DGO, DNB, FRCOG(UK)
Chief of Gynaecology, Gynaec Oncology & Preventive Oncology
DR. RAMANI G.S.V
MBBS, MS, FMAS
Consultant Gynaecology, Gynaec Oncology & Preventive Oncology
DR. SRI KAMAKSHI K
DNB (ENT), Fellowship in Head and Neck Surgical Oncology
Consultant Head and Neck Surgical Oncology
LAST CHEMO
WE EXPERTISE IN TREATING ALL CANCERS
WE DO ALL TYPES OF RADICAL AS WELL AS ORGAN SPARING SURGERIES
CHEMOTHERAPY ● IMMUNOTHERAPY ● TARGETED THERAPY ● HORMONE THERAPY ● BONE MARROW TRANSPLANT ●
Breast Cancer, Oral Cancer, Lung Cancer, Intestinal Cancer, Esophageal & Stomach Cancer, Gynecological Cancer, Lymphoma / Blood Cancer, Bone Cancer / Sarcoma
6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com
+91-40-2332 3344, +91 94404 45775


శ్యామల

# జల శ్యామల

శ్యామల, 51 ఏళ్లు, ఆమె సాహసాలు 15 లేదా 16 ఏళ్ల యువతిని తలపిస్తాయి. తెలుగు ధీరనారి. స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట. ప్రస్తుతం నివాసం తెలంగాణలోని భాగ్యనగరంలో. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు భారతదేశమంతా గర్వించే సాహసక్రియలు చేశారీమె. ప్రపంచ స్థాయిలో అనంత పేరు ప్రఖ్యాతులను ఇప్పటికే సొంతం చేసుకున్నారు. తన పేరు వినగానే అచల, అపరాజిత, ప్రభ, భవ్య, శక్తి... ఇలా ఎన్నో పేర్లు మనముందు (మనోనేత్రం) వరసగా బారులు తీరతాయి.

ఈ పేర్ల భావార్థాలన్నీ తనలో నిండి ఉంటాయని మనకు కచ్చితంగా అనిపిస్తుంది. ఈమె చేసిన సాహసకృత్యాలు అటువంటివి. ఇదే సందర్భాన శ్యామలా దండక భాగం సైతం మనకు వినిపించి తీరు తుంది. ఎందుకంటే, ఆ దృశ్యరూపం తన జీవితంలో ఉండనే ఉంది!

'జయజననీ సుధా సముద్రాంతరుద్యన్
మణిద్వీప సంరూఢ
బిల్వాటవీ మధ్య కల్పద్రుమా కల్ప
కాదంబ కాంతార వాసప్రియే..'

అని మననం చేసుకున్నపుడు 'సముద్రం' మన మదిలో మెదులుతుంది కదా.

చరిత్ర సృష్టించారు. రికార్డు బద్దలు కొట్టారు. అదీ అంతర్జాతీయ స్థాయిన. ఈత క్రీడాకారిణిగా వనితాశక్తిని లోకమంతటికీ చాటిచెప్పారు. జూలై నెల మూడోవారంలో మళ్లీ పయనమవుతున్నారు. ఎందుకని? మరికొన్ని రోజుల్లోనే ఇంగ్లీషు ఛానల్ ఈదడానికి. మీరు చదివింది, చూస్తోందీ, వింటోందీ అంతా నిజమే! సముద్ర ఈతకు ఇంకోసారి సంసిద్ధమైన శూరవనిత! ఇంకా చెప్పాలంటే – తన జీవితమంతా సాహసాలమయం!

ఇంగ్లీష్ ఛానల్.. సముద్రం పేరు.

ఈ చరిత్ర ఇప్పటిది కాదు, శతాబ్దాల కిందటిది.

కెనాల్ అనేదే ఛానల్‌గా మారినట్లుంది.

కాలువ, తూము కానే కావు. సముద్రాలను కలిపే జలమార్గ రూపం.

మరో మాటలో 'జలసంధి'.

ఆ తరంగం, దాని పయనం, గమన గమ్యం ఎవరికీ అంతుపట్టనివి.

వర్షం పేరు, జలరాశి పేరు. ఉప్పు నీటి, మంచినీటి ప్రవాహ రూపాల పరమ విస్తార స్థాయి.

మహాసముద్రాలు, సప్త సముద్రాలు, బంగాళాఖాతం వంటి వాటి గురించి విన్నాం, చదివి, వినీ తెలుసుకున్నాం.

లవణ, ఇక్షు, సుర, ఘృత, క్షీర, దధి, ఉదక సముద్రాలకు సంబంధించి పురాణ గాథలు చెప్తుంటాయి. కడలి, జలధి, అబ్ధి, అంబుధి, జలనిధి, సాగరం, పారావారం అని భాషా శాస్త్రాలు వివరిస్తుంటాయి. మొత్తంమీద ఉప్పునీటి భాగాలే సముద్రాలు అయ్యాయి.

ఈ అన్ని వివరాలనీ చిన్ననాడే తెలుసుకున్నారు శ్యామల. సముద్రానికి, తనకి అవినాభావ అనుబంధముందని అప్పటి నుంచే అనిపించేది ఆమెకి. ఇదే అంశాన్ని విజయవాడ – గుంటూరు ప్రాంతంలోని ఒక ఆశ్రమ ఆవరణలో వెల్లడించారు స్వయంగా! అక్కడే ఇటీవల ఆమెకు సత్కారసభ నిర్వహించారు. అంతటి ఘన సన్మానానికి కారణం– ఎంత ఎదిగినా ఒదిగే ఉంటున్న తన వినమ్రత. ఈ వేదిక నుంచి ఆమె మాట్లాడేవి వింటుంటే ఎవరికైనా హృదయం ఉప్పొంగుతుంది.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

తనవైన మాటల్లోనే వివరించాలంటే –

"నాది అతిసాధారణ కుటుంబం. అందునా రైతు కుటుంబం నుంచి వచ్చాను. చదువంతా ఊళ్లోనే కొనసాగింది. బాల్యంలోనే నా ఆలోచనలు సముద్రం, అందులో ఈతవైపు మళ్లుతుండేవి.

ఎందుకో, ఏమిటో ఇప్పటికీ చెప్పలేను నేను.

చెరువు, నది, ఇతరత్రా ఈతలు వేరు. మరి సముద్రంలో ఈత?

ఇప్పుడు నేను 1980లో వచ్చిన ఒక నవల గురించి చెప్తాను. నాలుగున్నర దశాబ్దాల కిందటి సంగతి. ఆ పుస్తకం పేరు 'స్విమ్మింగ్ ఇన్ ది మాన్‌సూన్ సీ.' పద్నాలుగేళ్ల బాలుడి కథ. అంతరంగ మథనం. ఇటువంటి పఠనాలు నా ఆలోచనల తీవ్రతను పెంచాయి.

ఈతలోకి దిగాలంటే (అందులోనూ సముద్రం లోకి) ఎవరి పటిమ ఏమిటో వారికే ముందుగా తెలిసి ఉండాలి. శారీరక పటుత్వం, మానసిక దృఢత్వం, సవాళ్లను ఎదుర్కొనే ధీశక్తి, లక్ష్యసాధనవైపే చూపు.

నైపుణ్యం, ముందుజాగ్రత్త, నీటితో మమేకత్వం ఉండి తీరాల్సిందే. అత్యవసర పరిస్థితిలో ప్రాణరక్షణ గురించిన అనుభవ సామర్థ్యం కూడా.

జలప్రాంతాల స్థితిగతుల పరిశీలన ముఖ్యం. ఆ వాతావరణ అవగాహన, ఈత వేళ భారీ వర్షం కురిస్తే ఎలా వ్యవహరించాలి, ఆకాశంలో ఉరుముల వంటివి సంభవిస్తే ఏం చేయాలి.... వంటివి.

అలలు, ప్రవాహ మార్పుచేర్పుల, జలజంతువుల దాడుల మీద సమృద్ధ స్థితి. ముందుగానే పరిశీలన జరపడం. అవసరమైన వస్తు సామగ్రిని సిద్ధపరచుకోవడం, అనూహ్య పరిణామాలనూ ఎదుర్కోగలగడం. ఈత ప్రదేశాల సంకేతాలు, హద్దుల పరమైన ముందస్తు అప్రమత్తత. అవసర, అత్యవసర వేళల్లో చికిత్స పొందే / చేసుకునే ఏర్పాట్లు.

అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్తలు. అదే విధంగా నివారక చర్యలు. ఆహార సంబంధ అలవాట్లు. వ్యాయామ నిపుణత.

ఇలా ఎన్నింటి గురించో నా ఆలోచనలూ, ఆచరణలూ! అలా అని నా అభిరుచులు నాకు మొదట్లో మరికొన్ని ఉండేవి. రచనలు చేయాలని, ప్రదర్శనలు ఇవ్వాలని, వాటికి దర్శకత్వం వహించాలని, ప్రయోగాత్మక చిత్రాలు తీయాలని... ఇంకా ఎన్నెన్నో.

సినిమాలన్నా కూడా అప్పట్లో చాలా ఇష్టంగా ఉండేది. స్టూడియో ఏర్పాట్లు కూడా ఆ రోజుల్లో చేసుకున్నాను. విధి బలీయం అంటారే – అదే జరిగింది నా జీవితంలోనూ.

నిర్వహణ అవరోధాలు అటుంచి... ఆర్థిక ఇబ్బందులూ చుట్టుముట్టాయి. ఎంత తీవ్రంగా అవి నన్ను చుట్టుముట్టాయంటే – చివరికి నాకు ఇష్టమైన స్టూడియోను నేనే మూసివేసుకోక తప్పని పరిస్థితి కలిగేంతగా!

ఎన్నో బాధలు పడ్డాను. మానసికంగా కుంగిపోయాను. 'కలకానిదీ, విలువైనదీ, బతుకూ కన్నీటి ధారలలోనే బలిచేయకూ' పాటను ఎన్నోసార్లు విన్నాను.

'అగాధమౌ జలనిధిలోనా ఆణిముత్యమున్నటులే' అన్నదీ మనసులోకి తెచ్చుకున్నాను. శోధించి సాధించడంలోనే ధీరగుణం ఉంటుందని గ్రహించాను. ధీరత్వం ఎక్కడుందీ?

సముద్రాన్నే ఈదడంలో, అందుకే మళ్లీ నా చూపులన్నీ పూర్తిగా అటువైపే. ఇప్పటికి నాలుగేళ్ల క్రితం... ఈత నేర్చుకున్నాను. బలంగా, ప్రబలంగా, శక్తిగా, యుక్తిగా, నా సర్వశక్తులూ అటువైపునే. అంచెలంచెలుగా ముందుకు సాగాను.

పాక్ జలసంధి. విన్నారు కదూ ఆ పేరును!

తమిళనాడుకి, శ్రీలంక ప్రాంతానికి నడుమ ఉంది కదా అది. యాభైమైళ్ల పైనే ఉంటుంది. పలు నదులు అందులోనే కలుస్తుంటాయి. అందులో ఈదాను. నా ఆశయం సాధించు కున్నాను.

హిందూ మహాసముద్రం, ప్రపంచంలోని అతి పెద్దవాటిల్లో మూడోది. మన భారత ఉపఖండంతో పాటు ఆగ్నేయ, పశ్చిమ ఆసియాలు; తూర్పు, దక్షిణ, ఈశాన్య ఆఫ్రికాలు; ఆస్ట్రేలియాలకు సంబంధించింది. అంతటినీ ముందే అధ్యయనం చేశాను. అంతా తెలుసుకున్న తరువాతే బరిలోకి దిగాను. రెండో వరల్డ్ రికార్డు హోల్డర్‌గా స్త్రీలోకాన పేరు పొందాను.

అదేవిధంగా, కాటలినా ఛానల్. అమెరికాలో ఉంది. ఆ నీళ్లు గడగడ వణికిస్తాయి. దిక్కుతోచకుండా చేస్తాయి. దరిదాపు నలభై కిలోమీటర్ల మేర ఉంటుందా – జలప్రాంతం. అందులో 19 గంటల పాటు ఈదగలిగానంటే – నన్ను నేను అభినందించుకోవాల్సిందే కదా!

గత సంవత్సరం పశ్చిమ బెంగాల వైపు దృష్టి సారించాను. కోల్‌కతా ప్రాంతం అక్కడి భగీరథ నదీ స్థలం. ఎనభై కిలోమీటర్లపైనే ఉంటుందది. అక్కడ 13 గంటల పాటు ఈదాను.



ఇక, ఇదే ఏడాది లక్షద్వీప్ భాగంపై చూపులను కేంద్రీకరించాను. ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన ప్రోత్సాహక ప్రచార క్రియాఫలితం. అప్పట్లో ఏకంగా 18 గంటల పర్యంతం ఈదాను. అదంతా కెల్టన్–కద్మత్ ద్వీప ప్రదేశం. రమారమి 38 కిలోమీటర్ల మేర ఉంటుంది అదంతా.

అందులో నాది ప్రపంచ రికార్డు! అలా చరిత్ర సృష్టించిన అతివను మొదట నేనేనని సగర్వంగా



చెప్పగలను. ఇప్పుడిక – ముందే చెప్పాను కదూ... ఇంగ్లీషు ఛానల్. ఉత్తర ఫ్రాన్స్ నుంచి గ్రేట్ బ్రిటన్‌ను వేరు చేస్తుందది. అట్లాంటిక్ మహాసముద్ర జలసంధి. వందలాది కిలోమీటర్ల పొడవు.

తూర్పువైపున డోవర్ జలసంధి ఉంది.

మొత్తానికి ఇది – ఎంతెంతో జలరద్దీ ఉండే సముద్రమార్గం. ఓడల రాకపోకలు వందల సంఖ్యలోనే ఉంటుంటాయి. సముద్ర జలాల్లో ఈత ప్రాణాన్ని పణంగా పెట్టడమే! ఎంతెంతో సంక్లిష్టత తప్పదు. అనుక్షణమూ ప్రమాదాలు వెంటాడుతుంటాయి.

ఎప్పుడు ఏమవుతుందో కనీసం ఊహించలేం.

ఎంత ప్రాణభయమున్నా– అటువంటి భావనే నా నుంచి వైదొలగి చాలా కాలమైంది. ఇదొక క్రీడ. ఈ ఈతలో నాకు అనంత ఆనందం లభిస్తుంది. లక్ష్యం సాధించిన మరుక్షణం అంతకు ముందటి శ్రమనంతా మరచిపోతాను. సవాళ్లకు భయపడటం కాదు – వాటిని ధైర్యంగా ఎదుర్కొని నిలవడంలోనే నాకు సంతోషం.

వచ్చే డిసెంబరులో కాకినాడ సముద్రతీర ప్రాంతాన్ని ఈతకు ఎంచుకున్నాను. విశాఖ ఆర్కే బీచ్‌కీ, దానికీ మధ్య నూట యాభై కిలోమీటర్లు. ఇప్పుడు ఇంగ్లీషు ఛానల్. ఇకముందు విశాఖ – కాకినాడ బీచ్‌ల నడుమ జలప్రాంతం.

ఈతలోనే నాకు విజయానందం. ఎంతకైనా సాహసిస్తాను.

'వనితా! నీ చరితం సాహసభరితం' పాటను ఇష్టపడతాను. స్త్రీ తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదు అని రుజువు చేయగలగుచున్నాను."

ఈ మాటలంటున్నపుడు గోలి శ్యామల కళ్లు మిలమిల మెరిశాయి. ఆమెను 'జలశ్యామల' అని పిలవాలని అనిపించింది. ముందుగానే ఆమెకు ఘన విజయాభినందనం, అభివందనం. ★


## వెంటనే కావలెను


**జాగృతిలో పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్ కావాలి. ఫొటో షాప్, పేజీ మేకర్‌లో పేజీలు డిజైన్ చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. తెలుగు టైపింగ్ వచ్చి ఉండాలి. డిగ్రీ/ఇంటర్మీడియట్ పాసైనవారు అర్హులు. ఎంపికైన అభ్యర్థి హైదరాబాద్‌లోని కాచిగూడలో గల మా కార్యాలయంలో పనిచేయాల్సి ఉంటుంది. జీతం: రూ.15,000/- నుంచి రూ.20,000/- (ప్రతిభను బట్టి). ఆసక్తి గల అభ్యర్థులు jagritiweekly@gmail.com కు పూర్తి బయోడేటాను పంపించండి. వివరాలకు: 9959991304 / 9848946354.**



ముస్లిం మహిళల భద్రతకు, గౌరవానికి తోడ్పాటునిచ్చే విధంగా ప్రభుత్వం, సుప్రీం కోర్టు తీసుకుంటున్న చర్యలు, ఇస్తున్న తీర్పులను అభినందించి తీరవలసిందే. గత పదేళ్ల కాలంలో త్రిపుల్ తలాక్ నుంచి విముక్తి లభించేలా ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చింది. ఇప్పుడు, ముస్లిం పురుషుడు విడాకులు ఇస్తే సీఆర్‌పీసీ సెక్షన్ 125లోని మత తటస్థ ప్రొవిజన్ కింద భరణం ఇచ్చి తీరాల్సిందేనంటూ జస్టిస్ నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీలతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పునివ్వడంతో ముస్లిం సమాజంలో గగ్గోలు ప్రారంభమైంది. భరణం అనేది దాతృత్వానికి సంబంధించిన అంశం కాదని, మతాలకు అతీతంగా వివాహిత మహిళల ప్రాథమిక హక్కు అని కూడా కోర్టు స్పష్టం చేస్తూ ఈ అంశాన్ని ఒక సెక్యులర్ చట్టం కిందకు తీసుకురావడంతో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) గగ్గోలు ప్రారంభించింది. ముస్లిం మహిళలకు భరణం అన్నది ఇస్లామిక్ చట్టాలకు (షరియా) వ్యతిరేకమని, ఈ తీర్పును ఉపసంహరింప చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని బోర్డు ప్రకటించేసింది. దీనితో పాటుగా, ఉత్తరాఖండ్‌లో అమలు చేస్తున్న ఉమ్మడి యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ)కి వ్యతిరేకంగా కూడా తాము కోర్టుకు వెడతామని ప్రకటించింది. చిత్రమైన విషయమేమిటంటే, హిందూ మతం మహిళలను అణచివేస్తుందంటూ రంకెలు వేసే వామపక్షవాదులు కానీ, ఉదారవాదులు కానీ ఈ విషయంపై నోరెత్తకపోవడం.

# మతాలకు అతీత

దేశంలో ఉన్నవి చాలనట్టుగా ఇది ఒక తాజా అంశంగా మరింది. అసలు ఈ కేసు ఎక్కడ షురూ అయిందో తెలుసుకోవలసిన బాధ్యత కూడా మనపైన ఉంది. ఇట్లాంటి నమూనా కేసులన్నీ కూడా మన ఓల్డ్‌సిటీలోని అబ్దుల్లాలే చేస్తారు. ఎమ్.ఐ.ఎమ్. వంటి రాజకీయ పార్టీల మద్దతు ఉందన్న ధీమాతో తమ భార్యలను పశువులకన్నా హీనంగా చూడటం ప్రారంభిస్తారు. కాగా, ఈ ఘటనలో హింసను తట్టుకోలేక అబ్దుల్ భార్య సాహసం చేసి ఫ్యామిలీ కోర్టుకు వెళ్లి విడాకులకు దాఖలు చేసి భరణం కోరింది. ఫ్యామిలీ కోర్టు 20 వేలు భరణం ఇవ్వాలని అబ్దుల్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. కానీ, వెనుక ఉన్న దన్ను కారణంగా, 'అచ్చా 20వేలు ఇవ్వాలా' అని భావించి హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు కూడా ఫ్యామిలీ కోర్టును సమర్థించింది కానీ భరణాన్ని 10వేలకు తగ్గించి, అంతా అన్నా ఇవ్వమని చెప్పింది.




**మౌనిక సుంకర**

హైకోర్టు న్యాయవాది, తెలంగాణ


అబ్దుల్‌కు 10వేలు నచ్చలేదు, 20వేలు నచ్చలేదు. అందుకని సుప్రీంకోర్టుకు వెళ్లాడు. అక్కడ తాను భరణమే ఇవ్వను అని వాదించాడు. అక్కడ ఈ మహిళ తరుపున అగర్వాల్ అనే న్యాయవాది వాదించాడు. వాదోపవాదాల అనంతరం, నువ్వు ఆమెకిచ్చే భరణమేదైతే ఉందో, అది బిక్షం అనకు, అది ఇమె హక్కు, ఆమెకు నువ్వు ఇవ్వాలి అని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది.

ఇస్లాం ప్రకారం పెళ్లి అనేది ఒక కాంట్రాక్ట్. ఒక ఒప్పందం మాత్రమే. మనలాగా జన్మజన్మల బంధం కాదు. నువ్వు వదిలేసినపుడు ఆమెకు భరణం ఇవ్వాలి అని కోర్టులు చెప్తే, తమకేం సంబంధం లేదనే నైతికత లేని ఒక సిద్ధాంతాన్ని అనుసరించే వారు దానికి తల ఒగ్గరు. ఒక ఒప్పందం ప్రకారం పెళ్లయిన తరువాత ప్రతీ భర్త కూడా భార్యలకు మెహర్ ఇవ్వాలి. అంటే కానుక అన్న మాట. అయితే ఈ కానుకను తక్షణమే ఇవ్వరు. చాలాసార్లు విడాకులు అయినపుడు చూద్దాంలే అని, అప్పటిదాకా ఇవ్వరు. పెళ్ళయిన తరువాత తమ మతం చెప్పిన కానుకే ఇవ్వరు. వారి మతం ప్రకారం, కట్నం ఉల్టా ఇవ్వాలన్న మాట. మనం కట్నం అనుకుంటాం కానీ, అది కట్నం కాదు అది ఒక కాంట్రాక్ట్. మెహర్ అంటారు. ఇంకా దానికి చెడ్డ పదం ఉంది. 'మేవా కోరి ఖర్చా' అంటారు. ఇవన్నీ ఏమిటంటే తలాక్ తరువాత అల్‌బత్తా పేరుతో భరణం కింద ఇవ్వాలంటే 90 రోజులకు మాత్రమే ఇస్తారు. ఆ 90 రోజులకు ఎందుకు అంటే 90 రోజులలో ఒకవేళ ఆ మహిళ గర్భవతి అయితే దానికోసం, అది పరిశీలనా సమయం అన్నమాట.

ఇంత అసహ్యమైన ఈ లాజిక్‌ను తెచ్చింది, ఈ సెక్షన్‌ను తెచ్చింది ఎవరు అంటే మన కాంగ్రెస్, ముస్లిం మైనారిటీ బుజ్జగింపు కింద. 1985లో షాబానో భరణం కోసం సుప్రీంకోర్టుకు వెళితే, అపుడు కూడా కోర్టు మతంతో సంబంధం లేకుండా, ప్రతి భారతీయ మహిళకు భర్త భరణం ఇవ్వాలి అని తేల్చింది. అయితే హిందువులకు ఆ చట్టం ఉంది. హిందూ భర్త బాధ్యతయుతంగా విడాకులయిన తరువాత భరణం ఇస్తాడు. కానీ, వీళ్ల విషయంలో 1986 ముస్లిం ఉమెన్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద 90 రోజులు ఇద్దత్ కాలాన్ని పెట్టి, ఆ ఇద్దత్ కాలంలో ఆమెకు గర్భం రాకున్నా, వచ్చినా ఆ కాలవ్యవధిలో మాత్రమే నెల నెల భరణం ఇచ్చి ఆ తరువాత చేతులు దులుపుకోవడమనేది వీళ్ల దుర్మార్గానికి పరాకాష్ట.

అయితే వీళ్ల దుర్మార్గత్వానికి, చేస్తున్నదానికి సపోర్టు చేసింది 'ఖాన్'గ్రెస్. ఓటు బ్యాంకు కోసం. వీళ్లు ఇపుడు ఏం మాట్లాడతారు, రైట్ టు రిలీజియన్ అంటే మా మతాన్ని అనుసరించే హక్కు మాకు ఉంది అని అన్నపుడు మరి ఆ మహిళలకు కూడా, ఒక భారతీయ మహిళగా హక్కుంటుంది. ఆమె ఓటేస్తుంది, పిల్లల్ని కంటుంది. ఆమె పిల్లలకు ఈ దేశ పౌరులుగా అధికారం వచ్చినపుడు ఆమెకు ప్రాథమిక హక్కులు ఉంటాయి కదా. ఆ హక్కుల కింద భరణం ఇవ్వాలి కదా. ఒకవేళ పెళ్లి చేసుకోలేదు. వీడు

చేసిన హింస భరించలేక విడాకులు ఇచ్చి జీవితాంతం పెళ్లిచేసుకోనని నిర్ణయించినపుడు ఆమె భరణం ఏంటన్నట్లు. ఎవరు చూసుకోవాలి, కుటుంబం వారు చూసుకోవాలట లేదా వక్ఫ్‌బోర్డు చూసుకుంటుందట లేదా ముస్లిం సమాజం చూసుకుంటుందట. అంతేగానీ, భారత దేశం చూసుకోవద్దు, భారతదేశం చట్టాలు కూడా చూసుకోవద్దు. ఇది వీళ్ల లాజిక్. ఈ లాజిక్‌కు 'ఖాన్'గ్రెస్ ప్రభుత్వం మద్దతు ఉంటుంది.

**జెండర్ న్యాయాన్ని అణగదొక్కడం**

విడాకులు పొందిన ముస్లిం మహిళలు నిరాశ్రయులు, అనాథలు కాకుండా ఉండాలనే ఉద్దేశ్యమే సుప్రీం కోర్టు తీర్పులో కనిపిస్తుంది. జెండర్ సమానతకు సంబంధించిన విస్తృత రాజ్యాంగ నిబంధనతో అనుగుణంగా ఉండే లక్ష్యంతో ఈ తీర్పును ఇచ్చినట్టు కనిపిస్తుంది. ఈ తీర్పును ఎఐఎంపిఎల్‌బి వ్యతిరేకత అన్నది విడాకులు పొందిన ముస్లిం మహిళల దుస్థితిని పట్టించుకోవడాన్నే ఎత్తి చూపుతుంది. చారిత్రికంగా ముస్లిం మహిళలు చెప్పుకోదగిన ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ తీర్పును సవాలు చేయడం ద్వారా ముస్లిం లా బోర్డు న్యాయవాదులు జెండర్

# మైన తీర్పు

అసమానతను, మహిళల ప్రాథమిక హక్కులకన్నా మతపరమైన వ్యాఖ్యానాలకు ప్రాధాన్యతను ఇస్తున్నట్టు కనిపిస్తోంది.

**రాజ్యాంగం కన్నా షరియా గొప్పదా?**

ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు రాజ్యాంగం కన్నా షరియాకే ప్రాధాన్యతను ఇస్తోందంటే, అది విస్తృతమైన జాతీయ ప్రయోజనాల కన్నా మతానికే ప్రాముఖ్యతను ఇస్తోందన్న మాట. ఇటువంటి వైఖరి దేశం ఎప్పటికీ, సమ్మిళితం కాకుండా చూడడమే కాకుండా విభజిస్తుంది. సమ్మిళిత సమాజంలో ప్రతి వ్యక్తి హక్కులకు గౌరవమే కాదు, భద్రత కూడా ఉంటుంది. కానీ, ఈ విషయాన్ని అంగీకరించేందుకు ముస్లిం లా బోర్డు సిద్ధంగా లేకపోవడం కన్నా దారుణమైన విషయం మరొకటి ఉండదు. సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రత్యేక చట్టాలు చేయాలని పట్టుబట్టడమనేది, ఇప్పటికే సమాజంలో ఉన్న విభజనలను మరింత లోతు చేయడమే కాదు, ఒక ఉమ్మడి, సమాన న్యాయవ్యవస్థ దిశగా పురోగమనాన్ని అడ్డుకోవడమే.

**యుసిసికి వ్యతిరేకం**


వివిధ వ్యక్తిగత చట్టాలు కొనసాగించే అన్యాయాలను, అసమానతలను నిర్మూలించి పౌరులందరికీ ఒక సామాన్య న్యాయచట్రాన్ని అందించాలన్నది ఉమ్మడి సివిల్ కోడ్ లక్ష్యం. అది జాతీయ ఐక్యతను ప్రోత్సహించి, చట్టం అందరు పౌరులనూ సమానంగా చూడాలన్న అంశం కేంద్రంగా రూపుదిద్దుకుంది. యుసిసిని ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతిఘటించడం అన్నది, అది ఒక సమ్మిళిత జాతీయ గుర్తింపు అన్న భావనను స్వీకరించేందుకు సిద్ధంగా లేకపోవడాన్ని సూచిస్తోంది. ఇందుకు బదులుగా అది సమానత, న్యాయం పట్ల దేశ సామూహిక నిబద్ధత కన్నా కొన్ని మత చట్టాలకు ప్రత్యేక హక్కులను కల్పించే న్యాయ వ్యవస్థను ముస్లిం లాబోర్డు ప్రోత్సహిస్తోంది.

**సంస్కరణలకు ఆటంకంగా నిలవడమే ధ్యేయమా?**

ఈ చట్టపరమైన సంస్కరణలను ఎంఐఎంపిఎల్‌బి వ్యతిరేకిస్తోందంటే, అది మారేందుకు సిద్ధంగా లేకపోవడమే కాదు, సమాజంలో పెరుగుతున్న అవసరాల పట్ల అలక్ష్యాన్ని ప్రదర్శించడమే. చట్టాలు, సామాజిక నిబంధనలు స్థిరమైనవి, చలనరహితమైనవి కావు. అవి క్రియాశీలమైనవి. కాలాన్ని బట్టి సమాజం అందులో మార్పులు చేసుకుంటూ ముందుకు సాగుతుంది. కాలం చెల్లిపోయిన చట్టాల వ్యాఖ్యానాలను పట్టుకొని ఎఐఎంపిఎల్‌బి వేళ్లాడడం అన్నది వారి సమాజానికే కాదు, మొత్తం సమాజపు పురోగతికే ఆటంకం.

సుప్రీం కోర్టు తీర్పు, ఉత్తరాఖండ్‌లో యుసిసి చట్టానికి వ్యతిరేకంగా ఎఐఎంపిఎల్‌బి తీసుకున్న వైఖరి జాతీయ సంఘీభావ సూత్రాలనే సవాలు చేస్తోంది. రాజ్యాంగ శాసనాలకన్నా మతపరమైన చట్టాలకు ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా ముస్లిం బోర్డు ఒక సందేశాన్ని పంపిందనే భావించాలి. జాతి ప్రయోజనాలకన్నా , పౌరులందరికీ సమానత్వం, న్యాయాన్ని అమలు చేయాలన్న దేశ నిబద్ధత కన్నా తమ ప్రాధాన్యతలే అధికమనే అభిప్రాయాన్ని బోర్డు వ్యక్తం చేయడం ఎటు దారి తీస్తుందో వేచి చూడాలి.

మైనారిటీ బుజ్జగింపుతో ఇపుడు 99 సీట్లు తెచ్చుకొని రాహుల్‌గాంధీ ఎక్కడా ఆగట్లేదు. అట్లాంటి రాహుల్‌గాంధీ ఇపుడు భారతీయ జనతాపార్టీ ముస్లిం మహిళలకు సమాన హక్కు ఇవ్వడం కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తెస్తా అంటే తేనిస్తాడా? అసలు కామన్ డెవలప్‌మెంట్ స్కీమ్ తప్ప ఇట్లా నైతికతకు సంబంధించినవి, సంస్కృతి, సంప్రదాయలకు సంబంధించినవి లేదా ఈ దేశ ఆత్మకు సంబంధించినవి. అవి ఇండియన్ క్రిమినల్ కోడ్, ఇండియన్ ప్రోసీజర్ కోడ్‌లో లేనివి. అందుకే తాజాగా, ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరికా సురక్షా సంహిత జీవం పోసింది.





చట్టమనే రాజ్యాంగ పుస్తకంలో జీవచ్ఛవంగా ఉన్న న్యాయంలో ఆత్మను ప్రవేశపెట్టడంవల్ల ఆ పేర్లతోనే కొత్తదనం వచ్చింది.

సుప్రీం కోర్టు తన తీర్పు ద్వారా పౌరులందరికీ సమాన హక్కులు, భద్రతను ఇవ్వాలనే ప్రయత్నించింది. ఈ ప్రయత్నం కొత్తగా జరిగింది కాదు. 1980వ దశకంలో షాబానో కేసులో కూడా సుప్రీం కోర్టు ముస్లిం మహిళలకు న్యాయం చేసే యత్నం చేసింది. అప్పుడు కూడా మతంతో సంబంధం లేకుండా న్యాయం జరగాలనే కోర్టు చెప్పింది. వాస్తవానికి న్యాయస్థానాలు తమ తీర్పుల ద్వారా పర్సనల్ లా పేరుతో లింగ అసమానత, మహిళలకు అన్యాయం చేయడం వంటి సమస్యలను పరిష్కరించాలనే యత్నం చేస్తున్నాయి. కానీ, ముస్లిం లా బోర్డు ఇటువంటి చొరవలను వ్యతిరేకిస్తోంది. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల కన్నా మత పిడివాదానికే ఈ శతాబ్దంలోనే ప్రాధాన్యతను ఇవ్వడాన్ని మించిన విషాదం మరొకటి ఉండదు.

మరి అట్లాంటి కొత్తదనాన్ని తీసుకొచ్చిన భారతీయ జనతాపార్టీ ఇపుడు రాహుల్‌గాంధీ చేసే ఈ చిచోర వేషాలన్నీ ప్రక్కనపెట్టి ఇట్లాంటి యూనిఫామ్ సివిల్‌కోడ్, ఎన్‌ఆర్‌సి లాంటివి తేగలరా? తేలేరా అనేది మనం వేచి చూడాలి. భారతీయ జనతాపార్టీ అయినా, మనమైనా ఏమి ఆలోచించాలంటే వీళ్లకు మనం అన్యాయం చేస్తే అబ్దుల్ కలాం లాంటివారు కాకుండా వాళ్లు అజ్మల్ కసాబ్‌లుగా తయారుకావచ్చు. అలా కాకూడదంటే, అంటే మహిళలకు సమాన హక్కులు ఇవ్వాల్సిందే. అభివృద్ధి పథకాలు అందేలా చూసుకోవల్సిందే. మెళ్లో పడ్డ పాము కరవక మానదు అన్నట్లుగా కలిసి నడవడం, కలుపుకొని నడవటం చేయక తప్పదు భారతీయులకుగానీ, రాజకీయంగా భారతీయ జనతా పార్టీకి గానీ. ★

నెత్తిమీదనున్న కాయగూరల గంప అతికష్టం మీద కిందికి దించింది రంగనాయకి. ఉదయం ఆరుగంటలకల్లా విధుల్లోకి, వీధుల్లోకి వచ్చేస్తుంది, తాజా కాయ గూరలతో.. ముఖ్యంగా తనకు తెలిసిన పది ఇళ్లల్లో ముందుగా కాయగూరలిచ్చేసి ఆ తరువాత మిగతా చోట్లకు వెళ్తుంది. ఆ అలవాటు ప్రకారం గానే ముందుగా వనజ ఇంటికి వెళ్లింది.

"వనజా కాయగూరల అవ్వ వచ్చింది చూడు" అంటూ కేశవులు కేక.

అరుపు విన్న వనజ చేతిలో కాఫీ గ్లాసుతో వచ్చింది. వారంలో కనీసం మూడురోజులైనా రాగానే ముందుగా రంగనాయకికి కాఫీ ఇవ్వడం అలవాటు. అదీగాక పండగలకూ, పబ్బాలకూ చేసిన చిరుతిండ్లు కూడా ఇస్తూంటుంది.

ఆమె అభిమానానికి పొంగిపోయి "ఏ తల్లి కన్నబిడ్డ, నామీద ఎందుకింత అభిమానమో'' అనుకునేది మనసులో.

వనజ, కేశవులు ఆ ఇంట్లోకి బాడుగకు వచ్చి సుమారు ఏడాది పైనే ఐంది. 'భార్యా, భర్త, ఒకే ఒక మగబిడ్డ. చూడముచ్చటైన కుటుంబం. నా దిష్టే తగులుతుందేమో' అనుకునేది.

రంగనాయకి వనజ ఇంటికే ముందుగా వచ్చేందుకు మరో ముఖ్యమైన కారణం వనజ బేరా లాడదు. చెప్పిన ధరకు కొనేస్తుంది. అందువల్ల రంగ నాయకి సహజంగానే ధర తగ్గించే చెబుతుంది. మిగతావాళ్లందరూ బేరాలాడి ఆమె సహనాన్ని



# తనదాకా వస్తే...

ఎస్. ఘటికచలరావు

పరీక్షించి మరీ కొంటారు. కొన్నిసార్లు అంత బేరమాడినా చివరికి కొనరు.

ఏడాది కాలంగా కాయగూరలు తెస్తున్నా, బాగా పరిచయమై ఉన్నా, ఏనాడూ ఆమె వ్యక్తిగత వివరాలేవీ అడిగి తెలుసుకోలేదు వనజ. అదే విధంగా రంగనాయకి కూడా వనజ గురించిన వివరాలేవీ అడగలేదు. తాను చూసినంత వరకే గుర్తుంచుకుంది. ‘మంచి మనసు, చల్లని చేతులు, ఎక్కువగా విసిగించదు, అంతకన్నా ఇంకేం కావాలి?’ అనుకునేది. అలా వాళ్ళ పరిచయం కేవలం కాయగూరల వరకే ఉండేది.

* * *

ఉదయం ఎనిమిదౌతున్నా రాని రంగనాయకి కోసం అప్పటికి కనీసం పదిసార్లు లోపలికీ బయటికీ అశాంతిగా తిరిగింది వనజ విసుగ్గా. క్రితం రోజు వచ్చినప్పుడు ఎందుకో కాస్త స్తబ్దుగా ఉన్నట్టనిపించి “ఒంట్లో బాగాలేదా?” అనడిగింది కూడా

‘‘అదేం లేదమ్మా, అప్పుడప్పుడూ అలా ఔతూంటుంది” అనేసింది.

‘బాగుంటే మరి ఇవాళ ఎందుకు రాలేదు?’ స్వగతంలో సందేహం వనజకు.

“ఒక్కరోజు కాయలు లేకుంటే మునిగిపోదులే” అన్నాడు కేశవులు.

“ప్రతిరోజూ పద్ధతి ప్రకారం భోజనం చెయ్యాలి. అప్పుడే ఆరోగ్యం”

సంభాషణ పొడిగించ దల్చుకోలేదు. తలుపువద్ద ఏదో అలికిడైంది. ఆశగా వడివడిగా బయటికి వెళ్లింది వనజ.

“నమస్తే మేడం. సార్ ఉన్నారా?” బైట ఎవరో ఇద్దరు ముగ్గురున్నారు.

నిరాశగా, వాళ్లవంక సందేహంగా చూస్తూ “ఏమండీ మీకోసం ఎవరో వచ్చారు” అన్నది. చదువుతున్న పేపర్ పక్కనపెట్టి బయటికి వచ్చాడు కేశవులు.

“నమస్తే సార్, చేతన ఆశ్రమం నుంచి వస్తున్నాం. రెండ్రోజుల క్రితమే పక్కవీధిలో వృద్ధాశ్రమం స్థాపించాం. మీకు చేతనైన సహాయం చెయ్యగలిగితే మంచిది” అన్నారు అందులో ఒకరు.

స్వగతంలో కేశవులు ‘ఈ మధ్య ప్రతివాడికీ సమాజసేవ యావ ఎక్కువౌ తూంది’ అనుకుని, “సారీ సర్” అనేశాడు వెంటనే.

“మనీ మాత్రమే కాదు సర్. మీకు పనికిరాని పాత వస్తువులు, బట్టలు ఇచ్చినా తీసుకుంటాం” వచ్చినవాళ్లు తలుపువద్దే పాతుకుపోయారు.

‘‘ఇప్పటికిప్పుడు వెదకాలంటే కుదరదు’’ అన్నాడు. తన అనాసక్తికి సూచనగా.

“ఎప్పుడు రమ్మంటారో చెప్పగలరా?” వదిలేట్టు లేరు.

“మీ అడ్రసిచ్చి వెళ్ళండి. ఉంటే నేనే తెచ్చిస్తాను” అంటూ చేయి చాచాడు కేశవులు.

వెంటనే తమ చేతిలోని కరపత్రం అతని చేతిలో ఉంచి “వస్తాం సర్. మర్చిపోకండి. వీళ్లందరూ అనాథలు కాదు. కన్నబిడ్డల ఆదరణకు నోచుకోని అభాగ్యులు. అన్నీ ఉండీ ఏమీ లేని నిర్భాగ్యులు. సగంమందికి పైగా అందరికీ పెన్షన్లు వస్తాయి. ఐనా డబ్బే ప్రధానం కాదు. ఆదరణ, ఆలంబన ముఖ్యం. ముదిమి వయసులో వాళ్లు ఎదురు చూసేదదే. ఇలాంటి వాళ్లను ఆదుకోవడంవల్ల మీక్కూడా మానసిక ప్రశాంతత లభిస్తుంది” అనేసి వెళ్లిపోయారు. చేతిలోని కరపత్రం వంక చూస్తూ కాస్సేపు నిలబడిపోయాడు కేశవులు.

లోపలినుంచి వచ్చిన వనజ నొసలు చిట్లించి “ఏమిటది?” అన్నది. దాన్ని ఆమె చేతిలో ఉంచి పేపర్లో తలదూర్చాడు కేశవులు. కరపత్రాన్ని ఎగాదిగా చూసి చప్పరించి గిరాటేసింది వనజ.

ఆ రోజు రంగనాయకి రాలేదు. తరువాత రెండ్రోజులు కూడా రాలేదు. మూడోరోజు రంగనాయకిని చూడగానే ఆత్మబంధువును చూసినట్లైంది వనజకు.

వనజ ముఖంలో ఎక్కడ లేని కాంతి, సంతోషం! కానీ రంగనాయకి ముఖం మాత్రం వాడి ఉంది. ఏదో విషయమై అలవికాని బాధను అనుభవిస్తున్నట్టుంది.

“ఏంటవ్వా అలా ఉన్నావు? ఏదైనా సమస్యా?”

లేదన్నట్టు తలూపింది. ఐతే ఆమె కళ్లు చెమ్మగిల్లి ఉన్నాయి. చెప్పలేని బాధేదో ఉంది.

“బిడ్డల్ని కనకపోవడమే మంచిదమ్మా” అన్నది కాస్సేపాగి,కళ్లు తుడుచుకుంటూ. హఠాత్తుగా వినబడ్డ రంగనాయకి మాటలకు ఉలిక్కిపడింది వనజ. కొంతసేపటికి తేరుకుని “ఎందుకలా అంటున్నావు?” అనడిగింది.

“ఈ ప్రపంచంలో మనం బతికున్నామంటే అందుకు కారణం మన తల్లిదండ్రులేనన్న కనీస జ్ఞానం కూడా లేకుండా కన్నవాళ్లను అనాథలుగా వదిలేవాళ్లను ఏమనుకోవాలి? రక్తమాంసాలు పాలుగా పట్టి, చెమట చుక్కలను పన్నీటి బిందువులుగా మార్చి బిడ్డలను అపురూపంగా పెంచితే పెద్దయ్యాక దానికి వాళ్లు చూపే కృతజ్ఞత ఇదా?”

కూరలమ్మే అవ్వ అనుకుంది గానీ..ఆమెలో ఇంతటి భావుకత్వం, వాక్పటిమ ఉందని ఊహించలేదు వనజ. “ఇంతకూ ఏమైందో చెప్పనే లేదు” అన్నది.

“ఏముందమ్మా, ఆ పక్కవీధిలో వృద్ధాశ్రమం తెరిచారు. అందులో ఒక్కొక్కళ్లది ఒక్కొక్క కథ. వాళ్లకేమీ సంపాదన లేకుండా కేవలం బిడ్డలమీదే ఆధారపడి ఉన్నవాళ్లు కాదు. చాలామందికి పెన్షన్ ఉంది. ఐనా వాళ్లను ఎందుకిలా వదిలేశారో అర్థం కాలేదు”

“వాళ్ల సమస్యలేమిటో మనకెలా తెలుస్తాయి?” సమర్థించాలనుకుంది వనజ. “సమస్యలేముంటాయమ్మా? ఎన్ని సమస్యలున్నా, తమను కని పెంచారన్న ఇంగితం కూడా లేకుండా ముదిమి వయసులో తగిలెయ్యాలా? ఇంట్లో ఒక పెద్దదిక్కు ఉండడం వీళ్లకు అడ్డమా? సమాజం తమ గురించి గొప్పగా చెప్పుకోవాలన్న యావతో ఒకవైపు అనాథాశ్రమాలకు వేలకు వేలు దానం చేస్తూ మరోవైపు కన్నవాళ్లను వృద్ధాశ్రమాల పాలు చేస్తే ఇక వాళ్లు చేసిన దానానికి విలువేముంది? అలా దానం పొందినవాళ్లయినా సుఖంగా ఉండగలరా?”

‘ఓహో అప్పుడే వృద్ధాశ్రమం సందర్శించేసిందన్న మాట’ అనుకుని “వాళ్ల వైపు నుంచి కూడా మనం ఆలోచించాలిగా” అన్నది. రంగనాయకి వనజ వైపు అదోలా చూసింది. ఆ చూపుకు వనజ తట్టుకోలేక పోయింది.

“సమస్యలెన్నున్నా కన్నవాళ్ళు భారమైపోతారా? నాకేమో సరిపడలేదు. మీరు కూడా అలా మాట్లాడితే ఎలాగమ్మా?” అన్నది రంగనాయకి నిష్ఠూరంగా,

“లోగుట్టు పెరుమాళ్లకెరుక. ఎవరి గొడవలు వారివి, సరేలే కూరలేమున్నాయో చెప్పు” అంటూ

గంపముందు కూర్చుంది వనజ.

పరధ్యానంగానే గంపను కెలికింది రంగనాయకి. అందులో నుంచి తనకు కావలసిన కాయగూరలు తీసుకుని డబ్బులిచ్చింది వనజ.

మర్నాడు కూడా రంగనాయకి ఆలస్యంగా వచ్చింది. "ఏంటవ్వా, ఇవాళ కూడా ఆలస్యంగా వచ్చావు. అబ్బాయి బడికి టైమైపోతూంది" అన్నది విసుక్కుంటూ.

"అక్కడ వృద్ధాశ్రమంలో ఇచ్చేసి వచ్చేసరికి లేటౌతూందమ్మా. రేపట్నుంచి మరికాస్త తొందరగా అక్కడికి వెళ్తాలే" అన్నది.

ఇంతకుముందు తన బోణీ చాలా రాశియైనదని, హస్తవాసి మంచిదనీ తెగ పొగిడే రంగనాయకి ఇప్పుడిలా మాట్లాడేసరికి వనజ మనసులో 'ఈగో' కొద్దిగా దెబ్బతిన్నది.

"అంతేకాదమ్మా, ఇప్పుడక్కడ వంటకు కూడా నేనే కుదురుకున్నాను. వాళ్లందరికీ వండి పెట్టేందుకు నెలకు రెండువేల రూపాయల జీతం కూడా ఇస్తానన్నారు" రంగనాయకి ముఖంలో పట్టనలవిగాని సంతోషం కనిపించింది.

"అంటే కాయగూరల వ్యాపారం మానేస్తావా?" ప్రతిరోజూ తాజా కాయగూరలు ఇంటివద్దే తెచ్చిస్తూంటే హాయిగా అనిపించేది. ఇకముందు అలా కాక రెండు కిలోమీటర్ల దూరం ఉండే మార్కెట్‌కు వెళ్లడం తలుచుకుంటేనే నీరసం ముంచుకొచ్చింది వనజకు.

"అబ్బే, అదేమీ లేదమ్మా. మీకొక్కకేళ్లకే కాదుగదా. డజను మందికి ఇస్తున్నాను. ఇప్పుడిక ఆశ్రమానికి కూడా ఇవ్వాలి. ఈ పని ఎప్పటికీ ఉండేదే" అన్నది స్థిరంగా.

వనజ మనసు తేలికపడింది. 'తనెక్కడికెళ్తే నాకేం, కాయగూరలొస్తాయి" అనుకుంది. అప్పట్నుంచీ రంగనాయకిలో ఏదో నూతనోత్సాహం కనిపించసాగింది. నాలుగు రోజుల తరువాత ఓసారి వనజ ఆమెతో మాట కలిపింది "మీ ఇంట్లో ఎవరుంటా రవ్వా?" మాట్లాడలేదు రంగనాయకి వినిపించలేదేమో అనుకుని ప్రశ్న రెట్టించింది.



"అబ్బే, అదేమీ లేదమ్మా. మీకొక్కకేళ్లకే కాదుగదా. డజను మందికి ఇస్తున్నాను. ఇప్పుడిక ఆశ్రమానికి కూడా ఇవ్వాలి. ఈ పని ఎప్పటికీ ఉండేదే" అన్నది స్థిరంగా. వనజ మనసు తేలికపడింది. 'తనెక్కడికెళ్తే నాకేం, కాయగూర లొస్తాయి" అనుకుంది. అప్పట్నుంచీ రంగనాయకిలో ఏదో నూతనోత్సాహం కనిపించసాగింది. నాలుగు రోజుల తరువాత ఓసారి వనజ ఆమెతో మాట కలిపింది "మీ ఇంట్లో ఎవరుంటా రవ్వా?" మాట్లాడలేదు రంగనాయకి వినిపించ లేదేమో అనుకుని ప్రశ్న రెట్టించింది.

"వినిపించిందమ్మా. చెప్పుకునేందుకు ఎవరూ లేరు. ప్రస్తుతం నేనుండేది కూడా ఈ కొత్తగా పెట్టిన వృద్ధాశ్రమంలోనే" అన్నది.

షాక్ తగిలినట్టైంది వనజకు. "నీకెవరూ లేరా? ఇంతకు ముందెక్కడ ఉండేదానివి?" "లేకేం. ముగ్గురు కొడుకులున్నారు. అంతక్రితం బాడుగ ఇంట్లో ఉండేదాన్ని... ఒంటరిగా. ఆయనున్నంత కాలం అందరం ఒక్కటిగా ఉండేవాళ్లం. తరువాత వాళ్లంతా ఎవరికివారే వెళ్లిపోయారు. నేనున్నానన్న సంగతే మర్చిపోయారు. మధ్యతరగతి బతుకులింతే. సంతోషంగా బాధను అనుభవించలేవు, బాధను సంతోషంగా స్వీకరించలేవు. ఆయన బతికున్నంత కాలం రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నంతలో బాగానే చదివించాలని ప్రయత్నించారు. వాళ్లకు చదువులు వంటబట్టకపోతే ఆ తప్పు ఈయనది కాదుగా! ఐనా, మా కోసం ఏం చేశావంటూ దెప్పిపొడిచారు. చివరికి తనకంటూ ఒక పూరి గుడిసె కూడా వేసుకోలేక పోయారాయన. ఆయనుండగానే అందరికీ పెళ్లిళ్లు చేసేశారు. ఆయన అందనంత దూరం వెళ్లాక కన్నతల్లినన్న అభిమానం లేకుండా నన్నిలా వదిలేసి తమ దారి తాము చూసుకున్నారు. పెళ్లవ్వగానే పెళ్లాం బెల్లంగానూ తల్లి అల్లంగానూ కనిపించారు. ఆ వయసలాంటిది. బెల్లంలోని తీయదనం కనిపించింది. అల్లంలోని సుగుణాలు కనిపించవు. ఇప్పటికి మూడేళ్లయ్యాయి. అప్పుడప్పుడూ కనబడతారు. దూరపు బంధువులను పలకరించినట్టు పలకరిస్తారు. ఎవరి మానాన వాళ్లు వెళ్లి పోతారు. కోడళ్లు కనీసం పలకరించరు. పిల్లలను పలకరించనివ్వరు. ఎందుకలా చేస్తారో తెలియదు. నేను కూడా ఆడదాన్నే ఐనా వాళ్ల మనసులో ఏముందో తెలుసుకోలేక పోయాను. ఇలా బతుకు ఈడుస్తున్నాను" చెప్పడం ఆపి పెద్దగా నిట్టూర్చింది రంగనాయకి.

ఐదు నిమిషాలు స్తబ్దుగా గడిచాయి. గంప నెత్తికెత్తుకుని లేచింది రంగనాయకి.

"నా బిడ్డలు నన్నిలా వదిలేశారంటే అది నా పెంపకంలో లోపమా, వాళ్లను కట్టుకున్నవాళ్ల సామర్థ్యమా అర్థం చేసుకోలేకున్నాను. ఒకే మాట చెప్పదల్చు కున్నానమ్మా. నీక్కూడా ఒక్కగానొక్క కొడుకున్నాడు. వాణ్ణి జాగ్రత్తగా పెంచండి, పెరిగి పెద్దయ్యాక మిమ్మల్ని వదిలేయకుండా ఏం చెయ్యాలో ఇప్పుడే ఆలోచించుకోండి" అని బయలుదేరింది.

వనజ మనసులో ఏదో అశాంతి రగులుతూంది. రంగనాయకి మాటలు విన్నప్పట్నుంచీ ఏదో చెప్పలేని అవస్థకు గురవుతూంది. ఆరోజు రాత్రి నిద్రలో ఏవో పలవరింతలు! సరిగ్గా నిద్ర పట్టలేదు. దిగ్గున లేచి కూర్చుని ప్రశాంతంగా నిద్రపోతున్న తన పదేళ్ల కొడుకు వంక తదేకంగా చూసింది వనజ. దిగ్గున లేచి కూర్చున్న భార్యవంక విచిత్రంగా చూసిన కేశవులు "ఏమైంది వనజా?" అనడిగాడు అర్థం కాక,

అతనివంక తదేకంగా చూసి "ఏం లేదు... ఏం లేదు" అనేసి పడుకుంది. ఐతే అనుక్షణం రంగనాయకి మాటలే గుర్తుకొస్తున్నా విపరీతమైన అశాంతితో కునుకు పట్టలేదు. తమ ఒక్కగానొక్క కొడుకు పెద్దవాడై పెళ్లయ్యాక తమను దూరంగా ఉంచేసినట్టు ఊహించుకుని వణికింది. అల్లారు ముద్దుగా, అతి గారాబంగా పెంచుకున్న కొడుకు అలా చేస్తే తను తట్టుకోగలదా? ఆ ఊహే ఆమెను ఆరోజు రాత్రంతా నిద్రకు దూరం చేసింది.

* * *

నాలుగు రోజులు గడిచాక ఒకరోజు ఉదయం ఎప్పటిలాగే కాయగూరలతో బయలుదేరింది రంగనాయకి. ఆమె మనసంతా సంతోషంగా ఉందని ముఖమే చెబుతూంది. దివ్య తేజస్సుతో వెలుగుతున్న ఆమె ముఖాన్ని గమనించి "ఏంటవ్వా, ఈరోజు చాలా సంతోషంగా ఉన్నట్టున్నావు?" అనడిగింది వనజ.

"ఆశ్రమంలో ఒక పంతులు తన బిడ్డ దగ్గరి నుంచి ఉత్తరమొచ్చిందని సంతోష పడితేనూ అది చూసి నాక్కూడా సంతోషమేసింది. రెండేళ్లయ్యాక ఉత్తరం ముక్క రాశాడట. ఆ బిడ్డకు ఇప్పటికైనా బుద్ధి కుదిరింది. మరో ఉత్తరంలో పిల్చుకెళ్తానని రాస్తే బాగుండు. చూద్దాం ఆ భగవంతుడు ఎలా రాసిపెట్టాడో ఆ ముసలాళ్లకు" అంటూ కాయగూరల పని కానిచ్చి బయలుదేరింది రంగనాయకి. అలా మరో వారం గడిచింది.

ఆరోజు రంగనాయకి వచ్చి "అమ్మా. నేను తీర్థ యాత్రలకు వెళ్తున్నాను. ఓ వారం రోజులు ఎలాగైనా సర్దుకో" అన్నది.

"ఎప్పుడు బయలుదేరేది?" అన్న ప్రశ్నకు "ఇవాళ సాయంత్రమే. అన్నట్టు చెప్పడం మర్చాను. ఆ పంతులు వాళ్లబ్బాయి వాళ్లను తీసుకెళ్తానని రాశాడట. దేవుడిన్నాళ్లకు ఆ బిడ్డకు మంచి బుద్ధినిచ్చాడు. ఇప్పుడు కూడా పంతులు వెళ్లనంటాడే! అది కొడుకు రాసిన ఉత్తరం కాదట. కోడలు రాసిందట. ఇంట్లో పనంతా ఒంటరిగా చేసుకోలేక సతమతమౌతూ సహాయం కోసం పిలిపించుకుంటూందేమో

అనుకుంటున్నాడు. ఇంటెడు చాకిరీ ఒంటి చేత్తో చేస్తుందా ముసలావిడ, అదీ ఆయన బాధ. కట్టుకున్న దాన్ని అదే కదా కంట్లో పెట్టి కాపాడుకోవడమంటే. వాళ్ళు ఏ ఉద్దేశ్యంతో పిలిచినా, సంబంధాలు తెగిపోయాక పిలిచే పిలుపు, ఆప్యాయతను కూడా సందేహించే పరిస్థితులు వస్తాయన్నది సత్యం. నేనాయనతో చెప్పేశాను, 'పెద్దాయనా! నాల్రోజులు చూడు, నచ్చితే ఉండు లేకుంటే మీకిక్కడ జాగా ఉండనే ఉందిగా' అన్నాను. ఏం చేస్తాడో చూడాలి. నేను యాత్రనుంచి తిరిగొచ్చేసరికి అక్కడే ఉంటాడో, వెళ్లుంటాడో తెలీదు. చూద్దాం'' అంటూ గంప నెత్తుకుని బయలుదేరింది.

* * *

వారం తిరిగాక ఎప్పటిలాగే ఉదయం కాయ గూరల గంప నెత్తినెట్టుకుని "వంకాయలూ, బెండ కాయలూ" అంటూ సాగదీసి అరుస్తూ వచ్చింది రంగనాయకి. అలవాటు ప్రకారం వనజ ఇంటికే ముందుగా వచ్చింది.

"ఏం అవ్వా, అన్నిచోట్లా దర్శనాలు బాగా జరి గాయా?" వనజ అనడిగింది గంపలోని కాయ గూరలు పరీక్షిస్తూ, కుతూహలంగా.

"బాగానే జరిగిందమ్మా. అన్నిచోట్లా దేవుడుంటా డంటారుగానీ ఆ స్థలాలకు వెళ్లినప్పుడు కలిగే భక్తి వేరు. ఇక్కడ గుళ్లలో ఆ భక్తి పారవశ్యం రాదు. వెంకటేశ్వరుణ్ణి చూడాలంటే తిరుపతికే, రామయ్యను దర్శించుకోవాలంటే భద్రాచలమే వెళ్లాలి. రంగ నాథుణ్ణి చూడాలంటే శ్రీరంగమే వెళ్లాలి" అన్నది పరవశంగా.

అంతలో "అమ్మాయ్, ఇవాళ టిఫిన్ ఏం చేద్దాం?" అంటూ ఒక పెద్దావిడ బయటికి వచ్చింది. ఆమెను చూసిన రంగనాయకి ఆశ్చర్యపోయింది.

ఆమెను ఎక్కడో చూసినట్టనిపించి తక్కున గుర్తుతెచ్చుకుంది. అదే సమయంలో బైట వాకింగ్‌కు వెళ్లి తిరిగొచ్చిన మరొక వ్యక్తిని చూసింది. ఇద్దరూ బాగా పరిచయమున్న వాళ్లే. 'పక్కవీధి వృద్ధాశ్రమం లోని ప్రకాశరావు దంపతులు' అంటే... ప్రకాశరావు కేశవులు తండ్రా! వీళ్లు వనజకు అత్తమామలా!

రంగనాయకిని చూడగానే దంపతులిద్దరూ ఆశ్చర్యపోయారు. "రంగమ్మా. బాగున్నావా? నువ్వే మిటి ఇక్కడా?" అంటూ ఆశ్చర్యం వెలిబుచ్చారు.

"రెండేళ్లుగా ఈ ఇలాకాలో అందరికీ కాయగూర లిచ్చేది నేనే గదమ్మా" అన్నది. ఆ ముసలి దంపతు లను చూసిన రంగనాయకి మనసు సంతోషించింది. ఐతే అంతలోనే 'ఇంతకాలం తానెంతో మంచిది అని అంచనా వేసుకున్న వనజ, ఈ వయసుమళ్లిన వాళ్లను తమ కొడుకు నుంచి దూరంచేసిందన్న నిజం జీర్ణించుకోలేకపోయింది. కొడుకు కోడళ్లలో తప్పెవరి దన్న మీమాంసలో పడిన రంగనాయకి ఆ క్షణంలో చూసిన చూపు వనజను నిలువునా దహించి వేసింది.



**అంతలో "అమ్మాయ్, ఇవాళ టిఫిన్ ఏం చేద్దాం?" అంటూ ఒక పెద్దావిడ బయటికి వచ్చింది. ఆమెను చూసిన రంగనాయకి ఆశ్చర్య పోయింది. ఆమెను ఎక్కడో చూసినట్టనిపించి తక్కున గుర్తుతెచ్చుకుంది. అదే సమయంలో బైట వాకింగ్‌కు వెళ్లి తిరిగొచ్చిన మరొక వ్యక్తిని చూసింది. ఇద్దరూ బాగా పరిచయమున్న వాళ్లే. 'పక్కవీధి వృద్ధాశ్రమం లోని ప్రకాశరావు దంపతులు' అంటే... ప్రకాశరావు కేశవులు తండ్రా! వీళ్లు వనజకు అత్తమామలా! రంగనాయకిని చూడగానే దంపతులిద్దరూ ఆశ్చర్యపోయారు. "రంగమ్మా. బాగున్నావా? నువ్వే మిటి ఇక్కడా?" అంటూ ఆశ్చర్యం వెలిబుచ్చారు.**


వృద్ధ దంపతులిద్దరూ లోపలికెళ్లాక, "అవ్వా, నీ ఉపకారం ఈ జన్మకు మరువలేను. నీ మాటలతో దారితప్పిన నన్ను దారిలో పెట్టావు. రాబోయే తరానికి కావలసినదేమిటో చెప్పి నన్ను మేల్కొలిపావు. అర్థంలేని భేషజాలతో బంధాలు తెంచుకోవాలను కున్నాను. నువ్వన్నది నిజమే. బాంధవ్యాలు గుర్తించ కుంటే జరిగే అనర్థాలు కళ్లారా చూశాను. వాటికి నేను కూడా కారణమైనందుకు బాధగా ఉంది. నీకు తెలియకుండానే మా కుటుంబానికి మహోపకారం చేశావు" అని సజల నయనాలతో రెండు చేతులు జోడించింది.

వనజ మాటలకు ఇహలోకంలోకి వచ్చింది. అంటే తన మాటలు ఆమె మనసు మీద ప్రభావం చూపడంవల్ల తనలో పరివర్తన కలిగింది. భవిష్యతులో తనకు కలగబోయే అనర్థానికి భయపడి భర్తకు చెప్పి తనే ఒకటికి రెండు ఉత్తరాలు రాసి వాళ్లను చేరదీయించిందన్నమాట. పరివర్తన సహజ సిద్ధంగా కలిగింది కాకున్నా, ఎలాగైతేనేం తనకు తెలియకుండానే తన వలన ఆ కుటుంబం ఒక్కటై నందుకు సంతోషించింది.

మనసు పొరల్లో ఆలోచనలు మాత్రం వీడలేదు. తన బిడ్డలు తనను చేరదీస్తారో లేదో తెలియదు. ఐతే మార్పు అనివార్యమైన ఈ ప్రపంచంలో తన బిడ్డలు కూడా మారుతారన్న చిన్న ఆశ మాత్రం కలిగించిందా సంఘటన..

ప్రస్తుతానికైతే తనకంటూ ఎవరూలేని పరిస్థితుల్లో కనీసం తనమూలంగా ఇతరులు బాగుపడితే అందులోనే తన ఆనందాన్ని వెదుక్కోవడం మంచిదని పించింది.

"నువ్వన్నట్టు మా అత్తమామలకు పట్టిన గతే నాకూ పట్టకూడదంటే కొన్ని విషయాలు నచ్చకున్నా సర్దుకుపోవాలి. అందుకు నేను సిద్ధంగా ఉన్నాను. మా అబ్బాయికి ఇప్పటినుంచే బాంధవ్యాలంటే ఏమిటో తెలిపితే, పెద్ద వాళ్ల ప్రేమాభిమానాలు రుచి చూపిస్తే భవిష్యతులో వాడుకూడా తన పిల్లలకు వాళ్ల నాన్నమ్మ, తాతల గురించిన అనుభవాలు చెప్పేలా చేస్తాడు. సమాజం బలపడాలంటే బంధాలు అను బంధాలు చాలాముఖ్యం" అంటున్న వనజ మాటలకు అనాలోచితంగానే తలూపుతూ గంప నెత్తి కెత్తుకుని బయలుదేరింది రంగనాయకి. ఎప్పటికైనా తన బిడ్డలుకూడా వాస్తవాన్ని అర్థం చేసుకుని తనను చేర దీస్తారన్న ఆశ మనసు మూలన ఉదయించింది. ★





**పేదరికం, వెనుకబాటుతనం ఎక్కడ ఉంటే, క్రైస్తవ మిషనరీలు, ఇస్లామిస్టుల కన్ను అక్కడ ఉంటుంది. ముఖ్యంగా ఒడిషా రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో దుర్భర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను క్రైస్తవంలోకి మార్చేందుకు జరిగిన ప్రయత్నాలు, వాటికి ప్రతిఘటనలకు ఉదాహరణలే గ్రహం స్టెయిన్స్, స్వామి లక్ష్మణానంద సరస్వతి హత్యోదంతాలు. అమాయకులైన గిరిజనులను మతాంతరీకరిస్తూ, అనేక ఘోరాలకు పాల్పడుతున్న గ్రహం స్టెయిన్స్, అతడి కుమారులతో కలిసి హత్యకు గురికాగా, మతాంతరీకరణలను వ్యతిరేకించి, ప్రతిఘటిస్తున్నందుకు వేదాంత కేసరి స్వామి లక్ష్మణానంద సరస్వతి దారుణ హత్య జరిగింది. రెండు హత్యలూ ఎనిమిదేళ్ల తేడాతో జరిగినప్పటికీ, అంతర్లీనంగా ఉన్న కారణం ఒక్కటే– మతాంతరీకరణ. రెండు హత్యలకు మధ్య ఎనిమిదేళ్ల కాలవ్యవధి ఉంది. అంటే, రాష్ట్ర ప్రభుత్వం మిషనరీ కార్యకలాపాలను నిలువరించడంలో అలసత్వం వహించింద న్నమాట! ఈ మతాంతరీకరణ భూతం ఇంకా దేశాన్ని పట్టి పీడిస్తోందనేందుకు ఇటీవలే అలహాబాదు హైకోర్టు ఇచ్చిన తీర్పే సాక్ష్యం. పౌరులు తమ మతాన్ని అనుసరించి, ప్రచారం చేసుకోవడానికి రాజ్యాంగం అనుమతిస్తుందే తప్ప మతాంతరీకరించడానికి కాదని, మతపరమైన హక్కులో ఇతరులను మతాంతరీకరించే హక్కును పొందుపరచలేదని స్పష్టం చేసింది.**

# హిందువులపై న్యాయ

కానీ అన్ని న్యాయస్థానాలూ అలహాబాదు, జార్ఖండ్ హైకోర్టులు అంత స్పష్టమైన తీర్పులు ఇవ్వడం లేదు. అనేక సందర్భాలలో కోర్టుల దృష్టిలో హిందువుల పట్ల జరిగిన నేరాలు పట్టించుకోదగినవి, ఘోరమైనవి కావు. కానీ, మరొక వర్గంపై జరిగిన నేరాలు అత్యంత దారుణమైనవి, వెంటనే చర్య తీసుకోదగినవి. హిందువులు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి తిరగబడినా అది న్యాయస్థానాల అభిప్రాయంలో ఘోరమైన పాపం. ఒడిషా రాష్ట్రానికి చెందిన కోర్టు మాత్రం గ్రహంస్టెయిన్స్ అనే మిషనరీ హత్య కేసులో దోషిగా 24 ఏళ్లకు పైగా శిక్షను అనుభవిస్తున్న దారాసింగ్ ఉరుఫ్ రబీంద్ర కుమార్ పాల్ విడుదలలో జరుగుతోంది అదే అనిపిస్తోంది.

**24 ఏళ్లుగా జైల్లో మగ్గుతున్న దారాసింగ్**

క్రైస్తవ మిషనరీ అయిన గ్రహం స్టెయిన్స్, అతని పిల్లల హత్య కేసులో 2000వ సంవత్సరంలో దారాసింగ్ అరెస్టు అయ్యాడు. అతడికి విధించిన మరణశిక్షను 2005లో హైకోర్టు జీవితఖైదుగా మార్చింది. అయితే, 2000వ సంవత్సరం నుంచీ పెరోల్ కూడా లేకుండా దారాసింగ్ జైల్లో మగ్గిపోతున్నాడు. ప్రపంచమంతా అతడి గురించి మర్చిపోయింది. కానీ, జులై 9వ తేదీన దారాసింగ్‌ను త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ ప్రముఖ న్యాయవాది విష్ణుశంకర్ జైన్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీం కోర్టు ఈ విషయమై ఒడిషా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందన్న విషయంతో సహా వివరాలను విష్ణుశంకర్ జైన్ 'ఎక్స్'పై పోస్టు చేశాడు.

దారాసింగ్ నిర్దేశిత 14 ఏళ్ల జైలుశిక్షను అనుభవించాడని, ఎటువంటి మినహాయింపులూ లేకుండా 24ఏళ్లు జైలులోనే ఉన్నాడని, అతడి తల్లి మరణించినప్పుడు అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు కూడా కోర్టులు అతడికి పెరోల్ ఇచ్చేందుకు తిరస్కరించారని జైన్ అందులో పేర్కొన్నాడు. ప్రస్తుతం 61 ఏళ్ల దారాసింగ్ రెండు దశాబ్దాల కిందట చేసిన పనికి పశ్చాత్తా పడుతున్నాడని కూడా అందులో ఆయన అన్నారు. తన పిటిషన్‌లో శిక్షపడిన వ్యక్తులను ముందస్తుగా విడుదల చేసేందుకు కోర్టులు అంగీకరించిన విషయాన్ని అతడు ప్రస్తావించాడు.

**రాజీవ్ గాంధీ హంతకులు**

రాజీవ్‌గాంధీ హంతకులలో ఒకడైన ఎజి పెరారివలన్ మరణశిక్ష ఖరారు అయి అనంతరం జీవిత ఖైదుగా మార్చినప్పటికీ, అతడిని కోర్టు ముందస్తుగానే విడుదల చేసింది. రాజీవ్‌గాంధీ హత్యకు గురైనప్పుడు అతడు మాజీ ప్రధాని అయినప్పటికీ ఆ హత్య కేసులో ఆర్.పి.రవిచంద్రన్, నళిని, మరికొందరిని విడుదల చేశారు. చిత్రమైన విషయం ఏమిటంటే, రాజీవ్ గాంధీ హత్య కేసులో ప్రధాన నిందితురాలు, దోషి అయిన నళినికి 2016లో తన తండ్రి అంతిమ సంస్కారాలకు వెళ్లేందుకు పెరోల్ ఇచ్చారు.

నిజానికి ఆమె జైలు నుంచి అది రెండవసారి పెరోల్‌పై బయటకు వెళ్లడం. మొదటిసారి, తన సోదరుడి వివాహానికి హాజరయ్యేందుకు ఆమె పెరోల్ నుంచి జైలు బయటకు వెళ్లింది. ఒక మాజీ ప్రధానిని హత్య చేసిన కేసులో దోషి అయిన నళిని తన 25ఏళ్ల జైలు జీవితంలో రెండుసార్లు పెరోల్ పొందింది. కానీ, ఒక మిషనరీని హత్య చేసిన కేసులో దారాసింగ్‌కు తన 25ఏళ్ల జైలు జీవితంలో ఒక్కరోజు కూడా పెరోల్ లేదా శలవు లభించలేదు.

**పెళ్లి చేసుకునేందుకు పెరోల్**

ఇటీవలే, గాంగ్‌స్టర్ వివాహం చేసుకునేందుకు మార్చి 2024లో పెరోల్ ఇచ్చారు. ఈ రకంగా పెళ్లి చేసుకునేందుకు, వివాహాలకు హాజరయ్యేందుకు, అంతిమ సంస్కారాల కోసమంటూ పెరోల్ పొందిన ప్రమాదకరమైన గాంగ్‌స్టర్లు, హంతకుల, రేపిస్టుల జాబితా చెప్పుకుంటూ పోతే చేంతాడు అంత అవుతుంది.


వాస్తవానికి, ప్రతి పాపికీ భవిష్యత్తు ఉంటుందని కోర్టులు తాత్వికంగా వ్యాఖ్యానిస్తూ పిల్లలపై అత్యాచారం చేసినవారిని క్షమించిన కేసులు కూడా ఉన్నాయి.

**దారాసింగ్‌ను విడుదల చేయవచ్చని సూచించిన జిల్లా మేజిస్ట్రేటు**

ఈ కేసులో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఔరియా జిల్లా మేజిస్ట్రేటు 2018లోనే సింగ్‌ను విడుదల చేయవచ్చంటూ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడు. కొయెంఝర్ జిల్లా జైలుకార్యాలయం అతడి సత్ప్రవర్తన గురించి 2022లో సర్టిఫికెట్ ఇచ్చింది. అయితే, అదే ఏడాది ఔరియా ఎస్పీ అందుకు అభ్యంతర పెట్టడంతో అతడిని విడుదల చేయలేదు.

### కీలకమైన సుప్రీం కోర్టు వ్యాఖ్యలు

దారాసింగ్ మరణశిక్షను జీవిత శిక్షగా మార్చాలన్న ఒడిషా హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీం కోర్టు 2011లో సమర్ధించింది. ఆ సమయంలో హిందువులను గ్రహం స్టెయిన్స్ మతాంతరీకరిస్తున్నందుకు అతడికి వ్యతిరేకంగా ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఒకవైపు, గ్రహం స్టెయిన్స్ అతడి ఇద్దరి మైనర్ కుమారులను పెట్రోల్ పోసి చంపడం నిజమే అయినా, ఆ పని చేయడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం అతడు చేస్తున్న మతపరమైన కార్యకలాపాలు – పేద గిరిజనులను క్రైస్తవంలోకి మతాంతరీకరించడంపై అతడికి బుద్ధి చెప్పడమంటూ సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.



# వ్యవస్థల సవతి ప్రేమ

అంతేకాదు, ఒత్తిడి, రెచ్చగొట్టడం, మతమార్పిడి లేదా ఒక మతం కన్నా మరొక మతం మెరుగైనదనే కారణంతో వేరొకరి విశ్వాసాలలో జోక్యం చేసుకోవడాన్ని సమర్ధించలేమన్నది నిర్వివాదం అంటూ కోర్టు అభిప్రాయపడింది.

### వామపక్షుల ప్రతిఘటన

వామపక్ష ఈకోసిస్టమ్ నుంచి వచ్చిన తీవ్ర ప్రతిఘటన కారణంగా, దారాసింగ్ ఈ హత్యకు పాల్పడడానికి కారణం క్రైస్తవ మిషనరీలు, వారి దుర్మార్గమైన మతపరమైన కార్యకలాపాల వల్ల ఉన్న ప్రమాదం అంటూ సుప్రీంకోర్టు చేసిన తన వ్యాఖ్యలను తొలగించుకోవలసి వచ్చింది.

### స్వామి లక్ష్మణానంద సరస్వతి కేసులోనూ అన్యాయం

ఒడిషాలోని కంధమల్ జిల్లాకు చెందిన స్వామి లక్ష్మణానంద 1965లో గోరక్ష ఉద్యమంలో చేరారు. అనంతరం, అక్కడ అటవీ ప్రాంతంలోని చక్రపాదలో గురుకుల విద్యాలయాన్ని, కళాశాలను నెలకొల్పి గిరిజనుల సామాజిక, మతపర అభివృద్ధి కోసం నాలుగు దశాబ్దాలకు పైగా పని చేశారు. ఈ కార్యకాలంలో చట్టవ్యతిరేకమైన, మోసపూరిత మతాంతరీకరణలను అడ్డుకోవడం, గోవధకు వ్యతిరేకంగా ప్రచారం, క్రైస్తవ మోసపూరిత భూకబ్జాదారుల బండారం బయట పెట్టడం వంటి కారణాల వల్లనే, ఆయనను లక్ష్యంగా చేసుకొని, వేటాడి హత్య చేశారు.

అంతకుముందు ఎనిమిదిసార్లు ఆయనపై హత్యా యత్నాలు జరిగాయి. తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా తగినంత భద్రతను కల్పించలేదు. స్వామీజీ హత్యానంతరం కంధమల్‌లో జరిగిన అల్లర్లలో దాదాపు 37మంది వ్యక్తులు మరణించినా, క్రైస్తవులకు అన్యాయం జరిగిందంటూ తీవ్రమైన ప్రచారం జరిగిందే తప్ప వాస్తవాలు బయటపెట్టే యత్నం చేయలేదు. అక్రమంగా ఆయుధాలను కలిగి ఉన్న క్రైస్తవ మిలిటెంట్లను అరెస్టు చేయడానికి బదులుగా పాలనా యంత్రాంగం హిందువులను అరెస్టు చేసింది.

చిత్రమైన విషయమేమిటంటే, కన్హయ్యా లాల్‌ను జిహాదీలు హత్య చేయడానికి కారణం నూపుర్ శర్మేనంటూ సుప్రీం కోర్టు ఆరోపించడం. మరొకవైపు, హిందువుల హననం విషయాన్ని ప్రస్తావించడంతోనే వారు చేసే వ్యాఖ్యలకు సామాన్యుల నుంచి విమర్శలు వచ్చినా ఇంతవరకూ ఏ సందర్భంలోనూ తొలిగించలేదు.

అక్కడి క్రైస్తవ స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలపై దర్యాప్తు చేయలేదు. ఈ ఘటనలో లక్ష్మణానంద సరస్వతితో పాటుగా ఐదుగురు మరణించారు. కానీ ప్రభుత్వం, న్యాయస్థానాల కళ్లకు నాడు అవి కనిపించ లేదు. నాటి కేంద్ర హోంమంత్రి శివరాజ్ పాటిల్ కంధమల్‌కు వచ్చినప్పటికీ, ఆయన క్రైస్తవ సెటిల్మెంట్లను, సహాయక శిబిరాలను సందర్శించారే తప్ప ఆశ్రమానికి రాలేదంటే కారణమేమిటో ఊహించవచ్చు.

ఈ ఘటనలలో విచక్షణారహితంగా హిందువులను అరెస్టు చేశారే తప్ప నాటి యూపిఏ ప్రభుత్వం నుంచి వారికి హామీగా ఎటువంటి ప్రకటనా వెలువడలేదు. పోలీసులు కూడా అసలు విషయం బయటకు రాకుండా, మొత్తం మావోయిస్టులపైనే కేసు నమోదు చేసి, క్రైస్తవ మిషనరీల నుంచి దృష్టి మళ్లించారు. మావోయిస్టుల హస్తం ఉన్నప్పటికీ, ఛార్జిషీటులో ఉన్నవారందరూ మావోయిస్టులే కావడం వల్ల ఈ అనుమానం కలుగుతుంది. ఐదేళ్లలో అందులో కొందరికి కోర్టులు కఠిన కారాగార శిక్ష విధించగా, మరికొందరు ఇప్పటికీ పట్టుబడలేదు!

### దారా సింగ్ నుంచి నూపుర్ శర్మ వరకూ

చిత్రమైన విషయమేమిటంటే, కన్హయ్యా లాల్‌ను జిహాదీలు హత్య చేయడానికి కారణం నూపుర్ శర్మేనంటూ సుప్రీం కోర్టు ఆరోపించడం. మరొకవైపు, హిందువుల హననం విషయాన్ని ప్రస్తావించడంతోనే వారు చేసే వ్యాఖ్యలకు సామాన్యుల నుంచి విమర్శలు వచ్చినా ఇంతవరకూ ఏ సందర్భంలోనూ తొలిగించ లేదు. ఇందుకు కారణం వామపక్ష ఈకో సిస్టమే నన్నది నిర్వివాదం.

హిందువులను గ్రహం స్టెయిన్స్ సహా పలువురు మిషనరీలు మతాంతరీ కరిస్తున్నా, మతపరమైన నేరాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకునేందుకు నిరాకరించడం వల్లే దారాసింగ్ ఈ నేరానికి పాల్పడ్డాడు, స్వామి లక్ష్మణానంద హత్యకు గురయ్యారన్నది నిర్వివాదం. ఈ రెండు కేసుల్లోనూ బాధితులకు న్యాయం జరగవలసిందే. ★



# ట్రంప్ మీద హత్యాయత్నం

అమెరికా అధ్యక్ష పదవికి రెండోసారి పోటీ పడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీద జూలై 13న పెన్సిల్వేనియా ప్రచార కార్యక్రమంలో హత్యా ప్రయత్నం జరిగింది. అయితే అది విఫలమయింది. ఆయన ప్రాణానికి ఎలాంటి అపాయం లేదని క్షేమంగా ఉన్నారని ప్రచార కార్యక్రమ ప్రతినిధి అసోసియేటెడ్ ప్రెస్‌కి తెలియచేశాడు. ట్రంప్‌పై హత్యాయత్నం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తన మిత్రుడు ట్రంప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బుల్లెట్ తన వైపునకు ఎలా దూసుకువచ్చినది తాను ఆ శబ్దాన్ని బట్ట ఎలా పసిగట్టినది ట్రంప్ తన సామాజిక మాధ్యమాలలో వెల్లడించారు. కుడిచెవి పై భాగంలో తూటా తగిలి, రక్తమోడింది. బెథేల్ పార్క్‌కు చెందిన థామస్ మాథ్యూ క్రూక్స్ (20) ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని లా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ గుర్తించాయి. బెథేల్ పార్క్ పెన్సిల్వేనియాలోనే ఉంది. అయితే హంతకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అక్కడికక్కడే కాల్చి చంపారు. ఇతడు రిపబ్లికన్ పార్టీ అభిమాని అని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పెన్సిల్వేనియాలో ట్రంప్ ప్రచార కార్యక్రమ వేదికకు 140 మీటర్ల దూరంలోని ఒక భవనం నుంచి హంతకుడు కాల్పులు జరిపాడు.ఏఆర్ 15 తరహా సెమీ ఆటోమేటిక్ రైఫిల్ అతడి శవం వద్ద దొరికింది. ట్రంప్ మీద హత్యాయత్నం జరగడం ఇదే మొదటిసారి కాదు.

# ఉత్తరాఖండ్‌లో ఇక ఉమ్మడి పౌరస్మృతి




భారతదేశంలో సరికొత్త ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ ఘనత సాధించింది. గోవాలో ఉమ్మడి పౌరస్మృతి ఉన్నప్పటికి దాని స్వరూపస్వభావాలు కొంచెం భిన్నమైనవి. వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం, భరణం వంటి అంశాలలో ఇక పౌరులందరికీ ఒకే విధమైన చట్టాలు వర్తింపచేస్తారు. ఇది గిరిజనులకు వర్తించదు. ఈ సందర్భం దేశ చరిత్రలోనే కీలకమని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగంలోని 44వ ఆర్టికల్ పౌరులందరికీ ఉమ్మడి పౌరస్మృతిని వర్తింపచేయాలని ఆదేశిస్తున్నది. ఆ బాధ్యత ప్రభుత్వానికి ఉందని కూడా ఆ ఆర్టికల్ చెబుతున్నది. కానీ కాంగ్రెస్ సహా చాలా రాజకీయ పార్టీల బుజ్జగింపు ధోరణి గడచిన ఏడున్నర దశాబ్దాలుగా ఈ రాజ్యాంగ సూత్రాన్ని అటకెక్కించింది. ఆఖరికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఈ చట్టం తీసుకువచ్చే ప్రయత్నం ఆరంభించింది. ఈ పని రాష్ట్రాలు కూడా చేయవచ్చు కాబట్టి ఉత్తరాఖండ్‌లోని బీజేపీ ప్రభుత్వం ఉత్తరాఖండ్ ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) చట్టం 2024ను అమలులోకి తెచ్చింది. 2022 ఎన్నికలలో బీజేపీ ఈ మేరకు హామీ కూడా ఇచ్చింది.

యూసీసీ నిర్మాణానికి 2022లోనే సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి రంజనా ప్రకాశ్ దేశాయ్ నాయకత్వంలో ఐదుగురు సభ్యుల సంఘాన్ని నియమించింది. ప్రజల నుంచి 60,810 సూచనలు స్వీకరించింది. ఫిబ్రవరి 2,2024న ఈ సంఘం తన నివేదికను ఇచ్చింది. ఫిబ్రవరి 4న ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మార్చి 13న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ జూలై 10న సెక్యులర్ భారతదేశంలో విడాకులు తీసుకున్న ఏ మహిళ అయినా భరణానికి అర్హురాలేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉత్తరాఖండ్ ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. విడాకుల అనంతర చర్యలు అందరికీ సమానమేనన్నది యూసీసీలోని అంశమే. ఉత్తరప్రదేశ్ కూడా ఉమ్మడి పౌరస్మృతిని తెచ్చే పనిలో ముందు ఉన్నది. ఇంకా పలు బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఆ పనిలో ఉన్నాయి. కేంద్రం యూసీసీని అమలులోకి తెస్తే ఆ చట్టమే రాష్ట్రాలకీ వర్తిస్తుంది. ★

# కాంగ్రెస్ అంతర్జాతీయ అబద్ధం




అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ జూలై 11న ఒక భారత రాజకీయ నాయకుడితో మాట్లాడారు అని ఒక వార్త వచ్చింది. దానితో ఆ పార్టీ కార్యకర్తలు మా నాయకుడి స్థాయి అంతర్జాతీయ స్థాయికి చేరింది, కీర్తి వినువీధులలో విహరిస్తున్నదని సంబరాలు చేసుకున్నారట. సామాజిక మాధ్యమాలను హోరెత్తించేశారట. కానీ అది ఒట్టి అబద్ధమని అమెరికా ఉపాధ్యక్షురాలి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేయవలసి వచ్చింది. ఆ భారత రాజకీయ నాయకుడు ఎవరో కాదు, రాహుల్ గాంధీ. సరే, సంబరాలు చేసుకున్నది, ఇప్పుడు కార్పొరేటర్‌గా ఒక కాంగ్రెస్ నాయకుడు నెగ్గినా అది మోదీ తిరోగమనంగా భాష్యం చెబుతున్న కాంగ్రెస్ పార్టీ. పైగా మతిమరుపు బైడెన్ స్థానంలో కమలా హ్యారిస్‌కు అధ్యక్ష అభ్యర్థి అవకాశం రావచ్చునన్న వార్తల నేపథ్యంలో మా నేత రాహుల్‌తో ఆమె ఫోన్‌లో మాట్లాడారని కూడా కాంగ్రెస్ వారు వివరించారు. అయితే దొంగకు తేలు కుట్టినట్లు అధినాయకత్వం మౌనంగా ఉండిపోయింది. పోనీ కార్యకర్తల ఆనందంగా ఉన్నారు చాలు అనుకున్నారు కాబోలు. అయితే మా ఉపాధ్యక్షురాలు ఎవరితోను ఫోన్‌లో మాట్లాడలేదని వీపీ కార్యాలయం స్పష్టం చేసింది. అయినా ఆగకుండా కాంగ్రెస్ కార్యకర్తలు మా నాయకుడు ఆమె కుశలం కనుకున్నారంతే అని సరిపెట్టారు. ఇంకానయం, కమలా హ్యారిస్ భారత సంతతి మహిళ, పైగా పేరులో కమలం ఉంది. కాబట్టి బీజేపీ వాళ్లే ఆమె చేత ఇలా మాట్లాడించారని ఎవరూ అనలేదు. ★



# కశ్మీర్‌లో తలుపులు తెరుచుకున్న మరొక ఆలయం

దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా ఉమా నగరి బ్రరియన్‌గాన్‌లో ఉన్న ఉమా భగవతి ఆలయం 34 సంవత్సరాల తరువాత తిరిగి భక్తుల దర్శనం కోసం సిద్ధమైంది. జూలై 14న కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ సమక్షంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. జీర్ణోద్ధరణ గావించిన ఈ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయం తిరిగి దర్శనానికి సిద్ధమయినందుకు స్థానిక హిందువులతో పాటు పలువురు ముస్లింలు కూడా సంతోషం వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొనడానికి వచ్చిన హిందువులకు ముస్లింలు స్వాగతం పలికారు. ఈ ఆలయం నిర్మించిన స్థలానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. బ్రహ్మకుండం, విష్ణుకుండం, రుద్రకుండం, శివశక్తి కుండాల నడుమ ఈ క్షేత్రం ఉంది. 1990 నాటి ముస్లిం మతోన్మాదం, కశ్మీరీ పండిత్‌ల ఊచకోత సమయంలో ఈ ఆలయాన్ని దుండగులు ధ్వంసం చేశారు. 'ఉమా భగవతి ఆలయాన్ని పునరుద్ధరించి, పూజాదికాలకు అవకాశం కల్పించడం కశ్మీరీ పండిత్‌లకి ఎంతో సంతోషం కలిగించింది. ఇంతకాలానికి మళ్లీ అమ్మవారి పూజలో పాల్గొనడం మాటలకు అందని అనుభూతిని కలిగించింది' అన్నారు రంజన్ జోత్సి. చాలాకాలం తరువాత తలుపులు తెరుచుకోవడంతో భక్తులు వెల్లువెత్తారని జోత్సి అన్నారు. ఆయన అనంతనాగ్ నుంచి వచ్చారు. ఉమా భగవతి ఆస్థాన్ ట్రస్ట్ ఈ ఆలయం జీర్ణోద్ధరణ పనులు చేపట్టింది. రాజస్థాన్‌లో చెక్కించిన అమ్మవారి విగ్రహాన్ని యజ్ఞం తరువాత ప్రతిష్ఠించారు. దీనితో దక్షిణ కశ్మీర్‌లో హిందూ దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమానికి ఊపు వచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ★



## కాంగ్రెస్ కుమ్ములాటల మధ్యనే దొంగ

ఇంత అమానుషమైన కేసు, మానవ హక్కుల ఉల్లంఘన అరుదుగానే ఉంటాయి. 1994లో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ మీద మోపిన గూఢచర్యం కేసు ఏమిటి? నాటి కేరళ రాష్ట్ర కాంగ్రెస్‌లోని కె. కరుణాకరన్, ఏకే అంటోనీ వర్గాల రగడ, పోలీస్, నిఘావర్గాల అత్యుత్సాహమే కారణమని సీబీఐ తేల్చింది. దీని ఫలితం ఏమిటి? నంబి నారాయణన్ అనే గొప్ప శాస్త్రవేత్త జీవితం కకావికలు కావడం. ఆయన కుటుంబం హింసకు గురికావడం. అన్నింటికీ మించి దాదాపు రెండు దశాబ్దాలు ఆ గొప్ప శాస్త్రవేత్త జీవితం అంధకారంలో ఉండిపోయి, దేశానికి విలువైన సేవలు అందకుండా పోవడం. ఇదే ఇస్రో గూఢచర్యం కేసు. అధికార దుర్వినియోగానికి ఈ కేసు కొండగుర్తు అని సీబీఐ వ్యాఖ్యానించింది.

కేరళ స్పెషల్ బ్రాంచ్ అధికారి మాల్దీవుల నుంచి వచ్చిన ఒక మహిళ మీద అక్రమంగా బనాయించిన కేసును న్యాయబద్ధమైనదేనని నమ్మించడానికి నంబి నారాయణన్ మీద గూఢచర్యం కేసును బనాయించాడని సీబీఐ తన చార్జ్‌షీట్‌లో పేర్కొన్నది. ఈ కేసు కొందరు నిఘా విభాగం అధికారుల అక్రమ చర్య అని ఆరోపణలు రావడంతో 2021లో సుప్రీం కోర్టు పూర్తి దర్యాప్తునకు ఆదేశించింది. దీనితో దర్యాప్తును ఆరంభించిన సీబీఐ జూలై 10న తిరువనంతపురం జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు చార్జిషీట్ సమర్పించింది. భారత అంతరిక్ష పరిశోధనలను పాకిస్తాన్‌కు చేర్చడానికి వచ్చిన ఇద్దరు మాల్దీవుల మహిళలకు నంబి ఆ రహస్యాలను అప్పగించాడని ఆరోపణ.

మాల్దీవుల పౌరురాలు మరియం రషీదా అనుమతించిన సమయం కంటే ఎక్కువ కాలం ఉన్నదని కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. నిజానికి ఇది కూడా దొంగ కేసే. ఇందులో ఎస్. విజయన్, సీబీ మాథ్యూస్, కెకె. జాషువ, ఆర్‌బీ శ్రీకుమార్, పీఎస్ జయప్రకాశ్ అనే అధికారులు కూడా ఉన్నారు. రషీదాతో పాటు మరొక మాల్దీవుల మహిళ ఫౌజియా హసన్, ఇస్రో ఉద్యోగులు డి. శశికుమారన్, నంబి నారాయణన్‌ను ఇందులో



## మదర్సాలలో ఇతర మతాల బాలలు ఉంటే హక్కుల ఉల్లంఘనే

మదర్సాలంటే ఇస్లాంలో కొత్త తరాలను భాగస్వాములను చేయడానికి ఉద్దేశించినవి. ఇదే కాకుండా అవి ఇంకా చాలా చేస్తూ ఉంటాయి. ఇస్లాం తప్ప మరొకటి బోధించని మదర్సాలలో ఇతర మతాల బాలబాలికలు ఉన్నారా? ఉన్నారనే చెబుతున్నారు బాలల హక్కుల రక్షణ జాతీయ కమిషన్ అధ్యక్షురాలు ప్రియాంకా కనుంగో. అంతేకాదు, మదర్సాలలో ఇతర మతాల బాలబాలికలను బలవంతంగా ఉంచడం చట్టవిరుద్ధమని, బాలబాలికల హక్కుల రక్షణకు భంగమని ఆమె తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎక్స్‌లో ఆమె ఉటంకించిన అంశాలు: మదర్సాలంటే (బాలలను) ముస్లిం మత విద్యలో భాగస్వాములను చేసే కేంద్రాలు. అలాగే విద్యాహక్కు చట్టం పరిధిలో లేనివి. కాబట్టి హిందువుల పిల్లలు, ముస్లిమేతరులైన బాలలను మదర్సాలలో ఉంచడం వారి రాజ్యాంగ హక్కులను ప్రాథమిక హక్కులను హరించడమే కాదు, సమాజంలో మత విద్వేషాలకు కారణమవుతుంది. అందుకే మదర్సాలలో ఉన్న ముస్లిమేతర బాలలను పాఠశాలల్లో చేర్చమని బాలల హక్కుల జాతీయ కమిషన్ అన్ని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నది. అప్పుడు మాత్రమే వారు రాజ్యాంగం ప్రసాదించిన విద్యాహక్కును పొందగలరు.

ఈ మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఆదేశాలు జారీ చేసిన సంగతిని కూడా ప్రియాంక తన ఎక్స్‌లో తెలియచేశారు.

ఈ ఆదేశం మీద జమాత్ ఎ హింద్ చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్నదని, దానిని నమ్మవద్దని యూపీ




## మణిపూర్ నుంచి సుప్రీంకోర్టుకు తొలి న్యాయమూర్తి

మణిపూర్ ఏర్పడి యాభయ్‌సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో సుప్రీం కోర్టు కొలీజియం ఆ రాష్ట్రానికి చక్కని కానుకను అందించింది. ఆ రాష్ట్రం నుంచి తొలిసారి జస్టిస్ ఎన్. కోటీశ్వర్‌సింగ్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా అవకాశం కల్పించింది. జస్టిస్ సింగ్ ప్రస్తుతం జమ్ముకశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జస్టిస్ సింగ్, మద్రాస్ హైకోర్ట్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్. మహాదేవన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించవలసిందిగా కోలీజియం జూలై 11న కేంద్రానికి సిఫారసు చేసింది. రాష్ట్రం ఏర్పడి యాభయ్ సంవత్సరాలు గడిచిన మణిపూర్‌కు దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రాతినిధ్యం కల్పించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ హృషీకేశ్‌రాయ్‌లతో కొలీజియం ఏకగ్రీవంగా తీర్మానించింది. వెనుకబడిన వర్గాలవారికికూడా దేశ అత్యున్నత న్యాయవ్యవస్థలో భాగస్వామ్యం కల్పించాలన్న ఉద్దేశంతో అదే వర్గానికి చెందిన జస్టిస్ మహాదేవన్‌కు స్థానం ఇచ్చారు. పలు హైకోర్టులకు కూడా న్యాయమూర్తులను కొలీజియం ఎంపిక చేసింది.



# గూఢచర్యం కేసు



ఇరికించారు.

సెప్టెంబర్ 20,1994న ఈ ఉదంతానికి తెర లేచింది. రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి విజయన్ మరియం మీద కేసు నమోదు చేయడంతో కేరళలో రాజకీయ దుమారం లేచింది. ఇలాంటి కేసు బనాయించిన అధికారిని సమర్థించినందుకు కె. కరుణాకరన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అసమ్మతి వర్గం (ఏకే ఆంటోనీ నాయకుడు) గగ్గోలు ఆరంభించింది. తరువాత ఇతడే నంబిని అరెస్టు చేయించి, నిర్బంధంలో చిత్రహింసలకు గురి చేశాడు. ఎట్టకేలకు నంబి నారాయణన్ విడుదలైనారు. దీని మీద పెద్ద ఉద్యమమే రేగింది. అప్పుడే సుప్రీంకోర్టు డీకే జైన్ కమిటీని నియమించింది. దీనితో ఇందులోని దారుణ కోణం బయటపడింది. ఇందులో మరొక అంశం విజయన్ మాల్దీవుల మహిళను హోటల్‌లో వేధించాడు.

ఆమె ప్రతిఘటించడంతో ఎలాంటి కారణం లేకుండానే పాస్‌పోర్ట్ వంటి పత్రాలు స్వాధీనం చేసుకున్నాడు. ఈ పరిణామం గురించి విజయన్ ఎక్కడా రికార్డు చేయలేదు. ఈ కేసును గూఢచర్యం కేసుగా మలచి డి. శశికుమారన్, కె. చంద్రశేఖర్, నంబి నారాయణన్, కేఎస్ శర్మ అనేవారిని (ఇస్రో ఉద్యోగులు) అరెస్టు చేశారు. వీరి అరెస్టుకు ఎలాంటి ఆధారాలు లేవు. ఇండియా రాకెట్లలోని వికాస్ ఇంజన్ తయారీలో నంబిది కీలక పాత్ర.

ప్రభుత్వ కార్యదర్శి కోరారు. ఈ ఆదేశాన్ని ఉపసంహరించుకోవాలని అప్పుడే ముస్లిం సంఘాలు గడబిడ ఆరంభించాయి. గడచిన సంవత్సరం తప్పిపోయిన ఒక చిన్నారికి సున్నతి చేసి, ఇస్లాంలోకి మార్చేసిన ఫలితంగా మత కల్లోలాలు జరిగాయని ఆయన చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోనే దేవ్‌బంద్‌కు సమీపంగా ఉన్న ఒక గ్రామంలోని మదర్సాలో ఇది జరిగింది. చండీగఢ్‌లోని షహరాన్‌పూర్‌కు సంబంధించిన ఇలాంటి ఉదంతాన్నే ప్రియాంక తన ఎక్స్‌లో నమోదు చేశారు. ఒక పత్రికలో వచ్చిన (అక్టోబర్ 19, 2023) వార్తా కథనమది. 2008లో తప్పిపోయిన ఒక పిల్లవాడి ఆచూకీ తరువాత ముజఫర్‌నగర్ మదర్సాలో బయటపడింది. ★



## వాళ్లని అరెస్టు చేస్తారా, ఇస్లాం తీసుకోమంటారా?

ఇది ఓ గుజరాత్ కాంగ్రెస్ నాయకుడి బెదిరింపు. బీజేపీ ఎమ్మెల్యే గీతాబా జడేజా రాజీనామా చేయాలని అధిష్ఠానం ఆదేశించకపోతే, ఆమె భర్తను అరెస్టు చేయకపోతే తాను ఇస్లాం స్వీకరిస్తానని జునాగఢ్ నగర ఎస్‌సీ/ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజేశ్ సోలాంకి జూలై 13న బెదిరించాడు. తన కుమారుడి మీద గీతాబా గడచిన మేలో దాడి చేయించిందని ఆయన ఆరోపించాడు. దళితులలో ఒక వర్గం అనుసూచిత్ జాతి సమాజ్‌కు సోలాంకి అధ్యక్షుడు కూడా. జూలై పదో తేదీన అతడు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి మతాంతరీకరణ అనుమతికి సంబంధించిన పత్రాలు కూడా తెచ్చుకున్నాడు. ఆగస్ట్ 15లోగా తాను కోరినట్టు బీజేపీ ప్రభుత్వం చర్య తీసుకోకపోతే తాను, సోలాంకి వర్గం మరొక 150 మంది మతం మారిపోతామని ఆయన చెప్పారు. అసలు విషయం ఏమిటంటే, సోలాంకి కుమారుడు సంజయ్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ సభ్యుడు. జడేజా కుమారుడు జ్యోతిరాదిత్య సిన్హా అతడి మీద దాడి చేసినట్లు ఆరోపణ. ఈ ఇద్దరి వివాదం ఇలా రాజకీయ రంగు పులుముకుంటున్నది.

## నక్సలిజం వ్యాప్తి నిరోధానికి...

మరో మూడు మాసాలలో రద్దు కానున్న మహారాష్ట్ర శాసనసభలో జూలై 11న ఒక కీలక బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అక్టోబర్‌లో అక్కడ ఎన్నికలు జరగబోతున్నవి. అదే, 'మహారాష్ట్ర స్పెషల్ పబ్లిక్ సెక్యూరిటీ బిల్ –2024'. సాధారణ పరిభాషలో చెప్పాలంటే, ఇది అర్బన్ నక్సలిజం వ్యాప్తి నిరోధక బిల్లు. కొన్ని ముసుగు సంస్థల ద్వారా నక్సలిజం పట్టణ ప్రాంతాలలో ఒక బెడదగా పరిణమించింది అని ఆ బిల్లు ఎలాంటి శషభిషలు లేకుండా ప్రకటించింది. ఆ వ్యాప్తిని అరికట్టే ఉద్దేశంతోనే బిల్లును తెచ్చారు. ఈ సంస్థలు నక్సలిజం వ్యాప్తి వెనుక తార్కికతను ప్రతిపాదించే పని చేస్తాయి. సాయుధులకు ఆశ్రయం ఇస్తాయి. పట్టుబడిన నక్సల్స్ పుస్తకాలను బట్టి, ఈ సంస్థలు పట్టణ ప్రాంతాలలో నక్సలిజానికి కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను అనిశ్చితికి గురి చేసి, దేశంలో అశాంతిని రెచ్చగొట్టడానికి ఈ సంస్థలు పనిచేస్తాయని బిల్లు ఆరోపించింది.

నిజానికి నక్సల్ బెడదను ఎదుర్కొంటున్న రాష్ట్రాలు చత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా పబ్లిక్ సెక్యూరిటీ చట్టాన్ని అమలు చేస్తున్నాయి. ఆ చట్టం ప్రకారం దాదాపు 48 సంస్థలను నిషేధించాయి. నక్సల్స్‌కు పరోక్షంగా మద్దతు ఇచ్చే ముసుగు సంస్థలను నిరోధించడానికి, లేదా వాటిని నిషేధించడానికి వీలుగా మహారాష్ట్ర కూడా ఒక చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నదని బిల్లులో స్పష్టం చేశారు. ఈ బిల్లులో ప్రతిపాదించిన మేరకు ఎవరైనా వ్యక్తి అలాంటి ముసుగు సంస్థలలో సభ్యుడైనా, పరోక్షంగా, ప్రత్యక్షంగా సాయపడినా శిక్షార్హులు. అలాంటి వ్యక్తులకు మూడేళ్ల వరకు కారాగార శిక్ష, మూడు లక్షల రూపాయల జరిమానా విధించవచ్చు. అర్బన్ నక్సల్స్ ఆరోపణ ఎలాంటి సంస్థలకు వర్తింపచేయవచ్చునో నిపుణుల కమిటీ నిర్ధారిస్తుంది. చట్టవ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నవారి ఇళ్లను సోదా చేసే అవకాశం పోలీసు యంత్రాంగానికి ఈ బిల్లు దఖలు పరుస్తుంది. అక్కడ అర్బన్ నక్సలిజానికి వ్యాప్తి చేయడానికి ఉద్దేశించిన సాహిత్యం దొరికితే దానిని స్వాధీనం చేసుకోవడానికి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి కూడా పోలీసులకు అధికారం ఇస్తుంది. ★

# అయోధ్య.. అక్షింతలు.. కాంగ్రెస్..



అయోధ్యలోనే బీజేపీని ఓడించేశాం అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఈ మధ్య లోక్‌సభలో అక్షరాలా నృత్య ప్రదర్శన చేశాడు. అదేమీ కళకట్టలేదు. ఎందుకంటే అది శుద్ధ అబద్ధం. ఉత్తరప్రదేశ్ శాసనసభ నియోజక వర్గంగా గాని, ఫైజాబాద్ లోక్‌సభ నియోజక వర్గంలోని సెగ్మెంట్‌గాగాని అయోధ్య బీజేపీని నిరాక రించలేదు. శాసనసభ ఎన్నికలలో బీజేపీ సభ్యుడే ఎన్నికయ్యారు. లోక్‌సభ ఎన్నికలలో బీజేపీకి ఎక్కువ ఓట్లు వచ్చాయి. అయితే కాంగ్రెస్ నిండా దివాంధులే ఉండరు కదా! తెలంగాణలో కాంగ్రెస్‌కు అనుకున్న స్థాయిలో లోక్‌సభ స్థానాలు (మొత్తం 17 స్థానాలకు గాను 13 నుంచి 14 రావాలని కాంగ్రెస్ ఆశిం చింది) ఎందుకు రాలేదు అనే అంశం మీద శవపరీక్ష కోసం వచ్చిన కురియన్ కమిటీకి స్థానిక నాయకులు చెప్పినది మాత్రం తామంతా రామబాణం దెబ్బకే నేలకూలామని. రకీబుల్ హసేన్, పర్గత్‌సింగ్ సభ్యులుగా పీజే కురియన్ నాయకుడిగా ఈ సంఘం జూలై 11,12 తేదీలలో పరిస్థితిని వాకబు చేసింది. దీని మీద పాపం చాలా పత్రికలు వాస్తవాలు రాయ డానికి మొహమాట పడ్డాయి కానీ, ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా మంచి కథనమే ఇచ్చింది.

అయోధ్య మందిరంలో ప్రాణప్రతిష్ఠ జరిగిన తరువాత తొలిసారి నిర్వహించిన రామనవమి ఉత్సవం నుంచి తెచ్చినవంటూ బీజేపీ, ఇతర సంఘపరివార్ సంస్థలు పంచి పెట్టిన అక్షింతలే తమ ఓటమిని ఖాయం చేశాయని చాలా మంది సభ్యులు చెప్పారు. అయోధ్య అక్షింతలు పంచిపెట్టే కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలిసినా అందుకు దీటుగా స్పందించలేదని కూడా కొందరు ఆయన మీద ఉన్న కక్షను తీర్చుకున్నారు. అయోధ్య అక్షింతలు వచ్చాయని తెలిసిన తరువాత, ఇవిగో భద్రాచలం అక్షింతలంటూ రేవంత్ రెడ్డి పోటీ అక్షింతలు పంచే కార్యక్రమం చేపట్టి ఉండాల్సిందని వారి వాదన. వీరిని మించిన తెలివైన కొందరు ఉన్నారు. అక్షింతలన్నీ అయోధ్యవని చెప్పినా, నిజానికి ఇక్కడ మిల్లుల నుంచి బియ్యం తీసుకుని అందులో కొన్ని అక్కడ నుంచి తెచ్చినవి కలిపి పంచారని చెప్పారు వీరు. కాకపోతే, అన్ని బస్తాల అక్షింతలు అయోధ్యలో ఉపయోగిస్తారా? బుర్రుందా అని! కాశీ నుంచి చెంబులతో తెచ్చిన గంగను మన బావులలో పోసుకుని అంతా పవిత్రజలంగా భావిస్తాం. అయోధ్య అక్షింతలూ అంతే. ఏమైతేనేం, గ్రామీణ ప్రాంతాలలో అయోధ్య అక్షింతలు మా ఓట్లకు గండి కొట్టేశాయని వారంతా ఒప్పుకున్నారు. అయితే నరేంద్రమోదీని మూడోసారి కూడా ప్రధానిగా చూడాలనుకున్న వారి సంఖ్య తక్కువేమీ కాదని కొద్దిమందే అయినా, ఆ వాస్తవాన్ని అంగీకరించిన వారూ ఉన్నారట. గ్రామీణ ప్రాంతాలలో ఓట్లు కురియడానికి కారణం బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఇతర సంఘాలు ఇంటింటికీ తిరిగి పంచిన కరపత్రాలు కూడా కారణమేనని చెప్పారు ఇంకొందరు. ఫ్రీబస్సు పథకం వీటి ముందు చతికిలపడిందని కొందరు తెలియచేశారు.

మన పార్టీ ముస్లింలను ఐక్యం చేస్తోందంటూ, హిందువులం హిందూరాష్ట్రం కోసం కాస్తయినా సేవ చేయాలన్న బీజేపీ పిలుపు కూడా బాగా పనిచేసిందని కొందరు పరాజితులు కురియన్ కమిటీకి చెప్పారు. కొందరేమో, బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టాయని తేల్చిచెప్పారు. బూత్‌ల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు నిష్క్రమించారని దీనితో బీజేపీ లాభపడిందని కూడా చెప్పారు. 2019లో నాలుగు స్థానాలు ఉండగా వాటిని ఎనిమిదికి పెంచు కోవడానికి బీజేపీకి ఇదే బాగా ఉపయోగపడిందని కూడా వారు విశ్లేషించారు. ఒక్క విషయం. అధినాయ కుడు దివాంధుడైతే, కార్యకర్తలు, దిగువస్థాయి నాయకులు కానక్కరలేదు. దానికి తెలంగాణ ఓటమి మీద జరిగిన సమీక్షే ఉదాహరణ. ★



# భగవద్గీత మీద ప్రమాణం చేసి...

తరాలు మారినా నిజమైన భారతీయులు తమ మాతృభూమి మీద భక్తి సడలిపోకుండా చూసుకుంటూనే, తాము నివశిస్తున్న దేశం పట్ల కూడా విధేయతను చాటుకుంటారని బ్రిటిష్ పార్లమెంట్ దిగువసభలో ఇటీవల జరిగిన కొత్త ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిరూపించింది. కన్సర్వేటివ్ పార్టీ తరపున నిన్నటి వరకు ఇంగ్లండ్ ప్రధాని పీఠం అధిరోహించిన రుషి శునక్ (కన్సర్వేటివ్ పార్టీ) ఇప్పుడు హౌస్ ఆఫ్ కామన్స్‌లో విపక్ష నేత బాధ్యతను నిర్వర్తించబోతున్నారు. ఆయనతో పాటు కొందరు భారతీయ సంతతి బ్రిటిష్ ఎంపీలు అటు బ్రిటన్ రాచరికానికి విధేయత ప్రకటిస్తూనే ఎంపీగా జూలై 11న భగవద్గీత మీద ప్రమాణం చేశారు. కుడిచేతితో ఆ పవిత్ర గ్రంథాన్ని ధరించి, భగవంతుని సాక్షిగా చట్టం మేరకు హిజ్ మేజెస్టీ కింగ్ చార్లెస్ వారి వారసులకు విధేయత ప్రకటిస్తున్నాను అని ఆయన ప్రమాణం చేశారు. కన్సర్వేటివ్ పార్టీ ఎంపీలు బాబ్ బ్లాక్‌మన్, శివానీ రాజా కూడా గీతమీద ప్రమాణ స్వీకారం చేశారు. లేబర్ పార్టీ నుంచి గెలిచిన (వేల్ ఆఫ్ గ్లామోర్గాన్) కనిష్క నారాయణ్ కూడా గీత మీద ప్రమాణం చేశారు. ప్రీత్ కౌర్ గిల్ సుందరకాండ పుస్తకం పట్టుకుని ప్రమాణం చేశారు. ★

# మా హిందూరాష్ట్రం మాకు కావాలి!

నేపాల్‌లో కనిపిస్తున్నది రాజకీయ సంక్షోభం అనే కంటే వామపక్ష తమాషా అంటే సబబుగా ఉంటుంది. పుష్పకమాల్ దహాల్ (ప్రచండ), కొత్త ప్రధాని ఖడ్గప్రసాద్ శర్మ ఓలి ఇద్దరూ కమ్యూనిస్టులే. ప్రచండ మావోయిస్టు. నేపాల్ యూనిఫైడ్ మార్క్సిస్టు లెనిన్ట్ (సీపీఎన్–యూఎంఎల్) పార్టీ నేత ఓలీ. ఈయనే నేపాలీ కాంగ్రెస్‌తో కలసి, ప్రచండను విశ్వాస పరీక్షలో ఓడించి ప్రధాని పీఠం అధిష్టించారు. జూలై 15న ప్రధానిగా నాలుగో సారి ప్రమాణం చేశారు. ప్రచండ 18 మాసాల వ్యవధిలో నాలుగు పర్యాయాలు విశ్వాస పరీక్షను ఎదుర్కొన్నారు. జూలై 12న ప్రచండ విశ్వాస పరీక్షలో ఓడిన కొన్ని గంటలకే దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ రాజకీయ పార్టీలను కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు పిలిచారు. మావోయిస్టు నాయకుడు ప్రచండ అనేక సంకీర్ణాలలో పనిచేశాడు. ఏ సంకీర్ణమైనా కొద్దికాలమే కాపురం. ఎందుకంటే సంకీర్ణ భాగస్వామిని మారిస్తే మరింత 'ప్రగతి' సాధించవచ్చునని ఆయన నమ్మకమట. అలాంటి పిచ్చి నమ్మకంతోనే ఈ సంవత్సరం మార్చి 4న నేపాలీ కాంగ్రెస్ అనే సంకీర్ణ భాగస్వామికి తన్ని తగలేశాడు. పార్లమెంట్‌లో మెజారిటీ పార్టీ అదే. గడచిన 15 సంవత్సరాలుగా కాపురం సాగించాడు. బుర్రలో ఉన్న ఎర్రపురుగు ఏం చేసిందో మరి! మెజారిటీ స్థానాలు ఉన్న పార్టీని వదిలిపెట్టేసి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్–యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనిస్ట్ పార్టీతో జత కట్టాడు. దీని నాయకుడు కేపీ ఓలి. ఇందులో 13 పార్టీలు ఉన్నాయి. అంటే ఇదీ ఒక కూటమే. కాంగ్రెస్‌ను వదిలేసి, కమ్యూనిస్టు కూటమితో జట్టు కట్టడం పెద్ద పురోగమన చర్యగా భావించాడు ప్రచండ. కాంగ్రెస్ ప్రగతి నిరోధక పార్టీ అని ప్రచండ నమ్మకం. మార్చి 13న జరిగిన విశ్వాస పరీక్షలో ఆయన గట్టెక్కాడు. దీనికి తోడు రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ కూడా మద్దతు ఇచ్చింది. మొత్తానికి 275 స్థానాలు ఉన్న పార్లమెంట్‌లో ప్రచండకు 157 మంది సభ్యుల మద్దతు ఉన్నట్టు అప్పుడు తేలింది. ప్రచండ ప్రధాని కాగా, నలుగురు ఉపప్రధానులను నియమించాడు. ఇతడు ప్రభుత్వానికి సమస్య అయిపోయాడు. 275 మంది సభ్యులు ఉన్న నేపాల్ పార్లమెంట్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు 138 మంది సభ్యులు ఉండాలి. సభలో అతి పెద్ద పక్షం నేపాలీ కాంగ్రెస్ (89). దీని నాయకుడు షేర్ బహదూర్ దేవ్‌బా. ఓలీ వర్గం బలం 78. ఈరెండు పార్టీల బలం 167. విశ్వాస పరీక్షలో ప్రచండకు అనుకూలంగా 63, వ్యతిరేకంగా 194 ఓట్లు వచ్చాయి. చిన్నాచితకా పార్టీలు కూడా ఓలీని సమర్థించాయి. ఇది ప్రచండకు అవమానకరమైన ఓటమి. జూలై 3న ప్రచండ పార్టీకి మద్దతు ఉపసంహరించుకున్న ఓలీ, జూలై 9న నేపాలీ కాంగ్రెస్ నేత దేవ్‌బాతో చేతులు కలిపారు. ఏడుగురు సభ్యులు ఉన్న అశోక్ రాయ్ జనతా సమాజ్‌వాదీ పార్టీ కూడా ప్రచండకు మద్దతు ఉపసంహరించు కుంది. నిజానికి ప్రచండ ప్రభుత్వ పతనంలో కేవలం అధికార పోటీ ఒక్కటే లేదని విధానపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నది.

ప్రచండ తీసుకువచ్చిన మావోయిస్టు విప్లవం, తద్వారా 16 ఏళ్ల క్రితం వచ్చిన సెక్యులరిజం నేపాలీలకు సరిపడలేదు. కొద్దికాలంగా మళ్లీ హిందూదేశంగా మనుగడ ప్రారంభించడం, రాచరిక పునరుద్ధరణ వంటి నినాదాలు వినిపిస్తున్నా, ఈ



ప్రచండ

కేపీ ఓలి శర్మ

సంవత్సరం ఫిబ్రవరిలో అవి కాస్త పదునెక్కాయి. మావోయిస్టులతో కలసి పాలక కూటమిలో ఉన్నప్పుడే కొందరు నేపాలీ కాంగ్రెస్ సభ్యులు హిందూ దేశం నినాదంతో సంతకాల ఉద్యమం ఆరంభించారు. 2007లో రాజ్యాంగంలో చేర్చిన సెక్యులర్ పదానికి వ్యతిరేకంగా వారు ఫిబ్రవరి 16, 2024న ఉద్యమం ఆరంభించారు. నిజానికి రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ 2017లోనే హిందూదేశం నినాదానికి మద్దతుగా నిలిచింది. 2020లో ఈ వర్గం పెద్ద ర్యాలీ నిర్వహించింది. అలాగే క్రైస్తవం వేగంగా విస్తరిస్తున్న దేశంగా కూడా నేపాల్ నిలిచింది. ఈ మార్పు ప్రచండకు తెలుసు. ఆయన కూడా హిందూ అనుకూల వైఖరిని ప్రారంభించారు. దీనికి రుజువు జూన్ 2,2023న ఈ మావోయిస్టు భారత్ వచ్చి ఉజ్జయినిలో మహాకాలుడిని దర్శించుకున్నారు. 14 ఏళ్ల క్రితం తాను ప్రధాని అయిన తరువాత పశుపతినాథ్ ఆలయం లోని భారత పూజారులను తొలగించి వివాదానికి కేంద్ర బిందువయ్యారు. ఈ పరిణామాలు కొత్త ప్రభుత్వ ఏర్పాటు మీద ప్రభావం చూపాయి.

కొత్త కూటమి ఇటు భారత్‌కు, అటు చైనాకు సమదూరం పాటించక తప్పదు. ఓలీ నాయకత్వంలో నేపాల్‌ను పొరుగు దేశం మీద ప్రయోగించే ఆయుధంగా ఉపయోగించుకోలేరని, అయితే భారత్‌తో చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఆయన భారత్‌తో మాట్లాడతారని పార్టీ వర్గాలు చెప్పాయి. క్రితంసారి ఓలీ ప్రధాని పదవిలో ఉండగా ఆ దేశం విడుదల చేసి మ్యాప్ తీవ్ర విభేదాలను సృష్టించింది. అందులో ఉత్తరాఖండ్‌ను ఆ దేశ భూభాగంగా చూపించారు. నిజానికి ఇప్పుడు భారత్‌తో భేదాభిప్రాయాలు నేపాల్‌కు చేటు చేస్తాయి. అలాగే భారత్ కూడా ఆయనను చైనా అనుకూల నాయకుడన్న పేరుతో వ్యవహరించదన్న అభిప్రాయం కూడా ఉంది. ఇందుకు కారణం ఒక్కటే, భారత్ అనుకూల పార్టీగా చెప్పే నేపాలీ కాంగ్రెస్‌తో కలసి ఆయన ప్రభుత్వం నడుస్తుంది. ఓలీ పార్టీ (సీపీఎన్–యూఎంఎల్) విదేశ వ్యవహారాల విభాగం అధ్యక్షుడు, స్థాయి సంఘం అధిపతి డాక్టర్ రాజన్ భట్టరాయ్ దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం భారత్ అనుకూల విధానంతోనే సాధ్యమని వ్యాఖ్యానించారు. భారత్–నేపాల్ సంబంధాలను తమ నాయకుడు పరాకాష్టకు తీసుకువెళతారని కూడా ఆయన అన్నారు. ఎక్కడైనా కమ్యూనిస్టులు చేసేది విధ్వంసమే. అందులోను ఆసియా ఖండంలోని పరమనాటు కమ్యూనిస్టులైతే ముందు విధ్వంసం, తరువాత నిర్మాణం అంటూ ఒక పనికిమాలిన నినాదం ఎత్తుకుని ప్రజలకు నిత్యనరకం చూపిస్తారు. దేశాన్ని రాజకీయ అస్థిరత్వంలోకి నెట్టి పడేస్తారు. నేపాల్ అనే ప్రపంచ ఏకైక హిందూ రాజ్యంలో కనిపిస్తున్నది ఇదే. అక్కడ మావోయిస్టులు చెలరేగి రాచరికాన్ని కూల్చారు. కానీ సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. అంత చిన్న దేశంలో, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న దేశంలో 13 ఏళ్లలో 16 ప్రభుత్వాలు మారితే ఏమిటి దాని భవిష్యత్తు. ఇదంతా పుష్పకుమార్ దహాల్ అనే ప్రచండ అనే మావోయిస్టు నాయకుడి నిర్వాకమే. 16వ సారి అతడినే ఇప్పుడు పార్లమెంట్ పదవీచ్యుతుడిని చేసింది.

ఉన్న పేదరికానికి తోడు రాజకీయ పార్టీల ప్రయోగాలతో నేపాల్ ఆర్థిక వ్యవస్థ మరీ చితికిపోయింది. న్యాయవ్యవస్థ అంతా ఆయా పార్టీల అస్మదీయులతో నిండిపోయింది. అంతటా అవినీతి. అవినీతి మచ్చలేని నాయకుడు దుర్భిణి వేసినా కనిపించని పరిస్థితి. లేదా రాజకీయ నేతలంతా నేరగాళ్లు అనుకున్నా అభ్యంతరం ఉండదు. ఫలితం ఏమిటి? ఇటీవల ప్రచండ పదవీచ్యుతుడైన తరువాత వినిపించిన పెద్ద నినాదం, రాజు జ్ఞానేంద్రషాను మళ్లీ రాజును చేయాలి. నేపాల్‌ను మళ్లీ హిందూ దేశం చేయాలి. ఇవన్నీ ఒక ప్రముఖ ఆంగ్ల పత్రిక వెల్లడించింది. ★

కథ

# స్నేహం

ఉదయం ఆరు గంటలకు ఫోన్ రింగవుతుంటే ఇంత ఉదయమే ఎవరు ఫోన్ చేశారు అనుకుంటు ఫోన్ వైపు చూసింది వాసంతి. ఫోన్ చేసింది దేవకమ్మ ఆంటీ.

ఈవిడ ఇన్ని రోజుల తర్వాత ఇప్పుడు ఎందుకు ఫోన్ చేసిందని ఆశ్చర్యంగా ఫోన్ తీసి "హలో" అన్నది.

"అవతలివైపునుండి హలో, హలో వాసంతి నేను దేవకమ్మ ఆంటీని" అన్నది కంగారుగా దేవకమ్మ.

"చెప్పండి ఆంటీ, ఇంత ఉదయాన్నే ఫోన్ చేశారు? ఏంటి సంగతి" అన్నది వాసంతి.

"ప్లీజ్ వాసంతి, కొంచెం నువ్వు తొందరగా రాగలవా మా ఇంటికి" అన్నది దేవకమ్మ.

"ఆంటీ ఏమైంది? ఏమైనా ప్రాబ్లమా" అన్నది వాసంతి.

"అవునమ్మా శశాంక మాట్లాడట్లేదు. కాళ్లు, చేతులు కూడా కదపలేక పోతున్నాడు. మీ అంకుల్ బిజినెస్ పని పైన బాంబే వెళ్లారు. ఫోన్ చేస్తే ఎత్తట్లేదు. నేను ఒక్కదాన్నే ఉన్నాను. నాకు చాలా భయంగా ఉంది. నాకు సాయం చేసేటంత దగ్గరి వాళ్లెవరు లేరు ఇక్కడ. నాకెందుకో నీవే గుర్తొచ్చావు. అందుకే నీకు ఫోన్ చేశాను. ప్లీజ్ తొందరగా రా" అన్నది దేవకమ్మ ఏడుపు గొంతుతో.

"ఆంటీ మీరేం భయపడకండి. మా ఫ్రెండ్ సుస్మిత డాక్టర్. ఆమెకు ఫోన్ చేస్తాను. అంబులెన్స్ పంపిస్తుంది. మీరు హాస్పిటల్‌కు వచ్చేయండి. నేను డైరెక్ట్‌గా అక్కడికే వచ్చేస్తాను" అన్నది వాసంతి.

"సరేనమ్మా. చాలా థ్యాంక్స్" అన్నది దేవకమ్మ.

5 నిమిషాల్లో అంబులెన్స్ రావడం, శశాంకను హాస్పిటల్‌కు తీసుకెళ్లడం వెంటవెంటనే జరిగి పోయింది. వాసంతి హాస్పిటల్‌కు వెళ్లే సరికే ట్రీట్మెంట్ కూడ మొదలుపెట్టారు అక్కడి డాక్టర్స్.

వెయిటింగ్ రూమ్‌లో కూర్చున్న దేవకమ్మ దగ్గరకు వచ్చిన వాసంతి "ఆంటీ, శశాంకకు ఏం కాదు. మీరేం భయపడకండి. మా ఫ్రెండ్ అంతా చూసుకుంటుంది. మంచి డాక్టర్లు ఉన్నారిక్కడ. అసలు ఎందుకలా జరిగింది" అన్నది.

"ఏం చెప్పను తల్లీ? వాడు నీకు చేసిన అన్యాయానికి దేవుడు ఇలా శిక్షించాడేమో. వాడి పెళ్లయి రెండు సంవత్సరాలయింది. పెళ్లయిన నాటి నుండి భార్యాభర్తలిద్దరూ రోజు పోట్లాటలే. అసలు ఆ అమ్మాయికి వీడంటే ముందు నుండి చులకనే ఎందుకో. ఎప్పుడు వాడితో ప్రేమగా ఉన్నది లేదు. ఒక్కరోజూ వాళ్లు సంతోషంగా ఉన్నది నేను చూడలేదు.

రాత్రి కూడా ఇద్దరు పోట్లాడుకున్నట్టున్నారు. గదిలో నుండి గట్టిగా అరుపులు వినబడ్డాయి. ఉదయం లేవగానే సూట్కేసు సర్దుకుని వెళ్లిపోయింది ఆ అమ్మాయి. నేను లోపలికి వెళ్లి చూసేసరికి వాడు స్పృహ లేకుండా పడి ఉన్నాడు. వాడినలా చూసేసరికి నాకు చాల భయమేసింది. నీకు ఫోన్ చేశాను. నీ ఎడల ఈ తండ్రి కొడుకులు కలిసి చేసిన పాపం ఊరికే పోతుందా" అన్నది కళ్లు తుడుచుకుంటూ దేవకమ్మ.

"ఆంటీ మీరు బాధపడకండి. శశాంకకు ఏమి కాదు" అన్నది ఆమె చేతులు పట్టుకొని.

అప్పుడే బయటకు వచ్చిన సుస్మితతో "ఎలా ఉంది సుస్మిత అతని పరిస్థితి" అన్నది వాసంతి.

"అతను దేనికో బాగా ఆవేశపడ్డట్టున్నాడు. బీపీ పెరిగిపోయి అలా జరిగింది. భయపడాల్సిన పని లేదు. అతనికి ట్రీట్మెంట్ మొదలుపెట్టాము. మెల్లగా కోలుకుంటాడు. ఇప్పుడు నిద్రపోతున్నాడు" అన్నది సుస్మిత.

"చాలా థాంక్సమ్మా మీకు. మీ మేలు జన్మలో మరిచిపోను" అని చేతులు జోడించింది దేవకమ్మ.

"అంత మాట అనకండి. మా డ్యూటీ మేము చేశాము" అన్నది సుస్మిత.

"ఆంటీ మీరు ఇంటికి వెళ్లి రండి. ఉదయం నుండి ఏమి తినలేదు మీరు. ఈ లోపల ఏమైనా అవసరం ఉంటే నేను చూసుకుంటాను" అన్నది వాసంతి.

"నీవు కూడా వెళ్లు వాసంతి. డాక్టర్ అరవింద్, డాక్టర్ చరణ్ ఉన్నారు. అవసరం వస్తే మేము చూసుకుంటాం కానీ" అన్నది సుస్మిత.

"సుస్మిత, నేనుంటాను ఆంటీ వెళ్లి వచ్చేవరకు" అన్నది.

దేవకమ్మ వాళ్లతో తొందరగా తిరిగి వస్తానని



చెప్పి ఇంటికి బయల్దేరింది.

ఆమె వెళ్లిన తర్వాత వాసంతి పక్కన వచ్చి కూర్చున్న సుస్మిత "ఏయ్ వాసంతి ఇతన్నే కదా ఐదేళ్ల క్రితం నీవు ప్రేమించింది. మరి పెళ్లెందుకు చేసుకోలేదు" అన్నది.

"అవును సుస్మిత, నేను అతను డిగ్రీ ఒకే కాలేజీలో చదివాము. ఇద్దరికీ పాటలు పాడటం అంటే చాలా ఇష్టం. కాలేజీలో ఏ ప్రోగ్రాం జరిగిన ఇద్దరం పాల్గొనే వాళ్లం. ఆ విధంగా మొదలైన మా ఫ్రెండ్‌షిప్ కొద్ది కాలంలోనే ప్రేమగా మారి, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. నాలుగు సంవత్స రాల్లో ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ఇష్టం ఏర్పడి పెళ్లి చేసుకుందామనే నిర్ణయానికి వచ్చాము. సినిమాలు షికార్లు ఎక్కువయ్యాయి. కాలేజీతోబాటు మా ఇద్దరి ఇళ్లలోను అందరికీ మా ప్రేమ విషయం తెలిసి పోయింది. మా ఇద్దరి పెద్దవాళ్లు మమ్మల్ని విషయం ఏమిటని అడిగారు. మేము ఇద్దరము ప్రేమించు కున్నామని, మా చదువులు పూర్తయిన తర్వాత ఇద్దరం ఉద్యోగాల్లో స్థిరపడ్డ తర్వాత పెండ్లి

# కృతం

## సావిత్రి కోవూరి



చేసుకో వాలని అనుకుంటున్నామని చెప్పాము.

మా ఇద్దరి ఇళ్లల్లో మా పెండ్లికి ఏమి అభ్యంతరం చెప్పలేదు. అప్పటి నుండి మా రెండు కుటుంబాల మధ్య స్నేహం, రాకపోకలు ఎక్కువయినాయి. ఆంటీ, అంకుల్ నన్ను అప్పటి నుండే తమ కోడలిలా చూసే వాళ్లు. అలా డిగ్రీ చివరి సంవత్సరం గడిచిపోయింది. అప్పుడే శశాంకకు హైదరాబాద్‌లోను, నాకు బెంగళూరులోను జాబ్స్ వచ్చినాయి.

మా ఇంట్లో నన్నొక్కదానిని పంపించడం ఇష్టం లేక అమ్మానాన్నలు కూడ కొన్ని రోజుల కొరకు నాతో బాటు బెంగళూరుకు వచ్చేశారు.

సరిగ్గా ఆ టైములోనే అంకుల్ వాళ్ల స్నేహితు డొకతను వచ్చి తన ఏకైక కూతురు కిరణ్మయిని శశాంకకు చేసుకొమ్మని అడిగారట. అతని ఆస్తిపాస్తుల గురించి తెలిసిన అంకుల్ శశాంకతో కిరణ్మయిని పెండ్లి చేసుకొమ్మని ఒత్తిడి తేవడం మొదలుపెట్టాడట.

మొదట్లో శశాంక అందుకు ఇష్టపడలేదట. కాని రాను రాను తండ్రి చెప్పే మాటలకు లొంగిపోయి ఉచితంగా వచ్చే సంపదలకు ప్రలోభ పడి కిరణ్మయిని చేసుకోవడానికి ఒప్పుకున్నాడట.

మేము బెంగళూరు వెళ్లిన తర్వాత పనుల ఒత్తిడితో మేము కలుసుకోవడం కుదరలేదు. నేను మా హైదరా బాద్ బ్రాంచ్‌కు ట్రాన్స్‌ఫర్‌కొరకు ప్రయత్నించడం మొదలుపెట్టాను. నాకు వీలైనప్పుడు నేను ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఏదో ఒక సాకు చెప్పి అతను ఫోన్ కట్ చేసేవాడు.

కొన్ని రోజులకు మా కాలేజీ ఫ్రెండ్ ఒకతను కలిసి, "అదేంటి వాసంతి, మీరు శశాంక పెళ్లి చేసుకుంటారని అనుకున్నాము. కానీ శశాంకకు వేరే అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ జరిగింది ఎందుకు" అని అడిగేసరికి నేను చాలా ఆశ్చర్యపోయాను.

అప్పుడే నన్ను మా హైదరాబాద్ బ్రాంచ్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. వెంటనే అమ్మవాళ్లతో హైదరాబాద్ వచ్చేశాను. శశాంకకు ఫోన్ చేసి నన్ను కలుసుకోమని లేకపోతే నేనే వాళ్ల ఇంటికి వచ్చి కలుస్తానని చెప్పాను.

అతను "నీవు రావొద్దు. నేనే, మనమెప్పుడు కలుసుకునే పార్క్‌కి వస్తాను" అని చెప్పాడు.

ఆ రోజు సాయంత్రం పార్క్ కి వచ్చాడు. "ఏంటి మనము పెళ్లి చేసుకుందాం అనుకున్నాం కదా. మరి వేరే అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ ఎలా చేసుకున్నావు" అని నిలదీశాను.

"తెలిసితెలియని వయసులో ఎన్నో అనుకుంటాం వాసంతి. మన మనుకున్నట్టు అన్నీ జరుగుతాయా" అన్నాడు నింపాదిక.

"అదేంటి మనమేమీ స్కూల్లో ఉన్నప్పుడు ప్రేమించుకున్నామా? కాలేజీలో తెలిసి తెలియని వయసు ఎలా అవుతుంది. నేను నిన్నేమీ రెచ్చగొట్టి నీ వెంబడి పడలేదు కదా. నీవే నా వెంటపడి ప్రేమించేవరకు కల్లబొల్లి మాటలు చెప్పి, నిన్ను ప్రేమించేలా చేశావు. మన పెళ్లి గురించి ఎన్నెన్నో కబుర్లు చెప్పావు నీవు. అదంత మరచిపోయావా?" అన్నాను.

"అవును అప్పుడు నిన్ను పెళ్లి చేసుకుందామనే అనుకున్నాను. కానీ తర్వాత ఆలోచిస్తే మా స్థాయికి నీవు తగవని మా నాన్న చెప్పేవరకు నాకు తెలియ లేదు. ఇప్పుడు నేను చేసుకునే అమ్మాయి ఎన్నో కోట్లకు అధిపతి అయిన వ్యాపారవేత్త ఏకైక కూతురు. నిన్ను నేను చేసుకుంటే పెళ్లయినంక కూడ ఇప్పుడెలా ఉన్నానో అలాగే ఉంటాను. జీవితంలో ఏం మార్పు ఉండదు. కానీ మా నాన్న చెప్పిన ఆ అమ్మాయిని చేసుకుంటే నా స్థాయే మారిపోతుంది. కనుక ఏమి గొడవ చేయకుండా నీకు తగ్గవాడిని చేసుకుని సర్దుకుపో. అలా కాదని గొడవ చేసావంటే నీ జీవితమే అల్లరి పాలవుతుంది" అన్నాడు శశాంక.

"ఛీ నీ బుద్ధి ఇంత నీచమయినదని తెలుసుంటే ఫ్రెండ్‌షిప్ చేసేదాన్ని కాదు. నా అదృష్టం కొద్ది నీలాంటి వాడి భార్యను కానందుకు చాలా సంతోషిస్తున్నా" అని వచ్చేశాను..

మా మాటల్లో పడి దేవకమ్మ రాకను మేము గమనించలేదు. ఆమె మా ముందుకు వచ్చి "అవునమ్మా ఈ వాసంతే నా కోడలవుతుందని నేనెంతో సంతోషించాను. కాని ఒక రోజు ఆ తండ్రీ కొడుకులు కిరణ్మయి గురించి మాట్లాడుకోవడం విన్నాను. మొదట్లో శశాంక తండ్రికి నీ గురించి చాలానే చెప్పి నిన్ను తప్ప ఎవరిని చేసుకోనని

చెప్పాడు. కానీ మా ఆయన కొడుకుతో 'నీవు వాసంతిని చేసుకుంటే నీకు ఒరిగేదేమి ఉండదు. జీవితంలో ఏమి మార్పు ఉండదు. ఆ అమ్మాయికి ఉద్యోగం తప్ప వేరే ఆస్తిపాస్తులు ఏమి లేవు. అదే నేను చెప్పిన కిరణ్మయిని చేసుకుంటే, వాళ్ల నాన్నకున్న ఆస్తులన్నీ నీవే అవుతాయి. నీ జీవితమే మారిపోతుంది' అని మభ్యపెట్టి పెళ్లి చేశాడు. ప్రేమించిన అమ్మాయికి అన్యాయం చేయవద్దని, డబ్బు ఈరోజు ఉంటుంది, రేపు పోతుందని నేను ఎంతో నచ్చచెప్ప చూశాను. శశాంక కాని వాళ్ల నాన్న కాని నా మాటలను పట్టించుకోలేదు.

వాళ్ల నాన్న డబ్బులు తమకు వస్తాయన్న ఆశతోనే ప్రేమించిన అమ్మాయిని కాదని, తనను పెళ్లి చేసుకున్నాడని అర్థం చేసుకున్న కిరణ్మయి శశాంకతో సఖ్యతగా ఉండలేకపోయింది. దానితో రోజు పోట్లాటలే. చివరికి నిన్న బట్టలు సర్దుకుని వెళ్లిపోయే సరికి వీడి పరిస్థితి ఈ విధంగా మారిపోయింది.

అమ్మ నాకు ఫోన్ చేసినప్పుడు మాటల్లో 'చరణ్ ఈ కాలం కుర్రాళ్లల లాంటి పిల్లోడు కాదు. చాలా బుద్ధిమంతుడు. అతన్ని చేసుకునే అమ్మాయి ఎవరో చాలా అదృష్టవంతురాలు అవుతుంది. నీ స్నేహితురాళ్లలో ఎవరైనా మంచి అమ్మాయి ఉంటే చూడు' అన్నది. ఏడాది నుండి ఇక్కడ పని చేస్తున్నాడు. పేషెంట్లను చాలా ఓపికగా చూస్తాడు. తన పనేదో తనే కానీ ఇతర విషయాలేవీ పట్టించుకోడు. నీకు ఒకవేళ నచ్చినట్లయితే నాకు చెప్పు అమ్మ వాళ్లతో చెప్పి నేను సెటిల్ చేయిస్తాను. ఏమంటావు" అన్నది సుస్మిత.



నీకు చేసిన పాపం ఊరికే పోతుందా" అన్నది ఏడుస్తూ దేవకమ్మ.

ఆఫీస్‌కు మూడురోజులు లీవ్ పెట్టి రోజు హాస్పిటల్‌కి వచ్చి దేవకమ్మతో బాటు శశాంకకు తోడుగా ఉంటుంది వాసంతి. కోలుకున్నాక డిశ్చార్జ్ అయ్యి వెళ్లేటప్పుడు శశాంక, దేవకమ్మ చేతులెత్తి దండం పెట్టారు డాక్టర్ సుస్మితకు.

దేవకమ్మ ఇంటికి వెళుతూ వాసంతి చేతులు పట్టుకొని "ఈ ఆంటిని క్షమించమ్మా" అన్నది.

వాళ్లు వెళ్లిన తర్వాత సుస్మిత వాసంతితో "ఏంటే, నీకు ఇంకా శశాంకపై ప్రేమ తగ్గలేదా" అన్నది.

"పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. అతనిపైన ప్రేమేంటి నాకు. ఎప్పుడైతే అతను వేరే అమ్మాయి మెడలో తాళి కట్టడానికి నిర్ణయించుకున్నాడో, అప్పుడే నా మనసులో నుండి అతనిని తుడిచేశాను" అన్నది వాసంతి.

"అలా అయితే, మరి ఇన్ని రోజులు అతనికి అంత శ్రద్ధగా సేవలు ఎందుకు చేసావు" అన్నది సుస్మిత

"తోటి మనిషి ఆపదలో ఉన్నాడని తెలిస్తే మనమేదో ఒకటి చేస్తాం. అలాంటిదే ఇదికూడ. ఎంతో కాలం ఫ్రెండ్‌లా మెలిగిన అతడు ఆపదలో ఉంటే చూస్తూ చూస్తూ ఎలా వదిలిపెట్టి వెళ్తాము? మనకు తోచిన సాయం ఏదో అందించడంలో తప్పులేదు. ఈరోజుతో వాళ్లెవరో నేనెవరో" అన్నది వాసంతి.

"అతన్ని పూర్తిగా మర్చిపోతే మరి నీవు ఇన్ని రోజులు పెళ్లెందుకు చేసుకోలేదు" అన్నది సుస్మిత.

"నా గతం తెలిసి కూడా నన్ను ఇష్టపడే వ్యక్తి, నాకు అన్ని విధాల నచ్చిన వ్యక్తి ఇంకా దొరకలేదు. అందుకే పెళ్లి చేసుకోలేదు. ఒకసారి దెబ్బతిన్న మనిషిని కదా! తొందరపడి ఎవరినంటే వాళ్లను చేసుకోలేను" అన్నది వాసంతి.

"అయితే నేను ఒక వ్యక్తిని నీ కొరకు సెలెక్ట్ చేశాను. నీకు నచ్చితే, ఇష్టమైతే చెప్పు. మిగతా విషయాలు నేను చూసుకుంట" అన్నది సుస్మిత.

"అదేంటే, నీవు డాక్టర్ గా పనిచేస్తున్నావా? పెళ్లిళ్ల పేరమ్మగా మారిపోయావా'' అన్నది వాసంతి నవ్వుతూ.

''నేను నిజంగానే చెబుతున్నాను మా హాస్పిటల్‌లో వన్ ఇయర్ నుండి పనిచేస్తున్న చరణ్ తెలుసు కదా. అతను మా దూరపు బంధువు. తల్లిదండ్రులు కరోనాలో పోయారు. తోడబుట్టిన వాళ్లు కాని, దగ్గర బంధువులు కానీ అతనికి ఎవరూ లేరు. అతనికి మిగిలిన బంధువులంటే మా అమ్మా నాన్నలే.

ఈ మధ్యన ఒంటరితనాన్ని తప్పించుకోవ డానికి మా అమ్మ వాళ్ల ఇంటికి ఎక్కువగా వస్తున్నాడు. అమ్మ వాళ్లు కూడా కూడా ఇంట్లోని వ్యక్తి లాగానే అతన్ని ఆదరిస్తున్నారు.

అమ్మ నాకు ఫోన్ చేసినప్పుడు మాటల్లో 'చరణ్ ఈ కాలం కుర్రాళ్లల లాంటి పిల్లోడు కాదు. చాలా బుద్ధిమంతుడు. అతన్ని చేసుకునే అమ్మాయి ఎవరో చాలా అదృష్టవంతురాలు అవుతుంది. నీ స్నేహితు రాళ్లలో ఎవరైనా మంచి అమ్మాయి ఉంటే చూడు' అన్నది.

ఏడాది నుండి ఇక్కడ పని చేస్తున్నాడు. పేషెంట్లను చాలా ఓపికగా చూస్తాడు. తన పనేదో తనే కానీ ఇతర విషయాలేవీ పట్టించుకోడు. నీకు ఒకవేళ నచ్చినట్లయితే నాకు చెప్పు అమ్మ వాళ్లతో చెప్పి నేను సెటిల్ చేయిస్తాను. ఏమంటావు" అన్నది సుస్మిత.

"అది కాదే, అతనిని నేను ఆ దృష్టితో చూడలేదు. నేను తొందరపడి ఏ నిర్ణయం తీసుకోదల్చుకోలేదు. నా గతం పూర్తిగా తెలిసి కూడా అతను ఇష్టపడితే అప్పుడు ఆలోచిద్దాం" అన్నది వాసంతి.

"అయితే నువ్వు తొందర పడాల్సిన అవసరం లేదు. అతను అడపాదడపా మా ఇంటికి, అమ్మా వాళ్లింటికి వస్తూ ఉంటాడు.

నీవు కూడా వచ్చావంటే, తరుచుగా కలుస్తుంటే, అతనెలాంటి వాడో తెలుసు కోవచ్చు. అతనికి కూడా నీవేంటో తెలుస్తుంది. అప్పుడే నీకు అతను నచ్చితే చెప్పు.

అతను ప్రతి ఆదివారం అమ్మ వాళ్ల ఇంటికి తప్పకుండా వస్తాడు. నీవు కూడా అక్కడికి వచ్చావంటే మనందరం కూర్చుని కబుర్లు చెప్పుకోవచ్చు. నీవు అతనిని గమనించినట్టుగా కూడా ఉంటుంది" అన్నది సుస్మిత.

"నా నిర్ణయం చెప్పే వరకు నీవు ఎవరితో ఈ ప్రస్తావన తీసుకురావద్దు" అని చెప్పింది వాసంతి.

"సరేలే. నీవు చెప్పమనే వరకు నేనెవరితోను చెప్పను" అన్నది సుస్మిత.

ఆ తర్వాత సుస్మితతో కలిసి వాసంతి తరచుగా వాళ్ల అమ్మ వాళ్ల ఇంటికి వెళ్లడం మొదలుపెట్టింది. ఆ విధంగా చరణ్‌తో మాట్లాడి అతని ఇష్టాయిష్టాలు అతని నడవడిక గురించి తెలుసుకోవడానికి అవకాశం దొరికింది. తను కూడా తన ఇష్టాయిష్టాలేంటో మాటల మధ్యలో చెప్పేది.

కొన్ని రోజులు బాగా గమనించిన వాసంతి సుస్మితతో తనకు అతనిని చేసుకోవడం ఇష్టమేననీ, అతని అభిప్రాయం కనుక్కోమని చెప్పింది వాసంతి. సుస్మిత, చరణ్ ముందర వాసంతి ప్రస్తావన తెచ్చినప్పుడు అతను కూడా వాసంతిని చేసుకోవ డానికి ఇష్టపడ్డాడు.

సుస్మిత తల్లిదండ్రుల పెద్దరికంతో, వాసంతి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో చరణ్ వాసంతిల పెళ్లి ఘనంగా చేశారు. సుస్మిత ద్వారా వాసంతి చరణ్‌ల పెళ్లి విషయము తెలుసుకున్న దేవకమ్మ ఎంతో సంతోషించింది.

తర్వాత కొన్ని రోజులకు కిరణ్మయి శశాంక పైన, శశాంక తల్లిదండ్రుల పైన కట్నం కొరకు వేధిస్తున్నారంటూ కేసు పెట్టింది. అప్పటినుండి పోలీసు స్టేషన్‌లచుట్టూ, కోర్టుల చుట్టు తిరగడమే సరి పోతుంది శశాంక కుటుంబానికి. ★

వచ్చేవారం కథ..
**బోడిగుట్ట**
– ఆర్.సి.కృష్ణస్వామి రాజు

ప్రపంచ క్రీడల పండుగ ఒలింపిక్స్‌కు పారిస్ నగరంలో రంగం సిద్ధమయ్యింది. గత శతాబ్దకాలంలో మూడోసారి ఫ్రెంచ్ గడ్డపైన జరుగబోయే ఈ విశ్వ క్రీడా సంరంభంలో 204 దేశాలకు చెందిన 10 వేలమంది అథ్లెట్లు 32 రకాల క్రీడల్లో 329 బంగారు పతకాల కోసం పోటీ పడబోతున్నారు. జులై 26 నుంచి ఆగస్టు 11 వరకూ జరిగే ఈ క్రీడాసమరంలో 130 మంది సభ్యుల బృందంతో భారత్ పతకాలవేటకు దిగుతోంది.



# చలో పారిస్... ఖేలో ఒలింపిక్స్!

క్రీడలు స్నేహవారధులు. భిన్నజాతులు, మతాలతో కూడిన 204 దేశాలకు చెందిన క్రీడాకారులను ఏకతాటి మీదకు తీసుకువచ్చే విశ్వక్రీడల పండుగ ఒలింపిక్స్‌కు పారిస్ నగరం సకల హంగులతో ముస్తాబయ్యింది. 1896లో ఏథెన్స్ గేమ్స్ నుంచి నాలుగేళ్లకోమారు ఒలింపిక్స్ క్రీడల నిర్వహణ ఆటుపోట్లు ఎదురైనా అప్రతిహతంగా కొనసాగుతూ వస్తోంది. 204 దేశాలకు చెందిన క్రీడాకారులే కాదు... ప్రపంచ వ్యాప్తంగా వందలకోట్ల మంది క్రీడాభిమానులు ఈ ఒలింపిక్స్ పండుగ కోసం ఎక్కడలేని ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

**పారిస్ వేదికగా మూడోసారి....**

ప్రపంచంలోనే 'షోకులనగరంగా' పేరుపొందిన ఫ్లాన్స్ రాజధాని పారిస్ వేదికగా మూడోసారి ఒలింపిక్స్‌కు తెరలేవనుంది. 1900, 1924 సంవత్సరాల ఒలింపిక్స్‌కు వేదికగా నిలిచిన పారిస్ శతాబ్దకాలం సుదీర్ఘ విరామం తరువాత మరోసారి ఆతిథ్యమిస్తోంది.

**కొత్తగా నాలుగు క్రీడలకు అవకాశం...**

ఒలింపిక్స్‌కు ఒలింపిక్స్‌కూ క్రీడాంశాలలో మార్పులు చేర్పులు పరిపాటిగా వస్తోంది. తనకు నచ్చిన మూడు లేదా నాలుగు క్రీడల్ని ఒలింపిక్స్‌లో భాగంగా నిర్వహించుకొనే వెసులుబాటు ఆతిథ్య దేశానికిఉంటుంది. పారిస్ ఒలింపిక్స్‌లో తొలిసారిగా బ్రేక్ డాన్సింగ్ క్రీడను పతకం అంశంగా ప్రవేశ పెట్టారు. టోక్యో ఒలింపిక్స్‌లో నిర్వహించిన కరాటే, సాఫ్ట్ బాల్, బేస్ బాల్ అంశాలకు పారిస్ ఒలింపిక్స్ క్రీడాంశాలలో చోటు దక్కలేదు. స్కేట్ బోర్డింగ్, స్పోర్ట్ క్లయింబింగ్, సర్ఫింగ్‌లకు ప్రధాన క్రీడల జాబితాలో చోటు దక్కింది. 2018 యూత్ ఒలింపిక్స్‌లో తొలి సారిగా నిర్వహించిన డ్యాన్సింగ్ కమ్ బ్రేక్ డ్యాన్సింగ్ క్రీడను వేసవి ఒలింపిక్స్‌లోనూ తొలిసారిగా పతకం అంశంగా నిర్వహిస్తున్నారు. వెయిట్ లిఫ్టింగ్‌లోని నాలుగు అంశాలను తొలగించి.. కనోయింగ్ విభాగంలో రెండు అంశాలను అదనంగా చేర్చారు.

ట్రాక్ అండ్ ఫీల్డ్, ఫీల్డ్ హాకీ, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, టెన్నిస్, జిమ్నాస్టిక్స్, విలువిద్య, కుస్తీ, బాక్సింగ్, రగ్బీ సెవెన్స్, హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, ఈతలాంటి ప్రధాన క్రీడలతో పాటు ప్రస్తుత ఒలింపిక్స్‌లో సరికొత్తగా బ్రేకింగ్, స్కేట్ బోర్డింగ్, స్పోర్ క్లయింబింగ్, సర్ఫింగ్ క్రీడల్ని సైతం నిర్వహించబోతున్నారు. ఇందుకోసం పారిస్ నగరం చుట్టుపక్కల అత్యాధునిక క్రీడావేదికలు సిద్ధమయ్యాయి. వివిధ దేశాల నుంచి వచ్చే అథ్లెట్లు, అధికారులు, ప్రముఖుల కోసం ఫ్రెంచ్ ఒలింపిక్స్ సమాఖ్య కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ ఒలింపిక్సను వినూత్నంగా నిర్వహించాలని నిర్వాహక సంఘం నిర్ణయించింది. భద్రతా కారణాల దృష్ట్యా ప్రారంభ వేడుకలను సెయింట్ డెన్నిస్‌లోని స్టేడియం కాకుండా సీన్ నదీతీరంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్రకటించారు. ఫ్రెంచ్ రాజధాని శివారులోని సీన్ నదిలో 6 కిలో మీటర్ల దూరం పడవల పరేడ్‌తో ప్రారంభ వేడుకలు నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రారంభ వేడుకలకు కేవలం 3లక్షల 25వేల మందినే అనుమతించనున్నారు.

కవాతులో పాల్గొనే ఒక్కో జట్టుకు ఒక్కో బోటును కేటాయించారు. బోట్ల కవాతు సీన్ నదీ తీరంలోని ఆస్టర్ లిడ్ వంతెన వద్ద మొదలై..రెండు ద్వీపాలను చుట్టి వచ్చి..ట్రోకాడెరోలో ముగుస్తుంది. మొత్తం 45 వేల మంది పోలీసులు, మిలిటరీ సిబ్బంది భద్రతా విధుల్లో పాల్గొంటారని ఫ్రెంచ్ అంతర్గత వ్యవహారాల శాఖ ప్రకటించింది.

ఇజ్రాయిల్-హమస్, ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల నడుమ జరుగుతున్న పోరు ప్రభావం ఒలింపిక్స్‌పై పడే అవకాశం లేకపోలేదు. రష్యా-ఉక్రెయిన్‌ల యుద్ధం కారణంగా రష్యా అథ్లెట్లు పాల్గొనటంపై ఆంక్షలు విధించారు. రష్యా అథ్లెట్లు తమ దేశానికి కాకుండా వ్యక్తిగత హోదాలో లేదా.. తటస్థ పతాకం కింద పాల్గొనవచ్చునని నిర్వాహక సంఘం ప్రకటించింది. పతకాల వేటలో పోటీ ప్రధానంగా అమెరికా, చైనాల నడుమే ఉంటుంది. ప్రారంభ వేడుకలకు ముందే ఫుట్‌బాల్, రగ్బీ సెవెన్స్, హ్యాండ్ బాల్, ఆర్చరీ పోటీలకు తరలేవనుంది.

**32 క్రీడల్లో 329 పతకాలకు పోటీ...**


పారిస్ ఒలింపిక్స్‌ను 16 రోజులపాటు..32 రకాల క్రీడల్లో 329 పతకాల కోసం 10వేల మంది అథ్లెట్లు పోటీపడనున్నారు.పారిస్ చుట్టు పక్కల ఉన్న మొత్తం 35 వేదికల్లో పోటీలు నిర్వహిస్తారు. పారిస్‌లోని ఐఫిల్ టవర్ చెంత బీచ్ బాలీబాల్ పోటీలను, పాలెస్ ఆఫ్ వెర్సైలో వేదికగా అశ్వక్రీడలు, మోడర్న్ పెంటాథ్లాన్ పోటీలను, గ్రాండ్ పాలెస్ వేదికగా ఫెన్సింగ్ టైక్వాండో పోటీలను నిర్వహిస్తారు. 117 సంవత్సరాల యుప్స్ డు మాన్యోర్ స్టేడియం వేదికగా ఫీల్డ్ హాకీ పోటీలు నిర్వహిస్తారు.

క్రీడల ప్రధాన స్టేడియం వేదికగా ట్రాక్ అండ్



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

ఫీల్డ్ అంశాలతో పాటు ముగింపు వేడుకలు జరుగుతాయి. రోలాండ్ గారోస్ వేదికగా టెన్నిస్‌తో పాటు బాక్సింగ్ పోటీలను, పార్క్ డెస్ ప్రిన్సెస్ వేదికగా ఫుట్‌బాల్ మ్యాచ్‌లను నిర్వహిస్తారు. పోలినీసియన్ ద్వీపం తాహితీ వేదికగా సర్ఫింగ్ పోటీలను తొలిసారిగా నిర్వహించబోతున్నారు.



**'బంగారు' ఆశలతో భారత్...**

1904 ఒలింపిక్స్‌లో తొలిసారిగా పాల్గొన్న భారత్ ప్రస్తుత 2024 ఒలింపిక్స్ లో పాల్గొనడం ద్వారా 124 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకోనుంది. టోక్యో వేదికగా ముగిసిన గత ఒలింపిక్స్ పతకాల పట్టికలో 48వ స్థానంలో నిలిచిన భారత్... ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలన్న పట్టుదలతో ఉంది. పురుషుల జావలిన్ త్రోలో నీరజ్ చోప్రా బంగారు పతకం, మీరాబాయి చాను, లవ్లీనా బోర్గోహెయిన్, పీవీ సింధు, రవికుమార్ దహియా, బజరంగ్ పూనియా,నీరజ్ చోప్రా వ్యక్తిగత విభాగాలలో పతకాలు తెస్తే..పురుషుల హాకీలో భారత్ కాంస్య పతకం గెలుచుకోడం ద్వారా సంచలనం సృష్టించింది. నీరజ్ చోప్రా సాధించిన బంగారు పతకంతో భారత్ గత నాలుగు దశాబ్దాల ఒలింపిక్స్ పతకాల పట్టిక చరిత్రలో అత్యుత్తమంగా 48వ స్థానం సంపాదించ గలిగింది.

**1900 నుంచే భారత్ ప్రస్థానం...**

విశ్వమానవాళి నడుమ స్నేహసౌభ్రాతృత్వాలను పాదుకొల్పడం కోసమే 18వ శతాబ్దంలోనే ఒలింపిక్స్ ఉద్యమం ప్రారంభమయ్యింది. అందులో భారత్‌కు సైతం ఓ ప్రత్యేక స్థానమే ఉంది. జనాభాపరంగా ప్రపంచంలోనే మొదటి స్థానానికి చేరిన భారత్ 1947లో స్వాతంత్రం వచ్చినా...1900 సంవత్సరం నుంచే ఒలింపిక్స్‌లో పాల్గొంటూ వస్తోంది. బ్రిటీష్ వలసపాలిత దేశంగా ఉన్న భారత్‌కు చెందిన ఒకేఒక్క అథ్లెట్ నార్మన్ ప్రిట్ చర్డ్ పారిస్ వేదికగా జరిగిన 1900 ఒలింపిక్స్‌లో పాల్గొని ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలలో రెండు రజత పతకాలు సాధిం చడంతో పతకాల వేటకు తెరలేచింది.

భారత్‌కు స్వాతంత్ర్యం రాక ముందే... 1927లో సర్ దొరాబ్ టాటా అధ్యక్షుడుగా భారత ఒలింపిక్స్ సంఘం ఆవిర్భవించింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, రక్షణ దళాలకు చెందిన మొత్తం 35 ఒలింపిక్స్ సంఘాలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. 28 రకాల క్రీడాసంఘాలు అనుబంధంగా ఉన్నాయి. 1951లో ఆసియా క్రీడలకు తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఘనత భారత ఒలింపిక్స్ సంఘానికి మాత్రమే దక్కుతుంది. 1987లో దక్షిణాసియా దేశాల సమాఖ్య క్రీడలు, 2003లో ఆఫ్రో-ఆసియా క్రీడలు, 2010లో కామన్వెల్త్ క్రీడలు నిర్వహించిన అనుభవం భారత ఒలింపిక్స్ సంఘానికి ఉంది.

**12 దశాబ్దాలు... 35 పతకాలు**

1900 పారిస్ ఒలింపిక్స్ నుంచి 2020 టోక్యో ఒలింపిక్స్ వరకూ క్రమం తప్పకుండా ప్రపంచ క్రీడోత్సవాలలో భారత బృందాలు పాల్గొంటూ వస్తున్నా, పతకాల సాధనలో మాత్రం అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతున్నాయి. గత 124 సంవత్సరాలుగా భారత్ సాధించిన మొత్తం పతకాలు 35 మాత్రమే. ఇందులో పది మాత్రమే బంగారు పతకాలు. వీటిలోనూ హాకీ అందించినవే ఎనిమిది ఉన్నాయి.

1928 నుంచి 1956 ఒలింపిక్స్ వరకూ హాకీలో వరుసగా ఆరు బంగారు పతకాలు సాధించిన ప్రపంచ రికార్డు భారత్ సొంతం. వ్యక్తిగతంగా బంగారు పతకం సాధించిన ఘనత (2008 బీజింగ్ ఒలింపిక్స్) షూటర్ అభినవ్ భింద్రాకు దక్కుతుంది. 2020 టోక్యో ఒలింపిక్స్ పురుషుల జావలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా స్వర్ణ విజేతగా నిలిచాడు. రజత పతకాలు సాధించిన భారత క్రీడాకారులలో నార్మన్ ప్రిట్ చార్డ్, రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, సుశీల్ కుమార్, విజయ్ కుమార్, పీవీ సింధు,మీరాబాయి చాను మాత్రమే ఉన్నారు. వివిధ క్రీడలకు చెందిన అథ్లెట్లు మిగిలిన 18 కాంస్య పతకాలు అందించారు.

**తెలుగు తేజాలు మల్లీశ్వరి, సింధు...**

ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు మహిళగా కరణం మల్లీశ్వరి చరిత్ర సృష్టిస్తే... రజత పతకం సాధించిన తొలి మహిళగా పీవీ సింధు నిలిచిపోయింది. బాక్సర్ మేరీకోమ్, వస్తాదు సాక్షీ మాలిక్, బ్యాడ్మింటన్ క్వీన్ సైనా నెహ్వాల్‌లు కాంస్య

## తెలుగుజోడీకి అరుదైన గౌరవం!





తెలుగు దిగ్గజ ఒలింపియన్లు శరత్ కమల్, పీవీ సింధులకు అరుదైన గౌరవం దక్కింది. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో భారత బృందానికి సంయుక్త పతాకధారులుగా వ్యవహరించనున్నారు. రెండుసార్లు ఒలింపిక్స్ మెడలిస్ట్ పీవీ సింధు, తన కెరియర్‌లో ఆరవసారి ఒలింపిక్స్‌లో పాల్గొన బోతున్న వెటరన్ టేబుల్ టెన్నిస్ స్టార్ శరత్ కమల్‌ల పేర్లను ఫ్లాగ్ బేరర్లుగా ఎంపిక చేసినట్లు భారత ఒలింపిక్ సంఘం ప్రకటించింది.

**41 సంవత్సరాల వయసులో....**

ఒలింపిక్స్‌లో భారత వందేళ్ల చరిత్రలో అతిపెద్ద వయసున్న పతాకధారిగా ఆచంట శరత్ కమల్ రికార్డుల్లో చేరనున్నాడు. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో తొలిసారిగా పాల్గొన్న శరత్ 2008, 2012, 2016, 2020 ఒలింపిక్స్‌లో పాల్గొంటూ వచ్చాడు. తన క్రీడాజీవితంలో చివరిసారిగా, ఆరవ ఒలింపిక్స్ బరిలో నిలవడం ద్వారా మరో అరుదైన ఘనత సాధించాడు.



**చెఫ్-డి-మిషన్‌గా గగన్ నారంగ్...**

ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత బృందానికి పెద్దదిక్కుగా మాజీ ఒలింపియన్, ఏపీ షూటర్ గగన్ నారంగ్ వ్యవహరించనున్నారు. భారత చెఫ్ -డి- మిషన్‌గా గతంలోనే మేరీ కోమ్‌ను జాతీయ ఒలింపిక్స్ సంఘం ఎంపిక చేసింది. అయితే..వ్యక్తిగత కారణాలతో ఆ బాధ్యత నుంచి మేరీ కోమ్ తప్పుకోడంతో ఒలింపిక్స్ పతక విజేత, హైదరాబాదీ మాజీషూటర్ గగన్ నారంగ్ పేరును ఖరారు చేశారు. ★

పతకాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2020 ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో సింధు కాంస్య పతకం గెలుచుకో గలిగింది.

ఒలింపిక్స్ పతకాల పట్టిక మొదటి 50 స్థానాలలో నిలవటమే భారత్‌కు గగనమైపోతోంది. అయితే... భారత క్రీడారంగ పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రధాని నరేంద్రమోదీ గత దశాబ్దకాలంగా పాటు పడుతూ వస్తున్నారు. ఖేలో ఇండియా,ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన యువక్రీడాకారులను వెలుగులోకి తీసుకు వస్తూ, వెన్నుతట్టి పోత్సహిస్తూ... ఒలింపిక్స్ చాంపియన్లుగా తీర్చిదిద్దుతున్నారు. టాప్స్ పథకం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఆర్థిక సాయంతో పాటు అత్యాధునిక శిక్షణ వసతులు కల్పిస్తున్నారు.

**భారీగా పెరిగిన ఒలింపిక్స్ నజరానా...**

టోక్యో వేదికగా జరిగిన గత ఒలింపిక్స్‌లో 126 మంది అథ్లెట్ల బృందంతో 18 క్రీడాంశాలలో మాత్రమే పోటీకి దిగిన భారత్, ప్రస్తుత 123 మందితోబ తలపడబోతోంది. పతక విజేతలకు మరింత ఎక్కువ నగదు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు భారత ఒలింపిక్స్ సంఘం ప్రకటించింది. బంగారు పతక విజేతలకు రూ. కోటి,రజత పతకం సాధించిన రూ. 50 లక్షలు. కాంస్య పతక విజేతలకు రూ.30 లక్షల చొప్పున అందచేయనున్నారు. ఆసియాక్రీడల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించిన వారికి వరుసగా రూ. 5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షల చొప్పున ఇస్తూ వస్తున్నాయి.

**రూ. 75 లక్షల నుంచి కోటి...**

2021 టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలకు భారత ఒలింపిక్స్ సంఘం రూ. 75 లక్షలు,రూ. 45 లక్షలు, రూ.25 లక్షల రూపాయల చొప్పున అందచేసింది. ఆ మొత్తాన్ని ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ నాటికి దాదాపుగా రెట్టింపు చేసింది. 2024 ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు తొలిసారిగా రెండంకెల సంఖ్యలో పతకాలు సాధించే అవకాశం ఉందని, పతకవిజేతలకు నజరానాగా 7 కోట్ల రూపాయలు కేటాయించినట్లు.. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష ప్రకటించారు.

**హాకీజట్టుకు 2 కోట్ల నజరానా...**

టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించిన భారత హాకీజట్టు సభ్యులు..స్వర్ణం సాధిస్తే 2 కోట్ల రూపాయలు నగదు బహుమతిగా అందచేయనున్నారు. రజత పతకం సాధిస్తే రూ. కోటి, కాంస్యం నెగ్గితే రూ.75 లక్షలు చెల్లించ నున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగంలో స్వర్ణ పతక విజేతలకు రూ.42 లక్షల (50 వేల డాలరు) రూపాయలు చొప్పున ఇస్తామని ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ప్రకటించింది. ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత అథ్లెట్లకు రోజుకు 50 డాలర్లు చొప్పున దినసరి భత్యంగా అందచేయాలని నిర్ణయించింది. మొత్తం 195 మంది సభ్యుల కోసం అలవెన్సులను సిద్ధం చేసింది.

**స్వర్ణ విజేతలకు 50 వేల డాలర్లు...**

ఒలింపిక్స్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగంలోని మొత్తం 45 అంశాలలో బంగారు పతకాలు సాధించిన అథ్లెట్లకు 50వేల డాలర్లు చొప్పున మొత్తం 2.4 మిలియన్ డాలర్లు నజరానాగా ఇవ్వనున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం సీఈవో సెబాస్టియన్ కో ప్రకటించారు. ప్రపంచంలోనే ఎక్కువ శాతం యువజన జనాభా ఉన్న భారత్ రానున్న దశాబ్దకాలంలో ఒలింపిక్స్ పతకాల పట్టిక మొదటి పది స్థానాలలో నిలవాలన్న లక్ష్యంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం పాటుపడుతోంది. టోక్యో ఒలింపిక్స్‌ను మించి ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మెరుగైన ఫలితాలు సాధించాలని కోరుకొందాం. ★

## క్రీడాకారుల శిక్షణ ఖర్చు 18 కోట్లు!

ఈ ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత అథ్లెట్ల శిక్షణ కోసం భారత క్రీడామంత్రిత్వశాఖ భారీ మొత్తంలోనే ఖర్చు చేసింది. పతకాలు సాధించే సత్తా కలిగిన అథ్లెట్లను ముందుగానే గుర్తించి..వారికి అత్యాధునిక శిక్షణ కల్పించడం కోసం ఇప్పటి వరకూ రూ.17.90 కోట్లు ఖర్చు చేసింది.

**ట్రాక్ అండ్ ఫీల్డ్ కోసం రూ. 6.25 కోట్లు**

'టాప్స్' (టార్గెట్ ఒలింపిక్ పోడియం) పథకం కింద ఎంపికైన ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడాకారుల శిక్షణ కోసమే భారత ప్రభుత్వం రూ. 6.25 కోట్లు ఖర్చు చేసింది. బ్యాడ్మింటన్ క్రీడాకారుల కోసం రూ. 5.77 కోట్లు షూటింగ్ క్రీడాకారుల కోసం రూ. 3.83 కోటు ఖర్చు చేసింది.

**స్వర్ణం కోసం భారీవ్యయం..**



భారత్‌కు కచ్చితంగా బంగారు పతకం సాధించే సత్తా కలిగిన జావలిన్ త్రో స్టార్, గత ఒలింపిక్స్‌లో స్వర్ణ విజేత నీరజ్ చోప్రా కోసం 'టాప్స్' కింద రూ. 48.76 లక్షలు ఖర్చు చేశారు. ఒలింపిక్స్ సన్నాహాలలో భాగంగా 176 రోజులపాటు విదేశీ (దక్షిణాఫ్రికా, ఫిన్ లాండ్, జర్మనీ, టర్కీ)గడ్డ పైనే నీరజ్ శిక్షణ పొందాడు. 2023 డిసెంబర్ నుంచి 2024 మే వరకూ కేవలం నీరజ్ కోసమే భారత ప్రభుత్వం భారీగా ఖర్చు చేసింది. పీవీ సింధుకు విదేశాల్లో 36 రోజుల శిక్షణ కోసం రూ.26.60 లక్షలు వెచ్చించారు. టోక్యో ఒలింపిక్స్ మహిళల వెయిట్ లిఫ్టింగ్ రజత విజేత మీరా బాయి చాను విదేశీ శిక్షణ కోసం 42 లక్షల 54వేల రూపాయలు వ్యయం చేశారు. అమెరికాలోని సెయింట్ లూయిస్ కేంద్రంగా రెండు నెలలపాటు మీరాబాయి శిక్షణ తీసుకొంది. టెన్నిస్ డబుల్స్‌లో భారత వెటరన్ ఆటగాడురోహన్ బొపన్న శిక్షణ కోసం రూ.1.03 కోట్లు ఖర్చు చేసింది. ★



## చీరలతోనే భారత మహిళా అథ్లెట్ల ఒలింపిక్ కవాతు!

పారిస్ ఒలింపిక్స్ ప్రారంభవేడుకల కవాతులో భారత బృందంలోని మహిళా అథ్లెట్లు సంప్రదాయ చీరకట్టుతో పాల్గొననున్నారు. భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే చీరలతో భారత మహిళా అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్ ప్రారంభవేడుకల్లో ప్రత్యేక ఆకర్షణకానున్నారు. భారత్‌కు ప్రాతినిథ్యం వహించే చాలామంది మహిళా అథ్లెట్లకు చీరసింగారింపు అలవాటు లేకపోడం, సమయం వృథా అన్న భావనతో గత ఎనిమిదేళ్లుగా చీరకట్టును పక్కన పెట్టారు. అయితే.. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభవేడుకల్లో పాల్గొనే భారత మహిళా అథ్లెట్ల బృందం' ఇకత్ ప్రింట్' చేనేత చీరెలు ధరించి పాల్గొంటారని భారత ఒలింపిక్స్ సంఘం ప్రకటించింది.జాతీయ పతాకంలోని మువ్వన్నెలు ప్రతిబింబిచేలా.. మూడురంగులతో ప్రత్యేకంగా నేసిన చేనేత చీరెలను భారత మహిళా అథ్లెట్ల కోసం సిద్ధం చేశారు. ★

బాల జాగృతి

## తెలుసుకుందాం

# లక్ష్మీనరసింహస్వామి ఆలయం - భద్రావతి



కర్ణాటకలోని షిమోగా జిల్లా భద్రావతిలో ఈ ఆలయం కొలువుదీరింది. దీనిని 13వ శతాబ్దంలో హోయసల పాలకుడు వీర సోమేశ్వరుడు నిర్మించాడు. విష్ణువుకు అంకితం ఇచ్చిన ఆలయమిది. ఈ ఆలయంలో మూడు గర్భాలయాలు ఉన్నాయి. ఈ ఆలయ శిల్పకళ అత్యద్భుతంగా ఉంటుంది. ఆలయ ప్రాకారాలపై గణేశుడు, దక్షిణామూర్తి, భైరవుడు, సరస్వతి, బ్రహ్మ, సూర్యుడు, హరిహర (సగభాగం శివుడు, సగభాగం విష్ణువు) చిత్రాలు ఆకట్టుకుంటాయి.

## కథ | పావురం - కోడి

అనగనగా ఓ అడవి. ఆ అడవిలో ఓ కోడిపుంజు, పావురం ఎంతో కలిసిమెలిసి జీవిస్తుండేవి.

ఒకరోజు ఓ వేటగాడు ఆ అడవికి వేటకు వచ్చాడు.

కోడిపుంజుని చూసి దాన్ని ఎలాగైనా వేటాడి, దాని మాంసం తినాలని నిర్ణయించుకున్నాడు.

మెల్లిగా వెనక నుంచి వెళ్లి దాన్ని పట్టుకొని ఓ సంచీలో వేసుకొని తీసుకువెళ్లసాగాడు.

ఇదంతా చెట్టుమీద నుంచి గమనించిన పావురం.. తన స్నేహితుడిని వేటగాడు తీసుకెళ్లడం చూసి తల్లడిల్లిపోయింది.

ఎలాగైనా కోడిపుంజును కాపాడాలని ఒక ఉపాయం ఆలోచించింది.

వేటగాడు వెళ్లే దారిలో పావురం చనిపోయినట్లు నటిస్తూ పడుకుంది.



## పద్యము

**ఇనుము విరిగెనేని ఇరుమారు ముమ్మారు**
**కాచి యతుక నేర్చు గమ్మలీడు**
**మనసు విరిగెనేని మరి యంట నేర్చునా**
**విశ్వదాభిరామ వినురవేమ**

**భావం :** విరిగిన ఇనుము వస్తువును కమ్మరి ఒకటికి రెండుసార్లు కొలిమిలో కాల్చి అతికించ గలుగుతాడు. ఏ లోహవస్తువు విరిగినా అగ్ని సంయోగంతో అతికించ సాధ్యం. కాని విరిగిన మనసును అతికించలేము. మనస్సు ఎంత సున్నితమో అంత కఠినమైనది భావం.

## శ్లోకము

**అర్థాతురాణాం న గుర్నుం బన్ధుః**
**కామాతురాణాం న భయం న లజ్జ**
**విద్యాతురాణాం న సుఖం న నిద్రా**
**క్షుధాతురాణాం న రుచి ర్న పక్వమ్**

**భావం :** ధనాతురులకు గురువుగాని బంధువులు గాని లేరు. కామాతురులకు భయం గాని సిగ్గుగాని ఉండవు. చదువు పట్ల ఆసక్తి గలవారికి నిద్ర ఉండదు. ఆకలి గొన్న వారికి రుచిగాని,పక్వం కాని ఉండదు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| బరోడా | పుదుచ్చేరి |
| చిరపుంజి | కోచి |
| పాండిచ్చేరి | వడోదర |
| పాల్ఘాట్ | సోహ్రా |
| కొచ్చిన్ | పాలక్కాడ్ |

జవాబులు : బరోడా-వడోదర, చిరపుంజి-సోహ్రా, పాండిచ్చేరి-పుదుచ్చేరి, పాల్ఘాట్-పాలక్కాడ్, కొచ్చిన్-కోచి

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### నరహరి ద్వారకాదాస్ పారిఖ్



గుజరాత్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. పారిఖ్ 1891 అక్టోబర్ 17న అహ్మదాబాద్‌లో జన్మించారు. 1916లో మహాత్మా గాంధీతో కలిసి సామాజిక సంస్కరణ ఉద్యమాలలో, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేరారు. అస్పృశ్యత, మద్యపానం, నిరక్షరాస్యతకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. 1935లో హరిజన్ ఆశ్రమాన్ని స్థాపించి పేద విద్యార్థులకు చదువు చెప్పారు. 1957 జూలై 15న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. అణుభౌతిక శాస్త్ర పితామహుడు అని ఎవరిని అంటారు?
2. హెలికాప్టర్‌ను ఎవరు కనుగొన్నారు?
3. దేవీ అహల్యాబాయి అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడుంది?

జవాబులు : 1. రూథర్‌ఫర్డ్; 2. సికోర్‌స్కీ; 3. ఇండోర్ (మధ్యప్రదేశ్).

## మెదడుకు మేత

ముద్దుగా నుండును,
ముక్కుపైకెక్కును,
చెవులు రెండూ లాగి
చెంపలు నొక్కును..
ఏమిటది?

జవాబు : కుక్క



పావురాన్ని చూసిన వేటగాడు తనకు వేటాడే పని లేకుండానే పావురం తనకు దొరికేసిందని సంబరపడిపోతూ దాన్ని కూడా తన సంచీలో వేసుకోవాలనుకుంటాడు.

కిందకి వంగి సంచిని పక్కన పెట్టి పావురాన్ని చేతిలోకి తీసుకుంటాడు. ఇంతలో సంచి లోంచి కోడి తప్పించుకుంటుంది.

అటు చూసి, ఇటు చూసేలోపే చేతిలోని పావురం కూడా రివ్వున ఎగిరిపోతుంది. ★

## మంచిమాట

నాయకుడంటే ముందు
నడిచే వాడు కాదు,
వెనుక ఉండి
నడిపించేవాడు!




# వారఫలాలు

22-28 జూలై 2024



సింహంభట్ల సుబ్బారావు

6300674054



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆదాయం మరింత సంతృప్తినిస్తుంది. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులకు మరింత ఊరట లభిస్తుంది. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగులకు కొత్త పోస్టులు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ప్రోత్సాహం. 26,27 తేదీలలో దూరప్రయాణాలు. ఖర్చులు పెరుగుతాయి. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.



**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా ముగిస్తారు. సన్నిహితులు, శ్రేయోభిలాషుల సలహాలు స్వీకరిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. వ్యాపారాలలో చికాకులు తొలగుతాయి. రాజకీయ వేత్తలకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. కళాకారులు, క్రీడాకారులకు ఆహ్వానాలు. 22,23 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఆదిత్య హృదయం పఠించండి.



**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

పరిస్థితులు అనుకూలిస్తాయి. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ ఆశయాలు నెరవేరతాయి. కొత్త కాంట్రాక్టులు. పలుకుబడి, ఇంటి నిర్మాణ యత్నం. వివాహ యత్నాలు కలసివస్తాయి. వ్యాపారాలు విస్తరణలో ముందుకు సాగుతారు. ఉద్యోగులు సమర్థత, నైపుణ్యాన్ని చాటుకుంటారు. 24,25 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. గణేశుణ్ణి పూజించండి.



**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

యుక్తితో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు తొలగుతాయి. వాహనసౌఖ్యం. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగాలలో సమస్యల నుంచి గట్టెక్కుతారు. రాజకీయవేత్తలు విశేష గుర్తింపు. కళాకారులు, పరిశోధకులకు మరింత అనుకూలత. 25,26 తేదీల్లో దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

చిన్ననాటి సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. ఆత్మీయులతో వివాదాలు తీరతాయి. ముఖ్యమైన కార్య క్రమాలు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది. వ్యాపారాలు లాభ సాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు. పారిశ్రామిక వర్గాలకు శుభ సమాచారం. కళాకారులు, రచయితలకు సమస్యలు తీరతాయి. 27,28తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.



**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆదాయం కొంత పెరిగి అవసరాలు తీరతాయి. మీఖ్యాతి పెరుగుతుంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. వ్యతిరేకులను కూడా ఆకట్టుకుంటారు. మీ నిర్ణయాలు అందర్నీ మెప్పిస్తాయి. విద్యార్థులు కోరుకున్న అవ కాశాలు పొందుతారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు. పారి శ్రామికవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు. 26,27 తేదీల్లో వృథాఖర్చులు. హనుమాన్‌చాలీసా పఠించండి.



**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఇంతకాలం పడిన శ్రమ ఫలించే సమయం. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తుంది. శుభకార్యాలు నిర్వహిస్తారు. కార్యజయంతో ఉత్సాహంగా సాగుతారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు రాగలవు. పారిశ్రామికవర్గాలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 23,24తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. దేవీఖడ్గమాల పఠించండి.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

సేవాకార్యక్రమాలలో పాల్గొని మీ సేవా నిరతిని చాటుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగు. బంధువులతో సత్సంబంధాలు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. జీవిత భాగస్వామి తరఫున ఆస్తిలాభం. కాంట్రాక్టర్లు, రియల్టర్లకు కలసివచ్చే కాలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులు పేరు సంపాదిస్తారు. పారిశ్రామికవర్గాలకు నూతన నోత్సాహం. 25,26 తేదీలలో ధనవ్యయం. కాలభైరావష్టకం పఠించండి.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

చేపట్టిన కార్యక్రమాలు ముందుకు సాగక డీలా పడతారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. జీవిత భాగస్వామి నిర్ణయాలపై విభేదిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగులకు శ్రమ మరింత పెరుగుతుంది. రాజకీయవర్గాలకు గందరగోళంగా ఉంటుంది. రచయితలు, క్రీడాకారులకు ఒత్తిడులు. 27,28తేదీల్లో కార్యసిద్ధి. అన్నపూర్ణాష్టకం పఠించండి.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. రియల్టర్లకు సంతోషకరమైన సమాచారం. వాహనాలు, ఆభరణాలు కొంటారు. గతానుభవాల రీత్యా నిర్ణయాలలో ఆచితూచి వ్యవహరిస్తారు. వివాహయత్నాలు కలసివస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు, పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. 24,25 తేదీల్లో దుబారా ఖర్చులు. సోదరులతో వివాదాలు. దుర్గాస్తోత్రాలు పఠించండి.



**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ముఖ్య కార్యాలలో పురోగతి కనిపిస్తుంది. అనుకున్నది సాధించాలన్న తపనతో ముందడుగు వేస్తారు. ఆభరణాలు, వాహనాలు కొనుగోలు. కాంట్రాక్టర్లు, రియల్టర్లకు లాభదాయకం. ఆలయాలు సందర్శన. విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయం. వ్యాపారాలలో ఆశించిన లాభాలు అందుతాయి. ఉద్యోగులకు హోదాలు, ఇంక్రిమెంట్లు. 22,23తేదీలలో శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. రియల్టర్లకు అనుకూల సమయం. వ్యాపారాలు విస్తరిస్తారు. పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి దక్కుతుంది. రాజకీయవర్గాలకు మరింత ఉత్సాహం. కళాకారులు, క్రీడాకారులకు విశేష ఆదరణ. 27,28 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ధనవ్యయం. శివ పంచాక్షరి పఠించండి.

# పదరసం-473

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | ■ | ■ | ■ | 4 |
| | ■ | | ■ | | ■ | 5 | 6 | | |
| 7 | | | 8 | | 9 | ■ | | ■ | |
| | ■ | ■ | | ■ | 10 | | | ■ | |
| | ■ | 11 | | | | ■ | 12 | 13 | ■ |
| 14 | 15 | ■ | | ■ | | ■ | ■ | 16 | |
| ■ | | ■ | ■ | ■ | 17 | | | | ■ |
| 18 | | 19 | ■ | ■ | | ■ | ■ | | ■ |
| | ■ | 20 | | 21 | | ■ | 22 | | |
| 23 | | | ■ | | ■ | 24 | ■ | | ■ |

## ఆధారాలు

**అడ్డం**

1) ముక్కలు ముక్కలుగా విరిగి పోవడం (6)
5) వెదురుబొంగులో నీరుపోసి దూరంగా చిమ్మించే దేశవాళీ విధానం (4)
7) ".... ధర్మం మొదలుచెడ్డ బేరం" అని సామెత (6)
10) బొక్కసం (3)
11) ఉపవాస తిథి సరిగా లేదు (4)
12) మోసం, ఇంద్రజాలం (2)
14) తిరగబడ్డ సూర్యకాంతి (2)
16) రెండవ (2)
17) చెడ్డ పేరు చెల్లా చెదురైంది (4)
18) శతృవు (3)
20) సూదంటురాయి (4)
22) తలపై నిలువుకాడతో కట్టిన పూబంతి (3)
23) చవక
24) అన్నిమంత్రాలూ ఈ అక్షరంతోనే మొదలౌతాయి (1)

**నిలువు**

1) ఇలా అంటే ఏచిన్నవిషయాన్నీ వదలకుండా (6)
2) చివరకు (3)
3) సముద్రం (3)
4) వేచిచూడడం (4)
6) విలాసం (4)
8) దారి చూపించేవ్యక్తి (4)
9) శిరస్సునుండి పాదం దాకా (వాడుకభాషలో) (7)
13) పితృలోక పాలకుడు (6)
15) ....మహానుభావులు అందరికీ వందనములు (3)
18) పైకొచ్చిన అరణ్యం (3)
19) చెదరిన హద్దు (3)
21) ఒక పురాణం (2)

## పదరసం - 472 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తే[1] | ట | తె[2] | ల్లం | ■ | డా[3] | బు[4] | ద | ర్పం[5] | ■ |
| రు | ■ | ప్ప | ■ | వ[6] | ■ | రి | ■ | స[7] | ప[8] |
| ■ | ని[9] | లు | వు[10] | దో | పి[11] | డీ | ■ | ■ | ర్యా |
| ■ | ట్రా | ■ | రు | ■ | ద | ■ | త[12] | ■ | ట |
| జో[13] | డు | ■ | త్త | ■ | పి[14] | త | లా | ట | కం |
| అ | ■ | ము[15] | చి | కుం[16] | ద | ■ | రి | ■ | ■ |
| త్యు | ■ | స | ■ | ద | ■ | అ[17] | ■ | మో[18] | త[19] |
| తా[20] | యి | లం | ■ | నం[21] | గ | నా | చి | ■ | లం |
| నం | ■ | ■ | చుం[22] | ■ | ■ | స | ■ | ■ | బ్రా |
| ద[23] | బా | యిం | చు | ■ | శ[24] | క్తి | యు | క్తు | లు |

అరుణ

ఇరవై ఎనిమిదేళ్ల క్రితం కథానాయకుడు కమల్ హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో ఎ.ఎం. రత్నం 'భారతీయుడు' సినిమాను నిర్మించారు. తమిళ భాషలో రూపుదిద్దుకున్న ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో విడుదలై ఘన విజయం సాధించింది. స్వాతంత్ర్య భారతదేశంలో పెరిగిపోయిన అవినీతిని అంతమొందించడానికి సుభాష్ చంద్రబోస్‌కు చెందిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లో పనిచేసిన సైనికుడు సేనాపతి ఏం చేశాడనే కథాంశంతో ఆ చిత్రం తెరకెక్కింది. ఇప్పుడు మరోసారి కమల్, శంకర్ కాంబోలో లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ 'భారతీయుడు -2'ను నిర్మించారు. ఇది కూడా తమిళ, తెలుగు, హిందీ భాషల్లో జూలై 12న జనం ముందుకు వచ్చింది.



# భారంగా సాగే 'భారతీయుడు-2'

అవినీతి పరులను అంతం చేయడానికి సేనాపతి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటాడు. తన కొడుకు సైతం అవినీతిపరుడే అని తెలిసి అతన్ని చంపేసి, పోలీసుల కళ్లు కప్పి దేశాన్ని వదిలి వెళ్లిపోవడంతో 'భారతీయుడు' చిత్రం ముగుస్తుంది. ఇప్పుడూ అదే అవినీతి ప్రధానాంశంగా 'భారతీయుడు-2' తెరకెక్కింది. చిత్రా అరవిందన్ (సిద్ధార్థ్) తన స్నేహితులతో కలిసి బార్కింగ్ డాగ్స్ అనే యూ ట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తూ ఉంటాడు. తన కళ్ల ముందు జరిగే అవినీతిని, తన దృష్టికి వచ్చిన అవినీతి పరులనూ తన యూ ట్యూబ్ ఛానెల్‌లో ఎండగడుతూ ఉంటాడు. అయితే అన్ని రంగాలలోనూ విస్తరించిన అవినీతిని కూకటవేళ్లతో పెకలించాలంటే మళ్లీ సేనాపతే (కమల్) రావాలని చిత్ర అరవిందన్ భావిస్తాడు. అందుకోసం సోషల్ మీడియాలో 'కమ్ బ్యాక్ ఇండియన్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుపునిస్తాడు. అది వైరల్‌గా మారి, తైవాన్ లోని తైపిలో ఉంటున్న సేనాపతికి ఈ సమాచారం చేరుతుంది. ఇప్పటికీ అవినీతి పరులను అంతం చేసే పనిలోనే ఉన్న సేనాపతి స్వదేశానికి వస్తాడు. అతని రాక సమాచారం తెలిసిన సీబీఐ అధికారులు అతన్ని అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేస్తారు. వాళ్ల కళ్లు కప్పి సేనాపతి అవినీతి పరులను అంతం చేస్తుంటాడు. ఇదే సమయంలో దేశంలోని యువత తమ ఇంటిలోనూ, తమకు తెలిసిన వారు చేస్తున్న అవినీతి అంతం చేయాలని, తరతమ భేదం లేకుండా అవినీతి పరులను చట్టానికి పట్టించాలని పిలుపు నిస్తాడు. ఆ పిలుపుపై చిత్ర అరవిందన్, అతని స్నేహితులు ఎలా స్పందించారు? దాని పర్యవసానం ఏమిటీ? కమ్ బ్యాక్ ఇండియన్ అని పిలుపునిచ్చిన ఈ దేశ యువత గో బ్యాక్ ఇండియన్ అని ఎందుకు నినదించింది? తనకెదురైన చేదు అనుభవాల నుండి సేనాపతి ఎలాంటి పాఠం నేర్చుకున్నాడు? అనేది ఈ చిత్ర కథ.


సిద్ధార్థ్‌తో అవినీతిపరులను ఎక్స్‌పోజ్ చేసే సన్నివేశాలతో సినిమా మొదలవుతుంది. ఆ ఎపిసోడ్ ఎంతో ఆసక్తికరంగా ఉంది. అయితే... ఒక్కసారి సేనాపతి భారతదేశం వచ్చిన తర్వాత కథ చతికిల పడిపోయింది. మూడు దశాబ్దాల నాటి పద్ధతిలోనే అవినీతి పరులను మర్మకళతో చంపడంలో కొత్తదనం కనిపించలేదు. పైగా హత్య చేసే విధానం, హతుల మీదే సానుభూతి కలిగేలా అనిపించింది. అవినీతి పరుల వల్ల సామాన్యులు పడుతున్న ఇక్కట్లను చూపడం కంటే... కోట్లకు పడగలెత్తిన వారిపై పగ తీర్చుకునే విధానానికే శంకర్ ప్రాధాన్యం ఇచ్చాడు. పైగా ఆ అవినీతి పరులను చూస్తే విజయ్ మాల్యా, గాలి జనార్దన్ రెడ్డి గుర్తొస్తారు. వీరిద్దరూ అవినీతి పరులకు ఐకాన్లు అన్నట్టు గతంలో చాలా చిత్రాలలో చూపించడంలో ఇందులో కొత్తదనం కనిపించదు. అలానే ఉద్యోగులను రిక్రూట్ చేసే కంపెనీ అధిపతినీ సేనాపతి చంపేస్తాడు. ఇవేవీ ప్రేక్షకులలో ఉత్సుకతను కలిగించేలా లేవు. మొత్తంగా శంకర్ ఏదో చెప్పాలను కుని ఏదో చెప్పినట్టు అయ్యింది. ఇంట్లో జరిగే అవినీతిని ఎండగట్టిన వారే తిరిగి యూ టర్న్ తీసుకుని సేనాపతిని నిందించడంతో ఆ పాత్రలకు ఆపాదించిన గొప్పతనం నీరుగారి పోయింది. అలాగే సేనాపతిని జనాలు వెంటాడి చంపే ప్రయత్నం చేయడం కూడా అతిగా అనిపిస్తుంది. ఇది చాలాదన్న ట్టుగా తన తండ్రి గురించి చెప్పడానికి 'ఐ విల్ కమ్ బ్యాక్' అంటూ సేనాపతితో చెప్పించి, దీనికి మరో సీక్వెల్ ఉందని శంకర్ తెలిపాడు. ఇదే శిరోభారంగా ఉంటే... మళ్లీ దీనికి సీక్వెలా? అనే భావన ప్రేక్షకులలో ఉదయించక మానదు.

నటుడిగా కమల్ హాసన్‌ను ఎవరూ తప్పు పట్టలేరు. అయితే ఇందులో ఆయన వేసిన ఏడెనిమిది గెటప్స్ చూస్తే... ఇది 'దశావతారం' సీక్వెల్ కాదు కదా! అనే అనుమానం కలుగుతుంది. కమల్ పాత్రలో ఎలాంటి కొత్తదనం లేదు. ఆయన ఓపికగా ఆరేడు గంటల పాటు మేకప్ వేసుకోవడం ఒక్కటే చెప్పుకోదగ్గది. సిద్ధార్థ్ తన పాత్రకు న్యాయం చేశాడు. హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కంటే కూడా... హీరో స్నేహితురాలుగా నటించిన ప్రియ భవాని శంకర్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఉంది. ఇంకా ఇతర ప్రధాన పాత్రలను వివేక్, మనోబాల, నెడుముడి వేణు చేశారు. వీరు షూటింగ్ మధ్యలో కన్నుమూయడంతో వీరి పాత్రలను ఎ.ఐ. సాయంతో పూర్తి చేశారు. బాబీ సింహా, సముతిర కని, ఎస్.జె. సూర్య, గుల్షన్ గ్రోవర్, జాకీర్ హుస్సేన్, రేణుక, తంబి రామయ్య, కళ్యాణి నటరాజన్ కీలక పాత్రలు పోషించారు.


అప్పట్లో 'భారతీయుడు' చిత్రానికి ఎ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం విజయానికి దోహదం పడగా, ఇప్పుడు అనిరుధ్ రవిచందర్ ఇచ్చిన సంగీతం ఏ మాత్రం ఉపయోగపడలేదు. పాట చిత్రీకరణ కూడా గొప్పగా లేదు. ఉన్నంతలో కలర్ ఫుల్‌గా ఉన్నది క్యాలెండర్ సాంగ్ మాత్రమే. ఎంత నిడివి ఉంటే శ్రీకర్ ప్రసాద్ దీనిని మూడు గంటలకు కుదించారో తెలియదు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ బాగుంది. ఈ సినిమాకు సీఎం స్టాలిన్ కొడుకు, తమిళనాడు మంత్రి ఉదయనిధి కూడా ఓ నిర్మాత. కరుణానిధి కుటుంబం సమాజంలోని అవినీతికి వ్యతిరేకంగా సినిమా తీసిందంటే... కామెడీగానే ఉంటుంది. బహుశా దానిని జీర్ణించు కోలేక కావచ్చు... జనం 'భారతీయుడు-2'కూ దూరంగా ఉన్నారు. మరి ఈ నేపథ్యంలో దీని మూడో భాగం విడుదల అవుతుందో లేదో చూడాలి!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.90/-




వెల : ₹.390/-





వెల : ₹.220/-





వెల : ₹.360/-





వెల : ₹.200/-




వెల : ₹.360/-





వెల : ₹.300/-




వెల : ₹.200/-





వెల : ₹.90/-





వెల : ₹.100/-





వెల : ₹.250/-





వెల : ₹.799/-




వెల :₹.495/-




వెల : ₹.549/-




వెల : ₹.399/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

**ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!**

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 37


# DSC
DHRUV SCHOOL OF CIVILS

# DHRUV SCHOOL OF CIVIL SERVICES STUDIES

A unit of Dhruv Foundation for Education & Research
Affiliated to Central Sanskrit University, New Delhi

## B A (Hons.) (Civil Services Studies)

**Contains 5 Core Subjects: 1. SANSKRIT 2. HISTORY 3. POLITY 4. ECONOMICS 5. GEOGRAPHY**

- 4 Years BA (Hons.) Program
- Extensive Mock Interviews
- Regular Test Series
- Detailed Coverage of CSAT
- 100% Smart Class Rooms
- Elaborative Doubt Clearance
- Library with 10,000+ Books
- Student Centric Pedagogy
- 3000+ hours of Teaching
- Daily Current Affairs
- Fee Waiver and Scholarship
- One-on-One Mentorship
- Earning while Learning
- Focus on Ethics & Values
- Covers Syllabus of UPSC Exam (Prelims, Mains & Interview)
- 600+ hours of Essay Writing Program & Personalised Feedback
- Practice of Previous Years' Questions & Trends Analysis

"Spoorthy" Chatra Shakti Bhawan, Street No. 9
Lane No.1, Tarnaka, Secunderabad - 500 017

9100009767 www.dearedu.org